ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 328, పేజీలు : 12 వెల : 6.50



శబరిమల ఆలయం నేటినుంచి మూసివేత 5లో

'తెలుగు వెలుగు'లకు ప్రతిష్టాత్మక పూర్ణ కుంభ పురస్కారాలు 6లో


# మరిన్ని మార్పులు!



## వైఎస్సార్సీ ఇన్‌ఛార్జిల మార్పుపై ఇంకా సాగుతున్న సిఎం జగన్ కసరత్తు

### మరో ఐదుగురికి స్థాన చలనం, ఒకరికి సీటు హుళక్కి?

### సిఎం క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యేలు, నేతల వరద

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పుపై సిఎం జగన్ కసరత్తు కొనసాగుతోంది. ఇప్పటికే 11మంది ఎంఎల్ఏలకు స్థాన చలనం చేసిన వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం తాజా కొందరిని తప్పించడం,ఇంకొందరిని మరోచోటికి పంపించే దిశలో ఉంది.ఇప్పటికే రెండో విడుతలో అయిదుగురికి స్థాన చలనం, ఒకరి పూర్తి సీటు కేటాయించకపోవడం అనే విషయంలో సిఎం జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఈ విషయంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ క్రమంలో సిఎం జగన్ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎస్సీ వర్గానికి చెందిన ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌ను నిలపాలనే దిశలో సిఎం జగన్ ఆలోచిస్తున్నట్లుగా ప్రచారంలోకి వచ్చింది.సామాజిక మాధ్యమాల్లో ఇది కీలకంశంగా మారింది.ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సిఎం క్యాంపు కార్యాలయానికి పలువురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు వచ్చారు.

విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి సిఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. సిఎం క్యాంపు కార్యాలయానికి మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి చేరు కున్నారు. సీటు మార్పు విషయంపై ధనుంజయరెడ్డిని వైఎస్సార్సీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఎమ్మె

≫2

# ఎపిపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్

### 4,5 రోజుల్లో షర్మిల కాంగ్రెస్‌లోకి

### ఇండియా కూటమిలో ఉన్న పార్టీలతో పొత్తులు?

### జనవరిలో మూడు సభలు నిర్వహించేందుకు సన్నాహాలు

**అనంతపురం, డిసెంబరు 27 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు కాంగ్రెస్ బలంగా ఉండేది. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ బలోపేతానికి మరింత శ్రమించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్సీ పార్టీనిపెట్టి కాంగ్రెస్ పార్టీ ఓట్లకు గండి కొట్టారు. ఆ ఓట్లను మళ్లీ మనవైపు తిప్పుకోవాలి. ఇప్పుడే అద్భుతాలు జరగాల్సిన అవసరం లేదు. మనతో కలిసి వచ్చే ఇండియా కూటమిలోని పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆంధ్రకాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలియ వచ్చింది. ఎఐసిసి చీఫ్ మల్లికా

≫2

బాలికల ఆరోగ్యానికి భారీగా నిధులు 2లో

## రాష్ట్రంలో అంగన్‌వాడీల

# ఆందోళన ఉధృతం



బుధవారం ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

### మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం

### కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఎపిలో అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు ఉద్యమాన్ని తీవ్రతరం చేసారు.వారు తమకు కనీస వేతనం నెలకు రూ.26వేలకు పెంచాలనే ప్రధానంశంతో పాటు డిమాండ్లు చేస్తున్నారు.ప్రభుత్వం వారితో ఇప్పటికి నాలుగు పర్యాయాలు జరిపిన చర్చల్లో మిగతా డిమాండ్లుకు దాదాపు అంగీకరించింది.వేతనం విషయంలో సాధ్యం కాదని తెలిపింది. సమ్మెను సంక్రాంతి వరకు నిలిపివేసి, విధుల్లో చేరాలని సూచించింది. ఆ తరువాత వారి డిమాండ్లపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. ఇందుకు అంగీకరించని అంగన్‌వాడీలు సమ్మెను ఉదృతం చేసారు.పలు జిల్లాల్లో మంత్రులు, ఎంఎల్ఏల ఇళ్లను ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.మంత్రులు ఉషా శ్రీచరణ్,తానేటి వనిత, జోగి రమేష్,విడదల రజని విజయవాడ పశ్చిమ, సెంట్రల్ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, నందిగామ, జగ్గయ్యపేట ఎంఎల్ఏలు మొండితోక జగన్మోహనరావు,సామినేని ఉదయభానులు ఇళ్ల ముట్టడికి ప్రయత్నించారు. అయితే వారి సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం సానుకూలరీతిలో ఉందని వారు అంగన్‌వాడీలకు తెలిపారు. ఉద్యమాన్ని విరమించాలని విజ్ఞప్తి చేసారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలరీతిలోనే వ్యవహరిస్తోందని సంబంధిత విభాగ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రకటించారు.కార్యకర్తలకు తమ సర్వీసు చివరి నాటికి ఇప్పుడున్న రూ.50వేల లబ్ది పరిమితి నుంచి రూ.1లక్షకు పెంచేందుకు,హెల్పర్లకు రూ.20వేల నుంచి రూ.40వేలకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అంగన్‌వాడీ సహాయకులకు, కార్యకర్తలకు పదోన్నతికి గరిష్ట వయోపరిమితిన 455 ఏళ్లనుంచి 50 ఏళ్లకు పెంచేందుకు అంగీకరించినట్లు తెలిపింది.వారి పదవి విరమణ గరిష్ట వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచినట్లు తెలిపారు.వారికి టిఎ, డిఎలను రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి విదరిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా వేతనం రూ.11,500లు ఇవ్వడంతో పాటుగా అనేక నగదు ప్రోత్సహాన్ని ఇస్తున్నట్లు వివరించారు.వారు సమ్మె చేయడం వలన బడుగు,బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు.సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేసారు.




## అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి..

రక్తం పంచుకుని పుట్టకపోయినా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను తమ బిడ్డలుగా భావించే మాతృమూర్తులుగా.. వారికి విద్యాబుద్ధులు నేర్పే తొలి గురువుగా.. గర్భిణీ స్త్రీలతో పాటు బాలింతల ఆరోగ్య క్షేమాలను సైతం అనుక్షణం తెలుసుకుని కంటికిరెప్పలా కాపాడే మంచి సోదరీమణుల్లా.. రాష్ట్రాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న మా అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల సేవలు అనిర్వచనీయం..

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వం. అన్ని వర్గాల ప్రభుత్వం. ఈ 55 నెలల కాలంలో మనసున్న ప్రభుత్వంగా పాలన సాగించాం. ఒక ప్రభుత్వంగా ఎంత మేలు చేయాలో అంతా చేశాం. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశామని మరోసారి మీకు సవినయంగా గుర్తుచేస్తున్నాం. ఇవ్వని హామీలు కూడా అమలు చేసి అందరిలో సంతోషం నింపే దిశగా అడుగులు వేశాం.

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల విషయానికొస్తే గత ప్రభుత్వంలో రెండేళ్లపాటు ఒక్కపైసా కూడా వారికి జీతాలు పెంచలేదు. 2016 ఏప్రిల్ 4న అంగన్‌వాడీ వర్కర్ల జీతం రూ. 4,200 నుంచి రూ. 7,000 కు, మినీ అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు రూ. 2,950 నుంచి రూ. 4,500కు, అంగన్‌వాడీ హెల్పర్ల జీతాలు రూ. 2,200 నుంచి రూ. 4,500కు పెంచారు.

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల అష్టకష్టాలు చూసిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా 2017లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వీరి జీతాలు పెంచుతామంటూ హామీ ఇచ్చారు. దీంతో అప్పటి ప్రభుత్వం మేల్కొని, ఎన్నికలకు ఆరు నెలల ముందు అంగన్‌వాడీ వర్కర్లకు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్ల జీతాలను పెంచింది. గత ప్రభుత్వ హయాంలో 2019 వరకూ అంగన్‌వాడీ కార్యకర్తలకు సగటున రూ. 6,950లు, అంగన్‌వాడీ సహాయకురాలికి, అలాగే మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు సగటున రూ. 3,900 మాత్రమే చెల్లించింది.

అయితే మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500లకు, మినీ అంగన్‌వాడీ జీతాలను రూ. 7,000కు, అంగన్‌వాడీ హెల్పర్ల జీతాలను రూ. 7,000కు పెంచింది. ప్రభుత్వం వచ్చిన మరుసటి నెలనుంచే ఈ జీతాలు అమల్లోకి తెచ్చి అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంది.

అక్కడితో ఆగిపోకుండా మంచి పనితీరు కనబర్చిన అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు ప్రోత్సాహకంగా నెలకు రూ. 500 చొప్పున కూడా ఇవ్వడం జరుగుతోంది. ఇలా ఏడాదికి సుమారు రూ. 27.8 కోట్లు ప్రోత్సాహకాలుగా ప్రభుత్వం చెల్లిస్తున్న విషయం మీకు మరోసారి గుర్తుచేస్తున్నాం.

గతంలో ప్రభుత్వాలు అంగన్‌వాడీ వర్కర్ల ప్రమోషన్లను పట్టించుకోలేదు. 2013 నుంచి అంగన్‌వాడీలకు ప్రమోషన్లే ఇవ్వలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేడ్-2 సూపర్ వైజర్ పోస్టులను భర్తీచేసి అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలిచింది మన జగనన్న ప్రభుత్వం..

ఇదే సందర్భంలో ఈ సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసేవారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారికి అనుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఎక్కువ మంది పోటీపడే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది.

అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను అర్హులుగా గుర్తించి వారికి డీబీటీ ద్వారా రూ.1,313 కోట్లు అందించడం జరిగింది. నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ రైతు భరోసా, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ తదితర పథకాలను వారికి వర్తింప చేస్తోంది. తద్వారా వారి కుటుంబాల్లో చిరునవ్వులు చూడాలనే తపన, తాపత్రయంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది.

అలాగే అంగన్‌వాడీ వర్కర్లకు వారి కార్యక్రమాలను, విధులను సజావుగా నిర్వహించడానికి, మంచి సేవలను అందించడానికి కూడా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. రూ. 85.47 కోట్లతో 56,984 స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసి వారికి అందించింది. డేటా ఛార్జీలను భరిస్తూ అదనంగా డేటా కూడా ఇవ్వడం జరుగుతోంది. 1 జూలై, 2023 నుంచి ఇది అమలవుతోంది. డేటా కోసం ఏడాదికి రూ.12 కోట్లు చెల్లిస్తోంది.

ఈ ఏడాది నుంచి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను కూడా వర్తింపజేస్తోంది. ప్రమాద బీమాగా రూ. 2 లక్షల వరకూ చెల్లించడం జరుగుతోంది.

- ఒక్కో అంగన్‌వాడీ వర్కర్‌కు, హెల్పర్‌కు 6 చొప్పున రూ.16 కోట్ల విలువైన యూనిఫాం శారీలు అందించడం జరిగింది.
- నాడు - నేడు కార్యక్రమాల ద్వారా స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న మన ప్రభుత్వం అంగన్‌వాడీల్లో కూడా మంచి వసతులు, కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతోంది.
- గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు గతంలో మాదిరిగా వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా హోం రేషన్ పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. దీనివల్ల వారికి పనిభారం తగ్గడమే కాకుండా పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించే మార్గాలను అంగన్‌వాడీలకు అందిస్తూ 2023 నుంచి ప్రభుత్వం డ్రై రేషన్ అందిస్తోంది.

ఇదే సందర్భంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిన వివిధ అంశాలను సానుకూలంగా పరిశీలించి వారికి మరింత మేలు చేసేలా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకుందని చెప్పేందుకు సంతోషిస్తున్నాం.

- అద్దె భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు రూ. 66.54 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది.
- అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత కోసం అవసరమైన చీపుర్లు, బకెట్లు, మగ్గులు, ఫినాయిల్, సబ్బులు, స్టేషనరీ లాంటి అవసరాలను తీర్చడానికి 55,607 సెంటర్లకి రూ. 7.81 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది.
- సొంత భవనాల నిర్వహణ అనగా గోడల పెయింటింగ్‌లు, చిన్నపాటి మరమ్మత్తుల క్రింద 21,206 అంగన్‌వాడీ సెంటర్స్‌కు ఒకొక్క కేంద్రానికి రూ. 3,000/- చొప్పున రూ. 6.36 కోట్ల నిధులు విడుదల చేయడమైనది. ఈ నిధులను అంగన్‌వాడీ కార్యకర్తలే సదరు కేంద్రం యొక్క అవసరాలను బట్టి ఖర్చు చేసుకునే వీలు కల్పించడమైంది.
- అంగన్‌వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ల నుండి 50 ఏళ్లకు పెంచుతూ G.O.MS: 44 తేది 20.12.2023 జారీ చేయడం జరిగింది.
- అంగన్‌వాడీ వర్కర్లకు నెలకు ఒకసారి, అంగన్‌వాడీ హెల్పర్లకు రెండు నెలలకు ఒకసారి TA/DA క్లెయిమ్ చేసుకునేందుకు ప్రభుత్వం మెమో నెంబర్. 2303564/2023/PROG-I-A1, తేది. 20.12.2023 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. జారీ చేయబడిన తేది నుండి ఇది అమల్లోకి వచ్చింది.
- అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్‌ల కొనసాగింపునకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయించింది మరియు రాష్ట్రంలో 62 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1 లక్ష మరియు హెల్పర్‌లకు రూ. 40,000 లకు పెంచుతూ సర్వీసు ముగింపు ప్రయోజనాలను అందించాలని G.O.MS.No: 47 తేది. 20.12.2023 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.
- రాష్ట్రంలో వయబిలిటీ ఉన్న మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చేందుకు నిర్ణయించింది.

ఇలా అన్నిరకాలుగా అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలిచేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. రాబోయే రోజుల్లో కూడా అక్కచెల్లెమ్మలకు మరింత చేయూతనివ్వడానికి కృత నిశ్చయంతో ఉంది.

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల్లారా ఒకసారి ఆలోచించండి.. మీ కోర్కెల సాధనకు మీరు చేస్తున్న ధర్నాలను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవాలనే రాజకీయ పార్టీలు, పచ్చ పత్రికలు ఉన్నాయన్న వాస్తవాన్ని మీరు గమనించి అటువంటి శక్తులపట్ల అప్రమత్తంగా ఉండవలసిందిగా మనవి చేస్తున్నాం. ఈ ప్రభుత్వం మీది. మన అందరిది. మరిన్ని మంచి రోజులు వస్తున్నాయి. కలిసికట్టుగా అడుగులు ముందుకు వేద్దాం.

మీరంతా మా వాళ్లు, మీకు వీలైనంత మంచి చేయాలన్నదే మా తపన. మీ న్యాయమైన కోర్కెలన్నీ ప్రభుత్వం పరిష్కరించడానికి కృత నిశ్చయంతో ఉంది. అయితే మరోవైపు మీరు చేస్తున్న సమ్మె కారణంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాం. ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యం. అందులోనూ గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల మీద మరింత శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.. ఈ నేపథ్యంలో వీరి క్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాల్సిన పరిస్థితిని తీసుకురావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ వర్గాల వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం హర్యానాలోని ఛారా గ్రామంలో రెజ్లర్ పునియాతో సరదాగా తలపడుతున్న రాహుల్

# రెజ్లర్లతో భేటీ అయిన రాహుల్

## రెజ్లింగ్ సమాఖ్య వివాదాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం

**ఛండీగఢ్, డిసెంబరు 27:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం ఉదయం రెజ్లర్లతో భేటీ అయ్యారు. ఆయనతో సమావేశమైన వారిలో ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియా కూడా ఉన్నారు. హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాకు చెందిన వీరేందర్ అఖాడాలో వారి సమావేశం జరిగింది. క్రీడాకారులను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు, ఆ తర్వాత ఎన్నికల వ్యవహారంతో భారత రెజ్లింగ్ సమాఖ్య చుట్టూ వివాదాలు ముసురుకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై పునియా మీడియాతో మాట్లాడారు. 'ఆయన మా రెజ్లింగ్ రొటీన్‌ను చూసేందుకు వచ్చారు. మాతో పాటు రెజ్లింగ్ కూడా చేశారు' అని తెలిపారు. ఇటీవల జరిగిన రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ విజయం సాధించాడు. ఇది రెజ్లర్లను తీవ్ర నిరాశకు గురిచేసింది. సంజయ్ ఎన్నికపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికే సాక్షి మలిక్ రిటైర్మెంట్ ప్రకటించగా, బజ్‌రంగ్ పునియా, వీరేందర్ యాదవ్ పద్మశ్రీ అవార్డులను వాపస్ చేశారు. ఖేల్‌రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు వినేశ్ ఫొగాట్ ప్రకటించారు.

ఇదిలా ఉండగా, కొత్తగా ఎన్నికైన సమాఖ్య పాలక మండలిపై కేంద్ర క్రీడా శాఖ వేటువేసిన విషయం విదితమే. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలను హడావుడిగా నిర్వహించేందుకు సిద్ధం కావడాన్ని తప్పుపడుతూ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో తాను రెజ్లింగ్ వ్యవహారాల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు బ్రిజ్ భూషణ్ ప్రకటించారు. క్రీడారాజకీయాలకు దూరంగా ఉంటానని వెల్లడించారు.

# బాలికల ఆరోగ్యానికి భారీగా నిధులు: సిఎం

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు అనారోగ్య సమస్యల బారినపడకుండా నియంత్రించేందుకు అత్యధిక నిధులను ఖర్చు చేయడం ద్వారా ఎపి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల మేర నిధులు కేటాయించడమే కాకుండా దేశంలోనే అత్యధికంగా వందశాతంనిధులను ఖర్చు చేసింది. ఆడబిడ్డల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ వారిపట్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. కౌమర బాలికల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకునే విషయంలో సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తున్నారు."స్వేచ్ఛ" కార్యక్రమం విషయంలో ఎటువంటి అశ్రద్ధ ఉండకూడదన్నారు.ఈ విషయంలో మనం తీసుకుంటున్న శ్రద్ధ గురించి కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టమైన ప్రకటన చేసిందన్నారు. రుతుక్రమ ఆరోగ్యం(నెలసరిపరిశుభ్రత) కార్యక్రమం అమలులో ఎపి దేశంలోనే అగ్రగామిగేఉంటోంది. ఈ అంశాన్ని ఇటీవల కౌమరదశ ఆడపిల్లలు స్కూళ్లు, కాలేజీల్లో చదివే విద్యార్థినులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా శానిటరీ నాప్‌కిన్లను ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఇలా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు మధ్య 72.59 లక్షల నాప్‌కిన్‌లను పంపిణీ చేసి పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉండగా. 59,63,209 శానిటరీ నాప్‌కిన్ల పంపిణీతో ఎపి రెండో స్థానంలో ఉంది. అనంతరం. 45.86 లక్షలతో తమిళనాడు మూడో స్థానంలో నిలిచింది. ఇక కేరళలో 80,166 కర్ణాటకలో కేవలం 5,613, తెలంగాణలో 3,920 మాత్రమే పంపిణీ చేశారు. ఇక నెలసరి పరిశుభ్రత కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా భవిష్యత్తులో పశ్చిమ బెంగాల్‌లో రూ.389 కోట్లు కేటాయించగా కేవలం రూ.9.32 కోట్లు, తెలంగాణాలో రూ.303 కోట్లు కేటాయించినప్పటికీ రూ.4 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. రుతు క్రమ ఇబ్బందులతో బాలికలు విద్యకు దూరమవుతున్న పరిస్థితులను ప్రభుత్వం గుర్తించిందని సిఎం జగన్ తెలిపారు. దేశంలో దాదాపు 23 శాతం బాలికల చదువులు ఆగిపోవడానికి ప్రధాన కారణం రుతు క్రమ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులేనని యునైటెడ్ నేషన్స్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ కొలాబరేటివ్ కౌన్సిల్ నివేదికల్లో వెల్లడించారు. ఈ తరహా డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు, బాలికలకు మెరగైన ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా స్వేచ్ఛ కార్యక్రమాన్ని 2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఏడు నుండి ఇంటర్మీడియట్ చదువు తున్న 10 లక్షల మంది బాలికలు ప్రతినెలా ఒకొక్కరికి 10 చొప్పున నాణ్యమైన బ్రాండెడ్ శానిటరీనాప్‌కిన్లను ఉచితంగా అందిస్తున్నారు. ఇందుకోసం ఏటా ప్రభుత్వం రూ.30 కోట్ల మేర ఖర్చుచేస్తోంది. ఇక కౌమార దశలో బాలబాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యల నివృత్తికి వారికి వైద్యసేవలు అందించేం దుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రత్యేకంగా స్నేహపూర్వక కౌమార క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. క్లినిక్‌లలో సేవలు అందించే వైద్యులు, కౌమార దశ పిల్లలపట్ల ఏ విధంగా వ్యవహరించాలి తదితర అంశాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణనిచ్చారు.

అంతేకాక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో గ్రామాలకు వెళ్లిన డాక్టర్లు మధ్యాహ్నం నుంచి పాఠ శాలలు సందర్శించి అక్కడి బాలికల ఆరోగ్యంపై వాకబుచేస్తున్నారు. ఎదుగుతున్న సమయంలో శరీరంలో వచ్చే మార్పుల విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై మహిళా ఉపాధ్యాయులు, మహిళా అధ్యాపకులు, గ్రామ సచివాలయాల్లోని ఏఎన్ఎంలు ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.



బుధవారం హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

# మరిన్ని మార్పులు!

≫ ల్యేల గ్రాఫ్, సీట్ల మార్పుకు గల కారణాలు వారికి పార్టీ సీనియర్లు వివరిస్తున్నారని సమాచారం.ఈ సందర్భంలోనే విశాఖ ఎంఎల్‌సీ వంశీకృష్ణ జనసేనలో చేరడంపై సిఎం జగన్ దృష్టిలో పార్టీ నాయకులు పెట్టినట్లు సమాచారం. తుమ్మితే ఊడిపోయే ముక్కులను ఎంత వరకు పట్టుకుని వేలాడతామన్నారు.నాయకులపై అసంతృప్తిని పార్టీపై చూపే వారు,అధిష్టానం నిర్ణయం తీసుకునే లోపలే స్పాట్ డెసియన్ తీసుకుంటే మనం ఏమీ చేయలేమని సీఎం జగన్ వ్యాఖ్యానించారంటున్నారు.పార్టీ ముఖ్యం,నన్ను నమ్మి వచ్చిన వారికి నేను అన్యాయం చేయను,ఆ విషయం గ్రహించని వారికి ఏమీ చెప్పగలమని ఆయన అసహనం ప్రదర్శించినట్లు చెబుతున్నారు. కొండెపి నియోజకవర్గానికి తాజాగా సమన్వయ కర్తగా నియమించిన మంత్రి ఆదిమూలపు సురేష్‌ను తిరిగి ఎర్రగొండపాలెం పంపించాలనే అంశంపైన నేడు అధిష్టానం చర్చించిందంటున్నారు.

### " వై ఎపి నీడ్స్ జగన్" కార్యక్రమంపై హైకోర్టులో పిటిషన్‌పై

# విచారణ నాలుగు వారాలు వాయిదా

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన " వై ఎపి నీడ్స్ జగన్" కార్యక్రమంపై ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తున్నారనే పిటిషనర్ ఆరోపించగా, అదే విషయాన్ని పిటిషన్ తరపు న్యాయవాది ధర్మాసనం ముందు వాదించారు.ఆర్టీఐ ద్వారా తీసుకున్న వివరాలు వేసేందుకు మరి కొంత సమయం కావాలని ఎపి ప్రభుత్వన్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. వైఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ప్రజాధనాన్న వినియోగించకుండా అడ్డుకోవాలని మంగళగిరికి చెందిన జర్నలిస్టు, టిడిపి సానుభూతి పరుడు హైకోర్టులో పిటిషన్ వేసారు.

అధికార పార్టీవత్తాసు పలుకుతున్న అధికారు పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిఎస్, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పంచాయతీ రాజ్, పురపాలకశాఖ,గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖ ముఖ్య కార్యదర్శులు కేంద్ర కేబినెట్ కార్యదర్శి, వ్యక్తిగత హోదాలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రతివాదులుగా పేర్కొన్నారు.

# హైకమాండ్ ఫోకస్

≫ ర్జున ఖర్గే అధ్యక్షతన బుధవారం ఎపి కాంగ్రెస్ సమన్వయ భేటీ జరిగింది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్యులు కేసి వేణుగోపాల్, మాణిక్యం ఠాగూర్, ఎపిపిసిసి చీఫ్ గిడుగురుద్రరాజు, సిడబ్ల్యూ సభ్యులు రఘువీరారెడ్డి, సీనియర్ నేతలు పల్లం రాజు, జెడి శీలం, జంగా గౌతమ్, చింతా మోహన్ తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. సమావేశం సందర్భంగా ఏపి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సన్నద్ధత, అనుసరించాల్సి న వ్యూహాలు, పొత్తులు, చేరికలు, పార్టీ బలోపేతం, కాంగ్రెస్ గ్యారెంటీలపై చర్చ జరిగింది. అలాగే ఎపి కాంగ్రెస్ యాక్టివిటీ రిపోర్టును రుద్రరాజు అధిష్టానానికి అందించారు. రాష్ట్రంలో పోలవరం, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ తదితర అంశా లపై ఆరు బహిరంగ సభలు పెట్టాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. జనవరి నెలలో ఎపిలో మూడు సభలకోసం ఖర్గే, రాహుల్, ప్రియాంకను రుద్రరాజు ఆహ్వానించినట్లు సమాచారం. హిందూపురంలో ఖర్గే, విశాఖలో రాహుల్, ప్రియాంకను రుద్రరాజు ఆహ్వానించినట్లు సమాచారం. హిందూపురంలో ఖర్గే, విశాఖలో రాహుల్, అమరావతిలో ప్రియాంక సభలను ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నానన్నారు. ఇది ఇదిలా ఉండగా సిడబ్ల్యుసి సమావేశంలో వైఎస్ షర్మిలను పార్టీకి చేర్చుకుంటే ఎలా ఉంటుందని రాహహుల్ గాంధీ అడగగా మెజార్టీ ఎపి కాంగ్రెస్ నాయకులు పార్టీకి వస్తే మంచి దేనని అభిప్రాయపడినట్లు తెలిసింది. షర్మిల 4,5 రోజుల్లో ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్ద సమక్షంలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. షర్మిలకు రాబోయే రోజుల్లో కర్ణాటక నుంచి రాజ్యసభ సీటుఇచ్చి కాంగ్రెస్ బలోపేతానికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించనుంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 723349
2nd Prize Rs.7000/- 76897
3rd Prize Rs.3500/-
05741 25234 30740 36308 64367
69887 75809 86029 86509 90135
4th Prize Rs.200/-
0879 1616 1937 2711 2821 2914 5783
7246 8119 9344
5th Prize Rs.100/-
2118 2441 3039 3822 4730 5787 7010
7641 8225 9706
6th Prize Rs.50/-
0283 1173 2941 3628 5333 6797 8977
0376 1312 2985 3790 5373 6807 9007
0405 1331 3006 3847 5446 7267 9036
0443 1470 3009 3856 5540 7287 9190
0498 1575 3072 3912 5582 7316 9198
0556 1614 3179 3980 5584 7335 9526
0599 1663 3263 4281 5657 7574 9531
0608 1682 3364 4391 5673 7900 9691
0639 1693 3406 4437 5728 7903 9819
0760 1992 3409 4549 5893 8150 9995
0805 2320 3418 4703 6441 8218
0885 2365 3458 4711 6478 8258
0888 2545 3459 4821 6552 8463
0908 2629 3473 5050 6562 8927
0949 2750 3616 5276 6679 8929

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 462242
2nd Prize Rs.7000/- 88805
3rd Prize Rs.3500/-
00513 03584 12213 22375 51293
65755 90293 96847 98511 99580
4th Prize Rs.200/-
1037 3385 3526 4508 5017 5135 5244
5670 5842 9115
5th Prize Rs.100/-
0851 1219 1347 5936 6846 7077 8000
8823 9390 9588
6th Prize Rs.50/-
0023 1932 3792 4908 6396 8169 9253
0162 2131 4100 5065 6420 8433 9330
0372 2206 4208 5104 6453 8469 9381
0389 2331 4221 5245 7272 8505 9401
0547 2574 4256 5293 7310 8598 9550
0930 2629 4364 5344 7324 8624 9562
1116 2632 4403 5455 7363 8719 9585
1138 2643 4481 5580 7419 8746 9590
1154 2670 4489 5585 7446 8774 9875
1202 2698 4499 5644 7449 8852 9944
1294 2832 4541 5791 7502 9023
1452 2898 4612 5868 7673 9109
1562 2955 4666 5907 7691 9113
1604 3657 4698 6179 7787 9119
1759 3772 4704 6371 7920 9133

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 225573
2nd Prize Rs.7000/- 46939
3rd Prize Rs.3500/-
19519 19739 35783 63885 65444
68720 69791 90202 96237 96726
4th Prize Rs.200/-
0839 1320 5954 6375 6382 7058 7657
7969 8134 9369
5th Prize Rs.100/-
0313 0934 2541 4327 4736 4772 9420
9706 9708 9880
6th Prize Rs.50/-
0060 1310 2406 3834 5858 7414 9279
0150 1409 2510 3989 5885 7419 9284
0288 1472 2530 4223 5918 7431 9303
0297 1532 2545 4241 5965 7434 9372
0459 1535 2577 4258 6045 7614 9434
0476 1578 2616 4539 6312 7680 9466
0495 1613 2660 4683 6628 7924 9526
0568 1710 2860 5119 6630 8136 9647
0572 2086 2909 5137 6637 8248 9899
0623 2166 2963 5385 6743 8450 9969
0696 2192 3072 5478 6808 8761
1031 2232 3146 5583 6892 8930
1074 2298 3489 5722 6931 8954
1191 2341 3679 5792 7196 9061
1221 2343 3704 5841 7201 9159

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 682499
2nd Prize Rs.7000/- 72479
3rd Prize Rs.3500/-
15159 18339 58027 59393 60186
64129 80939 91938 98583 98765
4th Prize Rs.200/-
0213 0417 1915 2631 3529 6268 6518
8646 9071 9421
5th Prize Rs.100/-
0068 0267 2151 5128 5406 6436 8165
8462 8915 9897
6th Prize Rs.50/-
0089 1698 2626 4023 5686 7820 9300
0127 1730 2678 4211 5736 7942 9322
0162 1814 2699 4355 5822 7944 9363
0199 1867 2785 4591 5996 8034 9545
0394 1881 2829 4768 6070 8069 9550
0459 2234 2866 4857 6123 8072 9653
0460 2249 2998 4976 6275 8258 9681
0628 2282 3051 5166 6554 8267 9684
0632 2341 3143 5272 6577 8317 9735
0666 2390 3690 5323 6804 8642 9877
0743 2394 3755 5345 7276 8643
0814 2522 3778 5386 7448 8691
1029 2526 3812 5438 7562 8773
1465 2527 3830 5633 7643 8883
1641 2534 3880 5678 7714 9229

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 143146
2nd Prize Rs.7000/- 94195
3rd Prize Rs.3500/-
22071 24815 38116 43436 44763
49984 62206 69963 82770 95617
4th Prize Rs.200/-
2075 4249 5370 6688 7379 7703 8168
9285 9433 9918
5th Prize Rs.100/-
0613 2908 5236 5951 7613 7929 8210
8533 8616 9997
6th Prize Rs.50/-
0293 1878 3432 4684 6381 7556 8960
0573 1925 3451 4711 6501 7637 9311
0758 1986 3452 4718 6569 7678 9473
0761 2354 3574 4821 6621 7825 9475
0801 2538 3770 4936 6701 7868 9518
0803 2707 3779 4998 6782 8193 9550
0948 2738 3857 5156 6807 8320 9632
0952 2757 4019 5228 6825 8328 9746
1035 2868 4029 5267 6828 8401 9936
1114 2876 4185 5452 6832 8477 9976
1128 3141 4273 5465 6889 8508
1129 3204 4281 5492 6945 8613
1140 3212 4452 5895 6993 8635
1609 3267 4597 6029 7425 8743
1811 3407 4676 6178 7434 8886

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 982837
2nd Prize Rs.7000/- 46090
3rd Prize Rs.3500/-
08913 30440 35494 40183 44856
49122 62335 74717 82381 93276
4th Prize Rs.200/-
0712 2236 3646 6256 6807 7737 7832
9055 9336 9666
5th Prize Rs.100/-
2034 2552 3681 5026 5407 5864 6827
7333 7397 9711
6th Prize Rs.50/-
0113 2810 4178 5430 6413 8108 9106
0235 2912 4190 5481 6458 8109 9256
0459 2997 4240 5537 6651 8237 9259
0770 3117 4315 5568 6705 8238 9263
0986 3240 4364 5647 6777 8339 9364
1131 3284 4581 5670 6783 8391 9557
1147 3325 4591 5807 6839 8491 9604
1230 3366 4696 5859 7003 8499 9710
1288 3404 4837 5890 7100 8504 9782
1640 3544 4842 6038 7132 8604 9930
1797 3744 4908 6134 7312 8633
1856 3763 4992 6142 7758 8664
1924 3791 5023 6201 7938 8714
2223 3819 5194 6344 7979 8777
2612 4170 5208 6349 8056 8898

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 376139
2nd Prize Rs.7000/- 58816
3rd Prize Rs.3500/-
01011 03080 24150 28929 29502
33758 54759 57130 92274 96536
4th Prize Rs.200/-
0703 0730 1654 1720 2398 4799 4831
5554 6378 9247
5th Prize Rs.100/-
0393 0946 1022 1054 2776 3918 5437
5718 6578 8401
6th Prize Rs.50/-
0255 1823 2738 3921 5849 7383 8263
0383 2095 2758 3925 5895 7416 8354
0503 2119 2808 3945 5902 7425 8600
0850 2154 2919 3975 6061 7526 8793
0969 2234 2949 4050 6159 7732 8846
1062 2308 3020 4294 6407 7781 8960
1149 2389 3139 4571 6525 7804 9386
1268 2446 3379 4867 6649 7827 9429
1327 2453 3406 4886 6835 7843 9536
1466 2465 3439 5247 6934 7866 9794
1538 2480 3540 5324 6960 8015
1548 2526 3643 5330 7061 8064
1577 2577 3669 5439 7112 8130
1717 2629 3834 5708 7191 8132
1813 2676 3860 5722 7260 8184

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 514757
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
02554 17528 26022 63728 74290
77456 89382 92436 94300 99411
4th Prize Rs.200/-
2996 3966 3993 4135 4655 5271 5746
6575 7182 9580
5th Prize Rs.100/-
0115 1859 2036 2281 2961 4260 5233
5517 6048 7884
6th Prize Rs.50/-
0143 2116 3837 5190 6342 7781 9251
0295 2170 3885 5354 6603 7810 9275
0498 2182 4001 5368 6614 7817 9449
0558 2351 4087 5510 6719 7930 9505
1075 2599 4143 5636 6843 8089 9535
1179 2656 4195 5696 7031 8268 9667
1203 2674 4295 5707 7043 8291 9691
1272 2865 4315 5870 7158 8370 9758
1357 2882 4473 5921 7213 8456 9767
1497 2967 4933 6031 7368 8520 9981
1622 3226 5006 6076 7372 8594
1723 3386 5039 6101 7437 8755
1779 3422 5051 6154 7533 8792
1780 3438 5132 6279 7593 8908
2080 3641 5164 6289 7756 9109

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 624108
2nd Prize Rs.7000/- 79564
3rd Prize Rs.3500/-
13982 20281 23711 25986 41126
47808 52379 53426 60363 87127
4th Prize Rs.200/-
0415 0622 0985 5142 5668 6393 6709
6967 7934 9513
5th Prize Rs.100/-
0164 2107 2150 4340 4855 4935 5099
7923 8004 9631
6th Prize Rs.50/-
0207 1354 2844 4404 5548 7408 9253
0298 1517 2852 4463 5784 7484 9265
0492 1578 2871 4546 6057 7613 9271
0748 1671 2948 4629 6233 7791 9355
0760 1676 2971 4832 6301 7794 9417
0796 1739 3239 4847 6510 7809 9509
0875 1752 3438 4953 6545 7909 9751
0889 1871 3670 4963 6560 8087 9896
0890 2172 3760 5136 6683 8141 9914
1182 2201 3852 5168 6836 8494 9963
1201 2252 3915 5228 6937 8507
1222 2418 4160 5286 7025 8547
1226 2572 4217 5415 7086 8718
1320 2643 4247 5487 7246 8762
1324 2710 4313 5542 7298 8765

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 745254
2nd Prize Rs.7000/- 34139
3rd Prize Rs.3500/-
07830 12952 19572 27897 33253
36513 52360 68692 70904 88765
4th Prize Rs.200/-
1005 3849 5920 6117 7127 7344 7763
8438 8814 9949
5th Prize Rs.100/-
0217 0864 2923 2961 3094 3755 4132
5386 5455 8117
6th Prize Rs.50/-
0084 0867 3280 4584 5830 6510 8528
0111 1109 3395 4682 5983 6595 8534
0123 1112 3416 4718 6025 6679 8618
0139 1760 3567 5144 6070 6704 8829
0283 1772 3573 5233 6088 6780 8894
0392 2058 3754 5286 6092 7354 8909
0450 2231 3762 5457 6106 7510 9495
0507 2431 3967 5480 6197 7659 9684
0539 2568 4033 5550 6304 7725 9786
0645 2638 4109 5643 6360 7785 9891
0702 2698 4130 5660 6366 8004
0712 3172 4254 5698 6370 8046
0726 3179 4289 5774 6381 8230
0807 3216 4366 5784 6433 8375
0860 3269 4565 5820 6448 8488

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 948535
2nd Prize Rs.7000/- 83842
3rd Prize Rs.3500/-
15769 26679 37663 48307 48927
59687 61596 72650 83532 94248
4th Prize Rs.200/-
0310 0958 2323 2642 4724 6489 7189
8631 8664 9345
5th Prize Rs.100/-
0207 0534 2667 3171 4757 4789 5960
7273 8135 9360
6th Prize Rs.50/-
0027 1602 3152 4766 6444 7764 8868
0046 1607 3330 4882 6523 7791 8953
0229 2102 3411 4901 6569 7793 9069
0308 2146 3755 4978 6662 7843 9172
0514 2268 4056 5005 6871 8106 9266
0988 2298 4070 5094 6876 8142 9539
1048 2574 4120 5113 6921 8292 9799
1089 2641 4127 5302 6948 8305 9832
1095 2780 4157 5454 6957 8354 9849
1224 2781 4226 5478 7190 8421 9921
1302 2793 4299 5863 7257 8517
1307 2929 4337 6021 7275 8637
1493 3076 4390 6069 7361 8745
1575 3082 4456 6131 7697 8750
1597 3087 4562 6396 7743 8865

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 371119
2nd Prize Rs.7000/- 36980
3rd Prize Rs.3500/-
14797 25144 36274 47263 58674
69436 71555 82158 82848 93764
4th Prize Rs.200/-
1799 1802 2482 2921 5497 5632 5873
6661 6674 7387
5th Prize Rs.100/-
2891 4150 5577 6331 7319 7736 8322
8473 8963 9725
6th Prize Rs.50/-
0018 1331 2754 3853 5641 6840 8803
0407 1347 2806 4014 5686 6898 9195
0472 1749 2808 4087 5752 7058 9196
0501 1771 2864 4161 5899 7297 9488
0546 1773 2985 4431 5903 7378 9494
0640 1829 3003 4645 6145 7379 9707
0753 1952 3010 4805 6399 7435 9771
0837 2011 3098 4820 6519 7485 9835
0839 2127 3146 4888 6531 7809 9922
1046 2308 3334 5113 6548 7910 9951
1144 2445 3396 5158 6656 8156
1161 2502 3558 5179 6704 8178
1189 2524 3595 5360 6729 8610
1312 2677 3697 5361 6747 8616
1325 2679 3799 5634 6759 8624

# ఎమ్మెల్సీ చెన్నుబోయిన జనసేనలోకి

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం జనసేన పార్టీ కీలక భూమికను పోషిస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ఎపిలో అధికార పార్టీ పతనం అంచుల్లో ఉందన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్‌ను భారీగా ప్రజా పరాభవం జరుగుతుందన్నారు.విశాఖ నగరానికి చెందిన వైఎస్సార్సీ శాసనమండలి సభ్యుడు చెన్నుబోయిన వంశీకృష్ణయాదవ్ తన అనుచరులతో కలిసి బుధవారం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. కొంత కాలం నుంచి వైకాంగ్రెస్ వర్గ రాజకీయాల నేపథ్యంలో వంశీకృష్ణ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన జనసేనలో చేరతారనే ఊహాగానాలు వచ్చినా, అదిష్టానం బుజ్జగింపుకు దిగిందనే సమాచారం ప్రచారంలోకి వచ్చిన క్రమంలో ఆయన అధికార పార్టీ నాయకులు కన్పించకుండా వెళ్లి పోయారు. నేడు ఆయన జనసేన రాష్ట్ర కార్యాలయంలో పవన్ సమక్షంలో తాను జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించి, తన అనుచరులతో కలిసి ఆ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పవన్ మాట్లా డుతూ సిఎం జగన్ పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని భావించి అనేక మంది నాయకులు ఆ పార్టీలోకి వెళ్ళారన్నారు. ఆయన పాలనలో ఎటువంటి అభివృద్ధిజరిగిందో అర్థం చేసుకొని మళ్లీ వెనక్కు తిరిగి వస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో జనసేన బలోపేతం కావడం కోసం వంశీకృష్ణ మనస్ఫూర్తిగా పనిచేస్తారని భావిస్తున్నానన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వంశీకృష్ణ యాదవ్ సుదీర్ఘ రాజకీయ అను భవంఉన్న వ్యక్తి అన్నారు. విశాఖ నగరంలో వైకాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు. విశాఖ నగర అధ్యక్షుడుగా ఉంటూ సేవలు అందించారు. ఆయనది నామినేటెడ్ ఎంఎల్‌సీ కాదన్నారు.స్థానిక సంస్థల నుంచి ఎన్నికైనవ్యక్తి అన్నారు,అలాంటి వ్యక్తి జనసేనలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వంశీకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్సీలో చేరక ముందే నేను పవన్ కల్యాణ్‌కు అభిమానిని. పవన్‌ఆలోచనలునచ్చి నేడు జనసేనలో చేరాను.

గతంలో ప్రజారాజ్యంలో నేనుపని చేశాను. యువరాజ్యం అధ్యక్షుడిగాపవన్ కల్యాణ్‌తో ఆనాడు తిరిగాను పవన్ కల్యాణ్ అంటే అభిమానం నేటికీ ఉంది. నేను వైకాంగ్రెస్‌రాజీనామా చేసి జనసేనలో చేరాను. గతంలో వైఎస్సార్సీ అభివృద్ధి కోసం కష్టపడ్డాను. ఇప్పుడు జనసేన కోసం అదే డెడికేషన్‌తో పని చేస్తాను.కొన్ని శక్తులు, కొన్ని కారణాల వల్ల వైఎస్సార్సీని వీడుతున్నాను. నాకు ధైర్యంగా ఉంటూ నాతో నడిచి వస్తున్న వారందరికీ నా కృతజ్ఞతలు ఇంకా చాలా మంది జనసేనతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు.నాకు ఈ అవకాశం ఇచ్చిన పవన్ కల్యాణ్‌తో కలిసి నడు స్తాను అని వంశీకృష్ణ పేర్కొన్నారు.

## తొమ్మిది మంది డిఐజిలకు ఐజిలుగా పదోన్నతి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తొమ్మిది మంది డీఐజీలకు ఐజీలుగా పదోన్నతి లభించింది.డీఐజీలకు ఐజీలుగా పదోన్నతి కల్పిస్తూ ఏపీ చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఐజీలుగా పదోన్నతి పొందిన వారిలో ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్, విశాఖపట్టణం రేంజ్ డీఐజీ హరికృష్ణ, ఇంటిలిజెన్స్ డీఐజీ కొల్లి రఘురామ రెడ్డి,ఆక్టోపస్ డీఐజీ రాజశేఖర్‌బాబు, అడ్మిన్ డీఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి, ఎసిబి డిఐజి పీహెచ్‌డీ రామకృష్ణ, హోంశాఖ స్పెషల్ సెక్రటరీ జి.విజయకుమార్, ఎస్ఐబీ డీఐజీ రవి ప్రకాశ్, డీజీపీ ఆఫీస్ డీఐజీ మోహనరావు, సెంట్రల్ డిప్యూటేషన్‌లో ఉన్న రవికృష్ణ,జయలక్ష్మి ఉన్నారు.

### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన జనసేనాని

#### మధురపూడి విమానాశ్రయంలో స్వాగతం పలికిన బత్తుల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వారాహి యాత్రలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం మధురపూడి విమానాశ్రయంకి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జి బత్తుల బలరామకృష్ణ పవన్ కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ రాకతో వేలాదిగా అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రాంగణమంతా కిక్కిరిసింది. అనంతరం ర్యాలీగా కాకినాడ బయలుదేరి వెళ్లారు.

### అమెరికాలో ఘోర ప్రమాదం

# ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** అమెరికాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 5గురు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వాసులను బలి తీసుకుంది. అమెరికాలో జరి గిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 5గురు దుర్మరణం పాలయ్యారు. వీరంతా ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ బంధువులు కావడంతో ఎమ్మెల్యే కుటుంబంతో పాటు నియోజకవర్గంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అమెరికాలోని టెక్సాస్ హైవేలో జరిగిన ఈ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొనడంతో వైఎస్సార్సీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ చిన్నాన్న కుటుంబం దుర్మరణం పాలైనట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎమ్మెల్యే సతీష్ చిన్నాన్న పొన్నాడ నాగేశ్వర రావు, ఆయనభార్య సీతా మహాలక్ష్మి, కూతురు నవీన గంగ, మనువడు, మనువరాలు ఉన్నట్లు సమాచారం. నాగేశ్వరరావు అల్లుడు లోకేష్‌కు తీవ్ర గాయాలైనట్లు రోడ్డు ప్రమాదంలో 5గురు కుటుంబసభ్యుల మృతితో అమలాపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 28-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ పూర్తి, పునర్వసు రా.1.04,
వ.మ.12.16-1.59, దు.ఉ.10.17-11.02,
2) మ.2.44-3.28
శుభసమయం ఉ.7.40-8.20, మూల కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ నాయకులకు, వ్యాపార వేత్తలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణ సూచన.

**వృషభం :** టెండర్స్ అతికష్టం మీద అనుకూలిస్తాయి. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మిథునం :** మొండికి పడిన పనులలో ఊరటను కలిగించే పరిణామాలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడగలుగుతారు. ఊహించని ప్రయాణ సూచన.

**సింహం :** ఒక వర్గానికి చెందిన వారిగా మీపై ముద్రపడుతుంది. ఆర్థికంగా వెసలుబాటు లభిస్తుంది.

**కన్య :** సహోద్యోగులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి. వాహన యోగం.

**తుల :** పగటి పూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. దాన ధర్మాలు చేస్తారు.

**వృశ్చికం :** ఆర్థిక పురోభివృద్ధి బాగుంటుంది. పోటీ పరీక్షలకు గాను ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు :** చేపట్టిన పనులలో స్వల్పమైన ఒడిదుడుకులు ఏర్పడతాయి. వస్తు కొనుగోలు.

**మకరం :** కొండల వలే వచ్చిన కష్టాలు, మబ్బుల వలే వీడిపోతాయి. అనారోగ్య సూచన.

**కుంభం :** ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు నిదానంగా వ్యవహరించండి. ధనలాభం.

**మీనం :** ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు పాటించడంలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆందోళన

## ఎమ్మెల్యే ఇంటి వద్ద నిరసనలో అంగన్‌వాడీలు

## సమస్య సిఎం దృష్టికి తీసుకెళతానన్న భూమన

**తిరుపతి,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్‌వాడీల ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన నిరసనలో భాగంగా బుధవారం ఎమ్మెల్యేల ఇళ్ళ ముట్టడి పిలుపులో తిరుపతి ఎమ్మెల్యే,టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటి వద్ద బైఠాయించారు. బుధవారం ఉదయం తిరుపతి పద్మావతిపురంలోని ఆయన నివాసం వద్ద ఐఎఫ్‌టియు, సిఐటియు, ఏఐటియుసి అనుబంధ అంగన్‌వాడీ సంఘాల నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా చేరుకున్నారు. యూనియన్ నాయకురాళ్ళు అరుణకుమారి,గంగాదేవి, నాగరత్న, నాగరాజమ్మ, జయప్రభ టీచర్లు కలసి ఎమ్మెల్యే ఇంటి వద్ద బైఠాయించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేరని పోలీసులు చెప్పినా ఆయనతో వచ్చాటాడిన తరువాతే వెళతామని పట్టుతో కూర్చు న్నారు. ఎన్ని కలకు ముం దు జగన్మో హన్ రెడ్డి అంగన్ వాడీల సమస్యలు తాను విన్నానని, ఉన్నానని, పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు తనకేమీ తెలియ దన్నట్లు, చూడలేదన్నట్లు వ్యవ హరిస్తున్నారని ఆందోళనకారులు మండి పడ్డారు. అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేస్తూ డిమాండ్లు పరిష్కరించడంలో ఉదాసీనత చూపుతున్నారని మండి పడ్డారు. పలు రకాల ప్రభుత్వ పథకాలు, సంక్షేమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళి అందించడంలో, ఓటరు జాబితా కూడా తమపై భారం ఉందన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

**- సిఎం జగన్ దృష్టికి అంగన్‌వాడీల సమస్యలు:** ఆందోళనలో భాగంగా పద్మావతి పురంలోని ఇంటిని ముట్టడించి, బైఠాయించిన అంగన్‌వాడీ నాయకురాళ్ళతో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు.



# సమస్యలు పరిష్కరించలేని సిఎంగా జగన్ చరిత్రలో నిలుస్తారు

**తిరుపతి,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** 2019 ఎన్నికలకు ముందు ఓట్లకోసం ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నాలుగన్నరేళ్ళలో తుంగలో తొక్కి వాటిని పరిష్కరించలేని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో నిలిచిపోతారరు.

# తిరుమల సమాచారం

## గోవిందుని ఆలయంలో నేడు ప్రణయకలహా మహోత్సవం



# GOVERNMENT OF INDIA
## MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

### Public Notice

**Announcement of Award for acquisition of land for construction of a National Highway for Land owners/ persons interested therein**

Kind attention of all landowners/ interested persons is invited to the Notification dated 02-02-2023 issued under Section 3A of the NH Act, 1956 for acquisition of land for construction of Tadipatri bypass of 2 lane with paved shoulders on NH-67 stretch of land from Km 0.000 to Km 6.277 of (Tadipatri Bypass Section) and the Gazette Notification **No. 1982 dated 01-05-2023** issued under Section 3D of the NH Act., 1956 and published in the following newspapers:

| Sr. No. | Notification | Names of the Newspapers in which published | Date of Newspaper |
|---|---|---|---|
| 1 | Section 3A | 1. Vaartha Telugu Daily<br>2. Hans English Daily | 05.02.2023<br>05.02.2023 |
| 2 | Section 3D | 1.Gazette No. 1985 | 01.05.2023 |

It is informed that the undersigned has announced the Award in respect of the lands acquired in **Chukkaluru Village of Tadpatri Mandal** under Section 3 G of the NH Act, 1956 vide **Award No.14/2023 dated 07-07-2023.** The land acquiring agency (MORTH/NHAI NHIDCL) has placed the requisite amount of compensation at the disposal of the undersigned. Notices have also been issued to the concerned landowners/interested persons as required under Section 3E of the NH Act, 1956.

Accordingly, all the concerned landowners/ interested persons are hereby informed/ notified through this additional **Public Notice** that the Compensation amount is hereby offered to all the landowners. further, it may be noted that:

- The compensation amount in respect of all such landowners, who have already submitted their Bank account details, is being credited to their respective bank Accounts through RTGS;
- The landowners, who have not submitted their Bank Accounts details, may do so immediately in the office of the Revenue Divisional Officer, Ananthapuramu and the amount shall be credited to their accounts within one week of the receipt of such Bank Account details.
- All other claimants entitled to receive the compensation amount to submit Bank Account details to Revenue Divisional Officer, Ananthapuramu on any working day between 10:00 AM to 5:00 PM within a period of 60 days.

It may further be noted that since the amount of Compensation has been determined an tendered to the concerned landowners/persons interested therein through this additional public notice, any failure to collect the compensation amount would be to their account and the amount shall be deemed to have paid on expiry of this period of sixty days from the date of publication of this notice.

The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే ప్రత్యేక రైళ్లు జనవరి వరకు పొడిగింపు

## - పలు రైళ్ల పునరుద్ధరణ..

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 27 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖ నడుపుతున్న పలు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం జనవరి ఆఖరు వరకు పొడిగించడంతోపాటు రద్దు చేసిన మరికొన్ని రైలు సర్వీసులను పునరుద్ధరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 08585 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 16, 23, 30 తేదీల్లో ప్రతి మంగళవారం విశాఖపట్నం నుంచి సాయంత్రం 5:35 గంటలకు బయల్దేరి బుధవారాల్లో మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 17, 24, 31 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గురువారాల్లో ఉదయం 9:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గం మధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02809 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 13, 20, 27 తేదీల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి, ఆదివారాల్లో ఉదయం 10 : 30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 14, 21, 28 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, సోమవారం సాయంత్రం 5:25 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ప్రతి గురువారం అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి బయల్దేరే నెంబర్ 09419 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 గురువారం నుంచి జనవరి 25 వరకు, తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాదుకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 09420 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 31 నుంచి జనవరి 28 వరకు పొడిగించామన్నారు. ప్రతి గురువారం షోలాపూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 01437 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 04 నుంచి 25 వరకు, తిరుపతి నుంచి షోలాపూర్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 05 ను ంచి 26 వరకు పొడిగించామన్నారు. గతంలో రద్దు చేసిన పుల రైలు సర్వీసులను కూడా ప్రయాణికుల సౌకర్యార్థం పునరుద్ధరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శనివారం హిసార్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 09715 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి తిరుపతి నుండి హిసార్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 09716 ప్రత్యేక ఎక్స్ ప్రెస్‌ను జనవరి 02 నుంచి పునరుద్ధరించారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో కన్యాకుమారి నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12641 తిరుక్కురల్ బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 10, 12, 17, 19, 24, 26, 31, ఫిబ్రవరి 02 వరకు పునరుద్ధ రించారు. తిరుగు ప్రయాణంలో ప్రతి సోమవారం, శనివారాల్లో హజరత్ నిజాముద్దీన్ న ఉంచి కన్యాకుమారికు బయల్దేరే తిరుక్కురల్ బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ పొడిగించారు.

# GOVERNMENT OF INDIA
## MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

### Public Notice

**Announcement of Award for acquisition of land for construction of a National Highway for Land owners/ persons interested therein**

Kind attention of all landowners/ interested persons is invited to the Notification dated 02-02-2023 issued under **Section 3A of the NH Act, 1956** for acquisition of land for construction of Tadipatri bypass of 2 lane with paved shoulders on NH-67 stretch of land from Km 0.000 to Km 6.277 of (Tadipatri Bypass Section) and the **Gazette Notification No. 1982 dated 01-05-2023** issued under Section 3D of the NH Act., 1956 and published in the following newspapers:

| Sr. No. | Notification | Names of the Newspapers in which published | Date of Newspaper |
|---|---|---|---|
| 1 | Section 3A | 1. Vaartha Telugu Daily<br>2. Hans English Daily | 05.02.2023<br>05.02.2023 |
| 2 | Section 3D | 1.Gazette No. 1985 | 01.05.2023 |

It is informed that the undersigned has announced the Award in respect of the lands acquired in **Puliproddutur Village of Tadpatri Mandal** under Section 3 G of the NH Act, 1956 vide **Award No.15/2023 dated 19-07-2023.** The land acquiring agency (MORTH/NHAI NHIDCL) has placed the requisite amount of compensation at the disposal of the undersigned. Notices have also been issued to the concerned landowners/interested persons as required under Section 3E of the NH Act, 1956.

Accordingly, all the concerned landowners/ interested persons are hereby informed/ notified through this additional **Public Notice** that the Compensation amount is hereby offered to all the landowners. further, it may be noted that:

- The compensation amount in respect of all such landowners, who have already submitted their Bank account details, is being credited to their respective bank Accounts through RTGS;
- The landowners, who have not submitted their Bank Accounts details, may do so immediately in the office of the Revenue Divisional Officer, Ananthapuramu and the amount shall be credited to their accounts within one week of the receipt of such Bank Account details.
- All other claimants entitled to receive the compensation amount to submit Bank Account details to Revenue Divisional Officer, Ananthapuramu on any working day between 10:00 AM to 5:00 PM within a period of 60 days.

It may further be noted that since the amount of Compensation has been determined an tendered to the concerned landowners/persons interested therein through this additional public notice, any failure to collect the compensation amount would be to their account and the amount shall be deemed to have paid on expiry of this period of sixty days from the date of publication of this notice.

The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**

# GOVERNMENT OF INDIA
## MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

### Public Notice

**Announcement of Award for acquisition of land for construction of a National Highway for Land owners/ persons interested therein**

Kind attention of all landowners/ interested persons is invited to the Notification dated 02-02-2023 issued under **Section 3A of the NH Act, 1956** for acquisition of land for construction of Tadipatri bypass of 2 lane with paved shoulders on NH-67 stretch of land from Km 0.000 to Km 6.277 of (Tadipatri Bypass Section) and the **Gazette Notification No. 1982 dated 01-05-2023** issued under Section 3D of the NH Act., 1956 and published in the following newspapers:

| Sr. No. | Notification | Names of the Newspapers in which published | Date of Newspaper |
|---|---|---|---|
| 1 | Section 3A | 1. Vaartha Telugu Daily<br>2. Hans English Daily | 05.02.2023<br>05.02.2023 |
| 2 | Section 3D | 1.Gazette No. 1985 | 01.05.2023 |

It is informed that the undersigned has announced the Award in respect of the lands acquired in **Kaverisamudram Village of Tadpatri Mandal** under Section 3 G of the NH Act, 1956 vide **Award No.16/2023 dated 19-07-2023.** The land acquiring agency (MORTH/NHAI NHIDCL) has placed the requisite amount of compensation at the disposal of the undersigned. Notices have also been issued to the concerned landowners/interested persons as required under Section 3E of the NH Act, 1956.

Accordingly, all the concerned landowners/ interested persons are hereby informed/ notified through this additional **Public Notice** that the Compensation amount is hereby offered to all the landowners. further, it may be noted that:

- The compensation amount in respect of all such landowners, who have already submitted their Bank account details, is being credited to their respective bank Accounts through RTGS;
- The landowners, who have not submitted their Bank Accounts details, may do so immediately in the office of the Revenue Divisional Officer, Ananthapuramu and the amount shall be credited to their accounts within one week of the receipt of such Bank Account details.
- All other claimants entitled to receive the compensation amount to submit Bank Account details to Revenue Divisional Officer, Ananthapuramu on any working day between 10:00 AM to 5:00 PM within a period of 60 days.

It may further be noted that since the amount of Compensation has been determined an tendered to the concerned landowners/persons interested therein through this additional public notice, any failure to collect the compensation amount would be to their account and the amount shall be deemed to have paid on expiry of this period of sixty days from the date of publication of this notice.

The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**

# నెల్లూరు జిజిఎహెచ్‌లో భద్రత కరువు

## చిన్నారి కిడ్నాప్.. పట్టించుకోని అధికారులు

**నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు జిల్లాకే రిఫరల్ ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో రోగులకు, చిన్నారులకు భద్రత కరువైంది. నగరంలోని రామకోటయ్య నగర్‌కి చెందిన తిరపతమ్మ అనే మహిళ కడుపు నొప్పితో ఆమె బిడ్డ సన్నీతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వారం రోజుల క్రితం చేరింది. తిరుపతమ్మను ఆమె భర్త ఏడాది క్రితమే విడిచివెళ్లిపోవడంతో ఆమె, బిడ్డ ఉంటున్నారు. ఆసుపత్రిలో చేరిన అదే రోజు వైద్యులు ఆమెకు మందులు రాసిచ్చి వెళ్ళమని చెప్పారు. అయితే ఆమె ఇంటికి వెళ్లకుండా గత రెండు రోజులుగా తన బిడ్డ కనిపించడం లేదంటూ ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంటూ ఆసుపత్రి ప్రాంగణమంతా రెండు రోజుల నుంచి బిడ్డ కోసం కలియ తిరుగుతూ చివరకు ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉన్న అవుట్ పోలీసు స్టేషన్ పోలీసులకు తన బిడ్డ కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆమెకు తోడుగా ఉంటున్న నాలుగేళ్ల మగ బిడ్డను మంగళవారం సాయంకాలం కొంత మంది వ్యక్తులు కిడ్నాప్ చేశారు.

జిల్లాలో సంచలనంగా మారిన ఈ సంఘటనతో లోపాలు మరోసారి వెలుగు చూశాయి. ప్రభుత్వ ఆసుపత్రి దాదాపు 130 మంది సెక్యూరిటీ గార్డులు, మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నప్పటికి రక్షణ చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఒంటరిగా ఉన్న ఆ మహిళ బిడ్డపై కన్నేసిన రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారిగా భావిస్తున్న కొంత మంది ఆ బిడ్డను తమకు ఇస్తే భాగా చూసుకుంటామని ఆ తల్లిని కోరారు. అయితే ఆమె అందుకు అంగీకరించలేదు. బిడ్డని ఇచ్చే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. దీంతో కిడ్నాపర్లు గత నాలుగైదు రోజులుగా ఆసుపత్రి ఆవరణలోనే తిరుగుతూ ఆ బిడ్డకు తినుబండారాలు ఇస్తూ మచ్చిక చేసుకున్నారు. అక్కడే ఆ బిడ్డకు వారే స్నానం కూడా చేయించేవారు. ఈ క్రమంలోనే ఆ చిన్నారిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. **ఆసుపత్రి సిబ్బంది హస్తం:** ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ ఆ బిడ్డ కిడ్నాప్ కు సహకరించాలని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు తీసుకొని సహకరించారని ఆ బిడ్డ తల్లి ఆరోపిస్తుంది. సమగ్ర విచారణ జరిపించి కిడ్నాప్‌కు సహకరించిన సిబ్బందిపై చర్యలు చేపట్టాల్సిన పెద్ద ఆసుపత్రి అధికారులు మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టి ఆ బిడ్డను తల్లి చెంతకు చేర్చాల్సిన అవసరం ఉందని, ఆమెతో పాటు ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఆ బిడ్డ ఆచూకీ కోసం నాలుగో పట్టణ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# వైకుంఠద్వార దర్శనం అనుభూతి - తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వార దర్శనంలో దర్శించుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో లోక్‌సభ పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, తెలంగాణా ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ వైకుంఠ ద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

# GOVERNMENT OF INDIA
## MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

### Public Notice

**Announcement of Award for acquisition of land for construction of a National Highway for Land owners/ persons interested therein**

Kind attention of all landowners/ interested persons is invited to the Notification dated 02-02-2023 issued under Section 3A of the NH Act, 1956 for acquisition of land for construction of Tadipatri bypass of 2 lane with paved shoulders on NH-67 stretch of land from Km 0.000 to Km 6.277 of (Tadipatri Bypass Section) and the Gazette Notification **No. 1982 dated 01-05-2023** issued under Section 3 D of the NH Act., 1956 and published in the following newspapers:

| Sr. No. | Notification | Names of the Newspapers in which published | Date of Newspaper |
|---|---|---|---|
| 1 | Section 3A | 1. Vaartha Telugu Daily<br>2. Hans English Daily | 05.02.2023<br>05.02.2023 |
| 2 | Section 3D | 1.Gazette No. 1985 | 01.05.2023 |

It is informed that the undersigned has announced the Award in respect of the lands acquired in **Sajjaladinne Village of Tadpatri Mandal** under Section 3 G of the NH Act, 1956 vide **Award No.11/2023 dated 19-07-2023.** The land acquiring agency (MORTH/NHAI NHIDCL) has placed the requisite amount of compensation at the disposal of the undersigned. Notices have also been issued to the concerned landowners/interested persons as required under Section 3E of the NH Act, 1956.

Accordingly, all the concerned landowners/ interested persons are hereby informed/ notified through this additional **Public Notice** that the Compensation amount is hereby offered to all the landowners. further, it may be noted that:

- The compensation amount in respect of all such landowners, who have already submitted their Bank account details, is being credited to their respective bank Accounts through RTGS;
- The landowners, who have not submitted their Bank Accounts details, may do so immediately in the office of the Revenue Divisional Officer, Ananthapuramu and the amount shall be credited to their accounts within one week of the receipt of such Bank Account details.
- All other claimants entitled to receive the compensation amount to submit Bank Account details to Revenue Divisional Officer, Ananthapuramu on any working day between 10:00 AM to 5:00 PM within a period of 60 days.

It may further be noted that since the amount of Compensation has been determined an tendered to the concerned landowners/persons interested therein through this additional public notice, any failure to collect the compensation amount would be to their account and the amount shall be deemed to have paid on expiry of this period of sixty days from the date of publication of this notice.

The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

-ఆల్బర్ట్ కామూ

# పేదరికమే మూలం!

చేసింది చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చే ముందు అన్నికోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలు నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేశారు. ఎందరో అధికారులను నియమించారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమనేది కాదనలేని వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ రోజురోజుకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం విద్యారంగంపై కూడా ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలపై తీవ్రంగా చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి బాలకార్మికులుగా అవతారం ఎత్తారు. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక, ఇవన్నీ ఉంటే ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పారనే చెప్పొచ్చు. ఆ తర్వాత పాఠశాలలను తెరిచినా ఆవైపు చూడడం లేదు. ఇప్పటికీ వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మరింత పెరిగిపోయిందని చెప్పొచ్చు. అప్పుడప్పుడు అధికారులు దాడులు చేసి ఈ కూపంలో ఉన్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి స్వగ్రామాలకు పంపినా తిరిగి వారు ఏదోరకంగా మళ్లీ అక్కడికే చేరుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఈ వ్యవస్థ నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలోపాలకులు విఫలమవడమే. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాలమీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుండి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల్లోపు వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనుల వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోగా బాలకార్మిక వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. ఆ తర్వాత కూడా ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. బాలలను పనుల్లో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో పాటు జైలుశిక్ష కూడా విధిస్తామని ప్రకటించారు. మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి వెట్టిచాకిరితో మగ్గిపోతున్న బాలలెందరినో బయటకు తీసుకువచ్చారు. కానీ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో తిరిగివారు తమతమ పాత పనులవైపే మొగ్గు చూపుతున్నారు. కోట్లాది రూపాయలు నిరుపయోగం అవుతున్నాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. అవి అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బులకోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారన్న వాదనలో వాస్తవం ఉంది. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులు ఎన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు నోరు విప్పనీయడం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.


# భూహక్కు చట్టంలో చిక్కులు వీడేనా?

**న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి. అసలు న్యాయ శాస్త్రంపై అవగాహనలేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది.**



రుద్రరాజు

ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే 2019 లెక్కల ప్రకారం ఆస్తి రిజిస్ట్రేషన్ విషయంలో భారత్ 154వ స్థానంలో ఉంది. అంతేకాక 66 శాతం సివిల్ కేసులు భూమికి సంబంధించినవే కోర్టుల్లో పెండింగ్ ఉన్నాయి. చట్టాలను అమలు చేసే విషయంలో ఇండియా 163స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థను పటిష్ట పరిచేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించకుండా వీటి సత్వర పరిష్కారానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో భూ హక్కుల చట్టం ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023ని అక్టోబరు 31నుంచి అమల్లోకి తెస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 512 జారీ చేసింది. ప్రజల స్థిరాస్తులను డిజిటలైజ్ చేయాలన్న కేంద్ర ఆలోచనకు అనుగుణంగా నీతిఆయోగ్, భూమికి సంబంధించిన ఒక విధానాన్ని రూపొందించి చేసిన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ భూహక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. భూమి హక్కులకు సంబంధించి ప్రస్తుతం మనరాష్ట్రంలో 30కిపైగా రికార్డులున్నాయి. గ్రామస్థాయిలో 1బి, అసైన్‌మెంట్, ఈనాం వంటి 11 రిజిష్టర్లు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొన్ని, సర్వేకార్యాలయంలో మరికొన్ని, సబ్‌రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధరికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవాదాయ, వక్ఫ్‌వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా చట్టపరంగా ఏదీకూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా వేరేవాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. ప్రభుత్వ గ్యారంటీ కూడా లేదు. ఇటువంటి పరిస్థితులలో టైట్లింగ్ చట్టం ద్వారా భూయజమానులకు తమ భూములపై భరోసా వస్తుందని భూయజమాని హక్కులకు పూచీ ప్రభుత్వానిదే అని ఈ చట్టం చెబుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూమి హక్కు చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపకపోగా మరింత సంక్లిష్టం చేస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ చట్టం అమలు తీరుతో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందన్న ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. భూమి, స్థిరాస్తి వ్యవహారాలు అంటేనే చాలా సంక్లిష్టమైనవి, సున్నితమైనవి. విస్తృత వ్యవస్థలు పనిచేస్తున్నా ఎన్నోరకాల సమస్యలువాటి విషయంలో వేధిస్తుంటాయి. అయితే ఈ చట్టం ద్వారా ఒకేసారి పరిష్కారిస్తాం అని చెప్పడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కావడంలేదు. రెవెన్యూవ్యవస్థపై ప్రజల్లో ఎంత విశ్వసనీయత ఉందో అందరికీ తెలిసినదే. ఏ చిన్నపని కావలన్నా ఆఖరికి మంత్రివర్యులు సైతం సిఫార్సు చేసినా వాళ్లకు లంచాలు చెల్లిస్తే కానీ పనికాదు అనేది సర్వ విదితమే. నేడు సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న చిన్న, సన్నకారు రైతులు అందరూ రెవెన్యూ వారు వేసిన చిక్కుముడులే కారణం కాదా? ప్రస్తుతం దేశంలోగల ఏ రాష్ట్రాలలో పరిశీలించినా అక్కడి పోలీసు, రెవెన్యూ సిబ్బంది విధివిధానాలను పక్కనపెట్టి అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తున్న ఘటనలు నిత్యం మనం అనేకం చూస్తూనే ఉన్నాం. అంతేకాదు స్వయం ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థలు కూడా కొన్ని రాజ్యాంగ ఆశయాలను పక్కనపెట్టి అధికార ప్రభుత్వాల ఆజ్ఞలను శిరసావహిస్తున్న ఘటనలు కూడా తక్కువేం కాదు. ఇటువంటి సమయంలో ప్రభుత్వాలచే నియమింపబడిన అధికారులు రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తే ప్రజల ఆసక్తి భద్రత ఏముంటుంది? ప్రభుత్వ లక్ష్యం ప్రజల హక్కులకు భద్రత కల్పించడమా లేదా సివిల్ న్యాయస్థానాల జోక్యంలేకుండా కార్యానిర్వాహకశాఖ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడమా అనే విషయంలో సందేహాలు మొదలయ్యాయి. హక్కుల పరిరక్షణకు



న్యాయశాఖపై ప్రజలకు గలనమ్మకాన్ని తొలగించి కార్యనిర్వాహకశాఖ చొరబాటు చేసినట్లేకదా. ఇది రాజ్యాంగ బద్ధమా? అవినీతిని ప్రోత్సహించడంకాదా? దీనిద్వారా భూ వివాదాల్లో సివిల్ కోర్టులు జోక్యం చేసుకునే అవకాశాన్ని లేకుండా కట్టడి చేయడం అంటే న్యాయశాఖలో కార్యనిర్వాహక వర్గం చొరబాటు చేయడమే అవుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా స్థిరాస్తి హక్కుల వివాదాల పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, సహజ న్యాయసూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని చట్టంలో పేర్కొన్నారు. సహజ న్యాయం అంటే అధికారుల విచక్షణ మేర తీర్పులు ఇవ్వడమే అవుతుంది. ఈ సహజ న్యాయతీర్పులలో రాజకీయ ఒత్తిళ్లు ఏర్పడితే సామాన్య ప్రజానీకానికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది. ప్రస్తుతం నెలకొన్న వివాదాలకు సంబంధించి తీర్పులు రావడంతో జాప్యం జరుగుతున్న మాటవాస్తవమే. దీనికి కారణంకోర్టులు, న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉండటమే. ప్రజల స్థిరాస్తిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సివిల్ కోర్టుల సంఖ్యనుపెంచి, వాటిద్వారా కేసుల విచారణను వేగవంతం చేయాలేతప్ప సివిల్ కోర్టులవల్ల ఆలస్యం అవుతుందనే సాకుతో రెవెన్యూ ట్రైబునల్స్ అధికారులకు విస్తృత అధికారాలను కట్టబెట్టడం ఎంతవరకూ సబబు? న్యాయశాస్త్రాలపై సరైన పరిజ్ఞానంలేని అధికారులు భూ యాజమాన్య హక్కులను ఎలా నిర్ణయిస్తారు అనేప్రశ్నలకు ఈచట్టంలో సమాధానం లేదు. గతంలో సుప్రీంకోర్టు భూ యాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారులు నిర్ణయించలేరని స్పష్టమైన తీర్పునిచ్చింది. దానికి భిన్నంగా హక్కులను తేల్చే బాధ్యతను టైటిలింగ్ చట్టం ద్వారా రెవెన్యూ అధికార యంత్రాంగం చేతిలో పెట్టి సివిల్ న్యాయస్థానాలకు అవకాశం లేకుండా చేయడం అనేది సుప్రీం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం విస్మరించినట్లేకదా. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన న్యాయవ్యవస్థ ద్వారానే ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ధారించే అవకాశం ఉన్నప్పుడే వారికి న్యాయం జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహంలేదు. అలా కాకుండా ఎలాంటి న్యాయ పరిజ్ఞానంలేని రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులకు హక్కుల నిర్ధారించే చట్టాన్ని అమలుచేస్తే చిన్న సన్నకారు రైతులు ఆస్తులను కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. భూ వివాదంలో ఉన్నా, లేకున్నా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎవరో ఒకరి పేరుతో టైటిల్ రిజిస్టర్లో చేర్చే అవకాశముంది. రిజిస్టర్లో పేరు నమోదు ముసుగులో చిన్న, సన్నకారు, పేద, దళిత రైతుల భూములు ఆక్రమించే ఆస్కారం కూడా లేకపోలేదు. రికార్డ్ ఆఫ్ టైటిల్స్‌లో ఓసారి యజమాని పేరు నమోదు చేసిన తర్వాత రెండుసంవత్సరాలలోపు దానిపై ఏ విధమైన అభ్యంతరాలు రాకపోతే ఆ యజమానే హక్కుదారుడు అని నిర్ధారణచేస్తూ తిరుగులేని సాక్ష్యంగా పరిగణించడాన్ని న్యాయనిపుణులు తప్పుపడుతున్నారు. ఎందుకంటే రైతులలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులు ఉంటారు. వీరిలో అత్యధికులు నిరక్షరాస్యులు కావడం వలన ఏ రికార్డుల్లో ఏ పేరుఉంది అనేది ఎవరైనా చెబితే తప్ప తనకు తానుగా తెలుసుకోలేరు. తెలిసే సమయానికి రెండు సంవత్సరాలు పూర్తయితే వాళ్లపరిస్థితి ఏమిటి? సామాన్య ప్రజానీకం తమ ఆస్తుల హక్కుల విషయంలో ఏర్పడిన అభ్యంతరాలు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యునల్లో తేలకపోతే అంతిమంగా హైకోర్టులో పిటిషన్ వేసుకోవాలి. దీనికయ్యే ఖర్చును సామాన్యులు భరించగలరా అనే విషయాన్ని ఈచట్టం పరిగణనలోనికి తీసుకోలేదు. రెవెన్యూ అధికారుల తప్పులవలనే చాలామంది రైతులు భూహక్కులను కోల్పోయి సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో మరలా ఆ రెవెన్యూ అధికారులకు భూమిశాశ్వత హక్కులు కల్పించే అధికారాన్ని కట్టబెట్టడం ఎంతవరకూ సమర్థనీయం. ఈచట్టం వలన భూ యజమానులకు హక్కుల విషయంలో ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి. అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ ఉన్నప్పటికీ వాటి లక్ష్యం మాత్రం వేరొకటి ఉంది. అదేమిటంటే న్యాయస్థానాలను ప్రభుత్వాలు ఏవిధంగానూ ప్రభావితం చేయలేవు. అదే అధికారులను అయితే తమ ఒత్తిళ్లద్వారా సామాన్యులకు అన్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టవచ్చు. అందుకే న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి. అసలు న్యాయ శాస్త్రంపై అవగాహన లేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది. ●

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహం లింకన్

# నెమ్మదించిన ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు!

కోలాహలం రామ్‌కిశోర్

బిజెపి ప్రభుత్వం కేంద్రంలో 2014న అధికారంలోకి వచ్చింది. ఆనాటి నుంచి ఇప్పటివరకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులను ఉపసంహరించే విషయంపై తన దృష్టి నిలిపింది. దానికి అనుగుణంగా ఇప్పటివరకు ఈ అమ్మకాల ద్వారా సాధించిన నికర విలువ సుమారు రూ. 4,30,336 కోట్లుగా ఉంది. వాస్తవానికి ఈ పదేళ్లకాలంలో ప్రభుత్వరంగ కంపెనీలో వాటాలను విక్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించాలి అనుకున్న మొత్తం రూ. 9,42,925 కోట్లు. అయితే ఈ విషయంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. దానితో ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో కొనుగోళ్లదారుల నుండి ఆశించిన ప్రతిస్పందన దొరకలేదు. దీనితోపాటు స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకులు ఇతరత్రా తలెత్తిన పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో దాదాపు సగం లక్ష్యాల సాధనకే కేంద్ర ప్రభుత్వం పరిమితం కావలసి వచ్చింది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణే ధ్యేయంగా ముందుకు అడుగులు వేసిన కేంద్ర ప్రభుత్వం ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్.ఐ.ఎన్.ఎల్) కంపెనీలతోపాటు ఇతర కంపెనీలను అమ్మివేసి, ప్రభుత్వం తన పంతాన్ని నెరవేర్చుకుంది. అయితే ప్రభుత్వ ఆధీనంలో నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియా, నీలాంచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కంపెనీలను టాటా గ్రూప్ చేజిక్కించుకొన్న కొద్ది కాలంలోనే, అవి ఇప్పుడు నిలకడగా రాణిస్తూ లాభాల బాటపడుతూ ఉండడం ఆశ్చర్యం కలుగుతుంది. అంటే ప్రభుత్వరంగంలో మేనేజ్‌మెంట్ ఈ విషయంలో సమర్థవంతంగా పనిచేయక విఫలం కావడాన్ని మనం గమనించాలి. గత సంవత్సరం జులై నెలలో రూ.12,100 కోట్లకు ఎన్.ఐ.ఎన్.ఎల్‌ను టాటా స్టీల్ లాంగ్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసింది. అయితే ఏప్రిల్, సెప్టెంబర్‌లలో ఆ సంస్థ రూ. 3000 కోట్ల రెవెన్యూను సాధించడం విశేషం. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శిధిలమై, తుప్పు పట్టిపోయిన యంత్రాలతో కళావిహీనంగా మారిన ఎన్ఐఎన్ఎల్ ప్లాంటును కేవలం 90రోజుల్లోనే పునరుద్ధరించడం చెప్పుకోదగ్గ విశేషం. వర్తక, వ్యాపార కంపెనీలపై ప్రైవేట్ రంగానికి ఉన్న శ్రద్ధాసక్తులు ప్రభుత్వరంగ సంస్థలో అధిక వేతనాలను పొందుతూ కూడా మేనేజ్‌మెంట్‌కు, అక్కడ పనిచేసే సిబ్బందికి లేకపోవడం శోచనీయం. రాష్ట్రీయ ఇస్పాత్ నిగంలిమిటెడ్ లేదా వైజాగ్‌స్టీల్, ఐడిబిఐ అమ్మకాలు కేంద్ర ప్రభుత్వానికి సాధ్యపడట్లేదు. ఆశించినస్థాయిలో ఆదరణలేకున్నా ఎయిర్ ఇండియాను ఎలాగోలాగా అమ్మి చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ విక్రయం విషయంలో మాత్రం పప్పులుడకలేదు. ఇక్కడ కార్మికుల నుంచి భారీస్థాయిలో నిరసనలు, ధర్నాలు వెల్లువెత్తాయి. వామపక్షాలు, సామాన్య ప్రజల మద్దతుతో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడుతూ ఉండడంతో ఈ ఆర్థిక సంవత్సరం ఈ సంస్థల జోలికి కేంద్ర ప్రభుత్వం వెళ్లకపోవచ్చు. అలాగే ఐడిబిఐ బ్యాంక్ సేల్ విషయంలోనూ, చివరకు ప్రభుత్వరంగసంస్థ ఎల్ఐసి సాయంతీసుకోవాల్సివచ్చింది. ఈ బ్యాంకు ప్రైవేటీకరణకు ప్రభుత్వ నిబంధనలు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతులు కూడా అడ్డంకిగా ఉంటున్నాయి. అందువల్ల ఇప్పుడిప్పుడే ఐడిబిఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రసక్తి కూడా ఉండకపోవచ్చు. అలాగే ముందుకు కదలని బిపిసిఎల్, ఎస్.సి.ఐ, ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్ వంటి భారీ పెట్టుబడుల ఉపసంహరణలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎస్ఎస్‌సిఐ, ఎన్‌డిసి స్టీల్ లిమిటెడ్, బిఈఎంఎల్, అలాగే హెచ్.ఎల్.ఎల్.లైఫ్ కేర్, ఐడిబిఐ, బ్యాంకుల వ్యూహాత్మక వాటావిక్రయాల లక్ష్యాలు కూడా ఉండకపోవచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.51,000 కోట్లు కాగా, ఇప్పటిదాకా సమకూరింది రూ. 10,049 కోట్లు మాత్రమే. గడిచిన పదేళ్లలో సమీకరించిన రూపాయలు రూ.4.30లక్షలకోట్లలో మైనార్టీ స్టేక్ సేల్స్ తో 3.15లక్షల కోట్లు కాగా ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఆమోదంఉన్నా ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, పెట్టుబడి శాఖ నుండి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతో నిధుల సమీకరణ నెమ్మదించింది. వచ్చే యేడాది జరిగే లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాతే మళ్లీ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విషయం ఊపందుకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ●

# ప్రజావాక్కు



## పుస్తక పఠనం అవసరం

పుస్తకం హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువు మాత్రమే. దానికి మన ముందు తరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించిశ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నో పురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలావరకు మూతపడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడంవల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది. వితండవాదాలకు, విపరీత ధోరణులకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండా పోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే

**తాము** దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్ర మోడీ. అంతటితో ఊరుకోక ఓడిన కాంగ్రెస్ పార్టీకి సుద్దులు చెప్పి అవమానించారు. ఓడిపోయిందని తక్కువ చేసి మాట్లాడారు. తాము గెలిచామన్న అహంకారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. బిజెపికి వ్యతిరేకంగా చాలా పార్టీలు పోటీ చేసినా మూడు రాష్ట్రాలలోను రెండోస్థానం, ప్రతిపక్షహోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి. అదే పదివేలు.

-ఎమ్.ఎన్.శర్మ, హైదరాబాద్

## అధికారం ఒక్కరి సొత్తుకాదు

**తొమ్మిదేళ్లపాటు** పాలించామని బిఆర్‌ఎస్‌కిఇప్పుడు కాంగ్రెస్‌కి ఇలా ప్రజలు ఎవరికి అవకాశంఇస్తే వారే అధికారంలోకి వస్తారు. పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లో ఉంటుంది. పాలకులనుపార్టీలను మారుస్తూవారు అధికార బదలీ చేస్తూ ఉంటారు. ఎల్లకాలం ఒకరినే అధికారంలో ఉంచటమనే పనివారు చేయరు. అంతా వారిష్టమే. ప్రజాస్వామ్య దేశంలో కర్త, కర్మ, క్రియ, ప్రజలే.

-మిథునం, హైదరాబాద్

## కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**పంతొమ్మిదివందల** ఇరవైఏడులో రైల్వేస్టేషన్, 1960 దశకంలోనే పెద్దపెల్లి జిల్లా కొలనూరులో ఉన్నత పాఠశాల సబ్‌పోస్ట్ ఆఫీస్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల మొదలగు ప్రజోపయోగ ప్రభుత్వ సంస్థలు ఏర్పాటుచేశారు. వీటికి అదనంగా ఆనాటికాలంలోనే ఆర్ఎంపి వైద్యసౌకర్యాలు ఉన్నగ్రామం. చుట్టు పదిఊళ్లకు కనీస వైద్య సౌకర్యాలులేని రోజుల్లోనే ఇక్కడి నుంచే ప్రాథమిక వైద్యం అందించబడేది. ఇంతేగాక ప్రైవేట్ బస్సు సౌకర్యంకూడా ఆ రోజులలోనే కలిగిఉన్నది. ఐదు రైల్వే లైన్లు, మూడు ప్లాట్‌ఫారాలు కలిగి ఉన్న క్రాసింగ్ రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్సులు, ఇతరప్రైవేట్ రవాణా సౌకర్యాలు కలిగిన ప్రధాన గ్రామం. రోడ్డురవాణా సౌకర్యం నిరంతరంగా అంతరాయం లేకుండా కొనసాగుటకు రైల్వే లైన్లపై ఫ్లైఓవర్‌కు అనుమతి లభించింది. ఇన్ని సౌకర్యాలు ఉన్న కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, కొలనూరు

## కట్టడి చేయాలి

**కేరళలో** కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్నికట్టడి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఉచిత ప్రయాణం సబబే

**మన** రాష్ట్రంలో మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద, మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింపచేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలుచేసే మహిళలకు ఈ పథకం అవసరం లేదు. అంతే కాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది. కేవలం ఆర్డినరీ బస్సులకు మాత్రమే ఉచిత ప్రయాణం అని ప్రకటిస్తే మెట్రో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండదు. ఉద్యోగాలు చేసేమహిళలకు ఇబ్బంది ఉండదు. మహిళలకు అవసరాన్ని బట్టే ఉచితప్రయాణాలు కల్పించాలి. ఉచిత ప్రయాణానికి సమయాన్ని కూడా కేటాయిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.


-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# వృద్ధులపై పెరుగుతున్న వేధింపులు!



మేకిరి దామోదర్

మనుషుల మధ్య బంధం లేకపోతే ఈ సమాజమే లేదు. అలాగే అణువుల మధ్య బంధం లేకపోతే వస్తువుకు రూపంలేదు. మానవ సంబంధాల్లో ముఖ్యమైనవి సామాజిక, మానసిక బంధాలు. అవి పరస్పర సహకారం, మానవత్వంతో నిండుకున్నప్పుడు సర్వజనులకు సౌభాగ్యం. అదే లోక కళ్యాణంగా మారుతుంది. వ్యక్తుల మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉంటే సమాజంఅంత దృఢంగా ఉంటుంది. సమాజ సంక్షేమానికి, అభివృద్ధికి, మానవీయతకు సత్సంబంధాలు పునాదులు అవుతాయి. అవి కొరవడినప్పుడే బంధాలు బలహీనపడతాయి. దానితో స్వార్థం పెచ్చరిల్లి అమానుష, అమానవీయ ఘటనలతో సమాజంలో సామాజిక స్పృహ కొరవడుతుంది. ఇది వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కావొచ్చు. కలిస్తేనే ప్రగతి పరిణతి, లేదంటే? అగాధాలు పెరిగిపోయి విడిపోయి, పడిపోతాయి. మనిషి పేగు బంధాలతో పుట్టి, ఆ తర్వాత వివాహ బంధం, మైత్రి తదితర సంబంధాలతో జీవితం కొనసాగుతుంది. ఈ బంధాలు కలుస్తుంటాయి, విడిపోతుంటాయి. ఇంకొన్ని రుణానుబంధాలు రుణం తీరగానే ముగిసిపోతాయి. మళ్లీ కొత్తవి సంతరించుకుంటాయి. ఇదే జీవిత సత్యం. ఏ బంధమైనా 'మనం, మనది' అనే భావన ఉన్నంతవరకు సాఫీగా జీవితం సాగుతుంది. అలా కాకుండా 'నేను -నాది' అనే అహంభావం పెరిగితే బంధాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇది నేటి సమాజానికి, భావితరాలకు క్షేమంకాదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో సంపాదనపై ఉన్న మక్కువ దానిని సంపాదించిన వృద్ధులపై లేకపోవడం శోచనీయం. యుక్త వయసులో శక్తియుక్తులను, సుఖసంతోషాల్ని త్యాగంచేసి, జీవితమంతా బంధాల కోసం ధారపోసి ఆలసి వయసు పెరిగిపోవడంతో అనారోగ్య సమస్యలు, ఆస్తులు కూడగట్టినా ఆలనా, పాలనా చూసుకునేవారు లేని ఒంటరి జీవితం. ఇవే నేరగాళ్లకు అవకాశంగా మారుతున్నాయి.



ఒంటరిగా ఉండే వృద్ధులపై దాడులు, వేధింపులు ఓవైపు. మరోవైపు ఆర్థిక నేరాలు పెరుగుతున్నాయి. అనారోగ్యం, ఇతర రుగ్మతలతో బాధపడడం చూసి దగ్గరవుతున్న మోసగాళ్లు ఈ రూ.కోట్ల విలువైన ఆస్తులు, స్థలాలు కొట్టేస్తున్నారు. సంతకాలు ఫోర్జరీ చేసి ఆస్తిమార్పిడి చేయించుకుంటున్నారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఈ తరహా నేరాలు వరుసగా పెరుగుతున్నాయి. నిందితుల్లో ఎక్కువమంది సొంత కుటుంబ సభ్యులు, సమీప బంధువులు సన్నిహితులుగా మెలిగే వారే ఉండటం గమనార్హం. ఆస్తికోసం తల్లిదండ్రులనే స్పృహ లేకుండా కన్న వాళ్లే వేధింపులు, దాష్టీకాలు, హత్యలకు దిగుతున్న సందర్భాలు కొన్నైతే, ఏం చేసినా ఎదురు తిరగలేరన్న ధీమాతో ఆస్తులు కాజేయాలని కొందరు ప్రబుద్ధులు ఈ తరహా మోసాలకు తెగిస్తున్నారు. ఇంకొందరు దర్జాగా స్థలాలు, ఇళ్లు ఆక్రమిస్తున్నారని పోలీసుల పర్యవేక్షణలో తేలింది. జాతీయ నేర గణాంకాల సంస్థ 2022 ప్రకారం గత యేడాది తెలంగాణలో 60ఏళ్లు దాటిన వృద్ధులు బాధితులుగా 2,181 నేరాలు నమోదయ్యాయి. ఈ మొత్తం 1,001 కేసులు ఫోర్జరీ, నమ్మకద్రోహం, మోసం బలవంతంగా ఆస్తులు స్వాధీనం చేసుకోవడం వంటి ఘటనలే ఉన్నాయి. అంటే దాదాపు 45.8శాతం ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నేరాలే అని తెలుస్తుంది. బలవంతంగా ఆస్తుల స్వాధీనం, ఫోర్జరీ మోసాల్లో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో నిలుస్తుంది. 941 నేరాలతో మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉంది. మరే ఇతరరాష్ట్రాల్లో ఈ స్థాయిలో నమోదు కావడం లేదు. మొత్తంగా 60యేళ్లు దాటిన వృద్ధులపై జరిగే నేరాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ 6,187, మహారాష్ట్ర 5059, తమిళనాడు 2376 వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. గత మూడేళ్లలో గణాంకాలను పరిశీలించగా రాష్ట్రంలో యేటా 10నుంచి 20శాతం చొప్పున నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తుంది. వృద్ధులపై జరిగే నేరాల్లో మెజార్టీ కేసుల్లో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారని పోలీసులు చెప్తున్నారు. ప్రస్తుతం నమోదయ్యే నేరాలు సగానికికంటే తక్కువేనని బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఈసంఖ్య మరింత పెరుగుతుందని అంటున్నారు. గత యేడాది వృద్ధులపై జరిగిన 389 నేరాల్లో ఒక్క ఆధారం లభించలేదు. 253 కేసులు తప్పని తేలడం, సరైన సౌకర్యాలు లేక వీగిపోయాయి. సమాజంలో విలువలు, నైతిక ప్రవర్తన మృగ్యమవుతుంది. ఆధునిక టెక్నాలజీ మనుషుల్లో బంధాలను, మానవత్వాన్ని పెంపొందించలేవు. మహనీయులుగా కాకపోయినా కనీసం మనుషుల్లాగా బతకండి. వృద్ధులు అనుభవాల ఆస్తి. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొబ్బరికి గిట్టుబాటు ధరలు



## బీహార్‌లో గంగానదిపై కొత్త వంతెన

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కేంద్రప్రభుత్వం ముడి కొబ్బరి కొనుగోలుధరలను 2024 సీజన్‌కు గాను క్వింటాలుకు 300 రూపాయలు పెంచింది. ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఈమేరకు ఆమోదంతెలిపింది. అలాగే మిల్లింగ్ జరిగే కొబ్బరికి క్వింటాలుకు 250 రూపాయలు పెంచేందుకు నిర్ణయించింది. ఇకపై సగటుధర క్వింటాలుకు 11,160 రూపాయలు గాను, మిల్లింగ్ జరిగే కొబ్బరికి 2024 సీజన్‌లో క్వింటాలుకు 12వేల రూపాయలుగాను నిర్ణయించింది. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లోనే అన్ని పంటలకు ఉత్పత్తి వ్యయానికి 1.5 రెట్లు కనీస మద్దతు ధరలు ఉండాలని ఆవిధంగానే ప్రణాళికలు అమలుచేస్తామని ప్రకటించింది. గడచిన పదేళ్లలో ప్రభుత్వం మిల్లింగ్ కొబ్బరికి, కొబ్బరి గుండ్లకు క్వింటాలుకు 5250గాను, 5,500 రూపాయలుగాను అమలు చేసింది. 2014-15 నాటి ధరలను సమీక్షించి 2024-25 సంవత్సరానికి 12 వేల రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కసారిగా ముడికొబ్బరికి 113శాతం, మిల్లింగ్ కొబ్బరికి 118శాతం చొప్పున కేంద్రం కనీస మద్దతుధరలను పెంచింది. నూనె తయారీకి వినియోగించే కొబ్బరిని డ్రైఫ్రూట్‌గా పరిగణిస్తారు. అంతేకాకుండా ఆధ్యాత్మికప్రయోజనాలకు కూడా వినియోగిస్తారు. అలాగే మిల్లింగ్ కోప్రానుమాత్రం కేవలం నూనె తయారీకి మాత్రమే వినియోగిస్తారు. 2023సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం 1.33 లక్షల మెట్రిక్‌టన్నుల కోప్రాను 1493 కోట్లతో కొనుగోలుచేసింది. అంతకుముందు సీజన్ కంటే 227శాతం ఎక్కువ కొనుగోళ్లు జరి పింది. అలాగే బీహార్‌లో గంగానదిపై 4.56 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపింది. వంతెన నిర్మాణ పనులు 42 నెలల్లోనే పూర్తిచేయాలని నిర్ణయించింది. దిఘానుంచి సోనేపూర్‌లమధ్యలో ఈవంతెనను నిర్మిస్తారు. ఈ వంతెన నిర్మాణ వ్యయం 3064.45కోట్లుగా ఉంటుంది.

వీటిలో సివిల్‌పనులకే 2233.81 కోట్లుగా ఉంటుందని కేబినెట్‌లో వెల్లడించారు. అలాగే ఖోవై హరినా జాతీయ రహదారిని కూడా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. త్రిపురలోని 135 కిలోమీటర్ల నిడివికలిగిన రోడ్డు నిర్మాణానికి 2486.78 కోట్లరూపాయలు వ్యయం అవుతుంది. ఈ మొత్తంలో 1511.70 కోట్ల రుణం ఉంది. రుణ సాయం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా అందిస్తోంది. అఫీషియల్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ వనరుల కింద ఈ మొత్తం అందిస్తున్నట్లు కేబినెట్‌లో చర్చించారు. ఈప్రాజెక్టు నిర్మాణానికి రెండేళ్లు పడుతుందని, ఈహైవేల నిర్వహణ ఐదేళ్లు అవసరమైతే పదేళ్లపాటు ప్రభుత్వమే నిర్వహిస్తుందని కూడా నిర్ణయించారు.

## అమ్మోనియా గ్యాస్ లీక్.. 12 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 27:** తమిళనాడులోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమ పైపులైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఈ ప్రమాదంలో 12 మంది ఆసుపత్రి పాలైనట్లు పోలీసులు తెలిపారు. అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సి పైప్‌లైన్‌లో లీకులు ఏర్పడినట్లు తెలిసింది. ఎన్నూర్‌లో ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఒక ప్రైవేట్ కంపెనీ. ఎరువులు తయారు చేస్తుంది. ఇందుకు అమ్మోనియాను ముడిసరుకుగా ఉపయోగిస్తారు. అయితే మంగళవారం అర్థరాత్రి సమయంలో పరిశ్రమ పైప్‌లైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. రాత్రి 12:45 సమయంలో పోలీసులకు సమాచారం అందింది. పైప్‌లైన్ ప్రీ-కూలింగ్ ఆపరేషన్ సమయంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. గ్యాస్ లీకేజీ వల్ల స్థానిక పెరియకుప్పం, చిన్నకుప్పం వంటి గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారను. ఘాటైన వాసన రావడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన ఆరోగ్య శాఖా అధికారులు, ఆయా గ్రామాల్లో అంబులెన్స్‌లు, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 12 మంది ఆసుపత్రిలో చేరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. గ్యాస్ లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

సముద్ర తీరానికి సమీపంలో అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సీ పైప్‌లైన్‌లో మంగళవారం రాత్రి 11:30 గంటలకు లీకు ఏర్పడినట్లు కోరమండల్ సంస్థ తెలిపింది. వెంటనే అమ్మోనియా సరఫరాను తక్కువ చేసి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చామని పేర్కొంది. ఘట నపై సంబంధిత అధికారులకు సమాచారం అందించామని వెల్లడించింది.

## భారత్-బంగ్లా సరిహద్దుల్లో తేనెటీగల కాపలా



### పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన బిఎస్ఎఫ్!

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి మనదేశంలోకి అక్రమ చొరబాట్లు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో చొరబాట్లు కట్టడి చేసేందుకు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. తేనెటీగల సాయంతో చొరబాట్లను అడ్డుకునేందుకు సన్నాహాలు చేస్తున్నది.పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బీఎస్ఎఫ్ ప్రయోగం విజయవంతమైతే పెద్ద ఎత్తున తేనెటీగల పెంపకాన్ని చేపట్టేందుకు సిద్ధమైంది. అక్రమంగా దేశంలోకి వస్తున్నవారిని సరిహద్దు భద్రతా బలగాలు నిలువరిస్తున్నప్పటికీ వారి కన్నుగప్పి ఏదో చోటునుంచి చొరబడుతూనే ఉన్నారు. అందుకే ఈ ప్లాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో ఇప్పటికే తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించింది.పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బిఎస్ఎఫ్ భారత్-బంగ్లాదేశ్ మధ్య 4.96 కిలోమీటర్ల పొడవున ముళ్లకంచెను ఏర్పాటు చేసింది.ఈ ముళ్లకంచె వెంబడి బాక్సులను ఏర్పాటు చేసి వాటిలో తేనెటీగలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకోసం తేనేటీగలకు అవసరమైన మకరందం ఇచ్చే కొన్ని రకాల పూల మొక్కలను ఆ ముళ్లకంచెలో పెంచుతున్నారు. వాటికోసం సహజ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాగా భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంట ముళ్లకంచె మీద ఏర్పాటు చేసే ఈ బాక్సుల నిర్వహణ బాధ్యతను స్థానిక గ్రామాల ప్రజలకు అప్పగించనున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఆయా బాక్సులలో తేనేటీగల నిలువచేసే తేనెను సేకరించుకునే అవకాశాన్ని కూడా వారికే కల్పించనున్నామని చెప్పారు. ఈ వినూత్న పద్ధతిని అమలు చేయడానికి పెద్దగా ఖర్చు ఉండదని, పైగా తేనే సేకరణ ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజలకు ఆదాయం వస్తుందని అంటున్నారు. సరిహద్దులోని ముళ్లకంచె వెంట తేనేటీగలను పెంచే బాక్సులను ఉంచడం వల్ల చొరబాటుదారులు ముళ్లకంచెను తాకగానే అది ఊగుతుందని, దాంతో బాక్సుల్లోని తేనేటీగలు బయటికి వచ్చి చొరబాటుదారుని తరిమివేస్తాయని బీఎస్ఎఫ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

## సహకార వ్యవస్థను గ్రామీణ భారత్‌కు చేరువ చేసే లక్ష్యం

### పాడిపరిశ్రమ, చక్కెర ఉత్పత్తిరంగాలకు విస్తరణ: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** గ్రామీణుల జీవితాల్లో సహకార వ్యవస్థలను కీలక భాగస్వాములను చేసే లక్ష్యంతోనే ఈవ్యవస్థను పటిష్టంచేస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. వ్యవసాయం, మత్స్యరంగాల్లో సహకార వ్యవస్థను మరింత పటిష్టంచేస్తామని తెలిపారు. ఇతరత్రా కూడా డైయిరీ, చక్కెర ఉత్పత్తి రంగాలకుకూడా సహకార వ్యవస్థను విస్తరించనున్నట్లు తెలిపారు. వికసిత్‌భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కొందరు లబ్దిదారులతో మోడీ ముచ్చటించారు. గడచిన పదేళ్లలో తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలవల్ల కోట్లాదిమంది లబ్దిపొందారని అన్నారు. లబ్దిదారులతో ముచ్చటించిన సమయంలో వారిలో నెలకొన్న ధైర్యం, ఆత్మ విశ్వాసం తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని అన్నారు. కోటిమందికిపైగా ఆయుష్‌మాన్ కార్డులు పొందారని, 1.25 కోట్లమందికి వైద్యపరీక్షలు జరిగాయని, 70 లక్షలమంది టిబి బాధితులకు చికిత్సలు అందించినట్లుతెలిపారు. తమ ప్రభుత్వం వచ్చే ముందువరకూ కూడా లబ్దిదారులు ఆఫీసులు చుట్టూ ప్రదక్షిణలుచేసేవారని తమ ప్రభుత్వం వచ్చినతర్వాత పారదర్శకంగా కార్యాచరణ అమలుచేయడంతో లబ్దిదారుల్లో ఎంతో సంతృప్తి వ్యక్తం అవుతున్నదని అన్నారు. పదేళ్ల తమ ప్రభుత్వంలో పదికోట్లమంది మహిళలు స్వయం సహాయక బృందాల్లో, చేరారని, 7.5 లక్షలకోట్ల వరకూ బ్యాంకుల ద్వారా వీరికి సాయం అందించామనిచెప్పారు. తమహాయాంలోనే రెండుకోట్ల మంది మహిళలు లక్షాదికారులు కావాలన్న లక్ష్యంతో పథకాలు అమలుచేసామన్నారు. అంతేకాకుండా రైతులకు ప్రయోజనంకోసం లక్షలాదిగా గిడ్డంగుల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో సహకార వ్యవస్థను బలోపేతంచేస్తే వ్యవసాయ రంగానికి మరింత మేలుజరుగుతుందని, తద్వారా సన్నచిన్నకారు రైతులకు ఎంతోమేలుచేసినట్లవుతుందని పేర్కొన్నారు.



# కన్నడ భాష అమలుపై చెలరేగిన ఉద్రిక్తతలు

### కన్నడరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసనలు

### ఇతర భాషల సైన్‌బోర్డులు పీకేస్తున్న కెఆర్‌వి సేన

**బెంగళూరు, డిసెంబరు 27:** బెంగళూరు మహానగరంలో ఉన్న షాపులు ఇతర వ్యాపార సంస్థలన్నీ కూడా 60శాతం కన్నడభాషను వినియోగించాల్సిందేనన్న నగరపాలిక ఉత్తర్వులు అమలు కార్యాచరణ ఉద్రిక్తంగా మారుతోంది. కన్నడ మాతృ భాషగా కొనసాగాలని, విధిగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారుకూడా కన్నడభాష నేర్చుకోవాల్సిందేనని, అలాగే వ్యాపార, విద్యా, ఇతర సంస్థలన్నీకూడా కన్నడభాషలోనే నేమ్‌ప్లేట్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కార్యాచరణ అమలుకోసం కన్నడ భాషా అభిమానులు, భాష అమలు సంఘాలప్రతినిధులు నగరంలోని ఆంగ్లం, హిందీల్లో ఉన్న నేమ్‌ప్లేట్లను తొలగించి ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. భాషా సంఘాలు కర్ణాక రక్షణ వేదికే ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపట్టింది. రాష్ట్ర రాజధాని బెంగళూరు, కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎంజి రోడ్, బ్రిగేడ్‌రోడ్డు, లావెల్ల రోడ్, సెయింట్ మార్క్స్ రోడ్డులలో ఉన్న షాపులన్నింటిపైనా ఉన్న ఇతర భాషా బోర్డులను తొలగించారు. ఇంగ్లీషులో ఉన్న బోర్డులను ధ్వంసం చేసారు. ఇలాంటి బోర్డులు కన్నడ భాషకు ఉన్న ప్రాధాన్యతను తగ్గిస్తున్నాయని ఆరోపించారు. వేదిక కన్వీనర్ టిఎ నారాయణ గౌడను పోలీసులు అధుపులోకి తీసుకుని కొంతమేర ఉద్రిక్తతలను తగ్గించారు. నిబంధనలప్రకారం 60 శాతం సైన్‌బోర్డులన్నింటాకన్నడభాషలోనే ఉండాలి. గడువు ఫిబ్రవరి 8వరకూ ఉంది. నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులు జారీచేయడం, అయినా అతిక్రమిస్తే జరిమానాలు లేదంటే లైసెన్సులనే రద్దుచేయడం జరుగుతుందని బెంగళూరు నగర పాలిక ఛీఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కన్నడ అక్షరాలను చిన్నవిగా చూపించినా, లేదా కన్నడ సైన్‌బోర్డులు లేకపోయినా ఎవ్వరినీ వదిలిపెట్టేదిలేదని కెఆర్‌వి సేన హెచ్చరించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలు, పురుషులు సంయుక్తంగా రోడ్లపైకి వచ్చి ఇంగ్లీషులో ఉన్న సైన్‌బోర్డులను పీకిపారేయడం కనిపించింది. సెలూన్లపై ఉన్న ఇంగ్లీషు బోర్డులను ఛిద్రంచేస్తూ కెఆర్‌వి కార్యకర్తలు ధ్వంసంచేస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. దీనితో పోలీసులు రంగప్రవేశంచేసి ఎక్కడికక్కడ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

బిబిఎంపి ఛీఫ్ తుషార్ గిరినాథ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థపరిధిలో ఉన్న వాణిజ్యసంస్థలు వచ్చే ఫిబ్రవరి 28వ తేదీలోపు తమ ఉత్తర్వులు అమలుచేయాలని విఫలం అయితే చట్టప్రకారం చర్యలుంటాయని, అవసరమయితే లైసెన్సులు రద్దవుతాయన్నారు.

## తైవాన్.. చైనాలో భాగంకాక తప్పదు: జిన్‌పింగ్



**బీజింగ్,డిసెంబరు 27:** తైవాన్ ద్వీపం తమ దేశంలోని అంతర్భాగమేనని తరచూ చైనా వాదిస్తూనే ఉంటుంది. తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నుంచి ఇదే తరహా ప్రకటన వచ్చింది. చైనా, తైవాన్ మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తైవాన్ తమ దేశంలో విలీనం కాక తప్పదని చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. జనవరిలో ఈద్వీపంలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో జిన్‌పింగ్ నుంచి ఇటువంటి స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాను పాలించిన మావో 130 జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మాతృ భూమితో పునరేకీకరణ జరగాలి. అది అనివార్యం. తైవాన్‌ను చైనా నుంచి వేరు కానీయం. తైవాన్ జలసంధి అంతటా శాంతియుత సంబంధాలను ప్రోత్సహించాలి అని జిన్‌పింగ్ ప్రతిజ్ఞ చేశారు. తైవాన్ విషయంలో వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. త్వరలో అక్కడ జరగబోయే ఎన్నికలు, తైవాన్‌పై బలప్రయోగం వంటి అంశాలను ఆయన ప్రస్తావించలేదు. చైనా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న తైవాన్ జనవరి 13న దేశంలో ఎన్నికలకు సిద్ధమవుతోంది. 2027లో తైవాన్‌పై దండయాత్రకు చైనా సిద్ధంగా ఉండాలని షీ జిన్‌పింగ్ ఆదేశించినట్లు ఆమెరికా సైనికవర్గాలు చెబుతున్నవేళ ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నేత లయ్‌చింగ్-టే ఈఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనాలున్నాయి. తైవాన్‌లో ఎన్నికలు తమ అంతర్గత వ్యవహారమని చైనా వాదిస్తోంది.తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతిసారి తైవాన్ మీద యుద్ధవిమానాలు,నౌకలను పంపి చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కొద్దిరోజుల క్రితం తైవాన్ భవిష్యత్తు అభివృద్ధికి బ్లూప్రింట్‌గా చెబుతున్న ఓ ప్లాన్‌ను చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ విడుదల చేసింది. తైవాన్‌తో సమగ్ర అభివృద్ధికి పూజియాన్‌ను 'ప్రత్యేక జోన్'గా మారుస్తానని పేర్కొంది.

## నేటి నుంచి శబరిమల ఆలయం మూసివేత!

**తిరువనంతపురం, డిసెంబరు 27:** ఈ మధ్య కాలంలో శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తరచుగా వార్తల్లోకెక్కింది. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ఈసారి భక్తులు ఏ స్థాయిలో వెళ్లాలో అందరికీ తెలిసిందే. స్వామివారి దర్శనం చేసుకునేందుకు వచ్చిన భక్తులకు సరైన వసతులు అందించడంలో అధికారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. డిసంబర్ 27 నుంచి ఈ ఆలయాన్ని మూసివేస్తున్నారు. అయ్యప్ప మాల వేసిన భక్తులు ఇరుముడితో కేరళ బయలురేరుతారు. ఈ ఇరుముడితో అక్కడపూజలు నిర్వహిసారు. అయితే ఈ పూజలు డిసెంబర్ 27తో ముగుస్తాయి. రాత్రి పూజా కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి 11 గంటలకు అయ్యప్ప ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మండల పూజల అనంతరం శబరిమల ఆలయాన్ని మూసివేయడం జరుగుతుంది. ఎందుకంటే ఈ సమయంలో అక్కడ మకరవిళక్కు ఉత్సవం నిర్వహిస్తారు. డిసెంబర్ 30న సాయంత్రం అయిదు గంటలకు ఆలయ తలుపులు తీస్తారు. ఈ జ్యోతి దర్శనం జనవరి 15న సాయంత్రం 636 గంటలకు ఉంటుంది. మండల పూజల అనంతరం మకరజ్యోతి దర్శనం ఉంటుంది. ఈ జ్యోతి దర్శనం కోసం అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో వస్తారు.

## బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన వీక్షణ గోపురం




**బెంగళూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి**:దుబాయ్‌లోని బుర్జుఖలీఫా మాదిరిగా బెంగళూరు కబ్బన్‌పార్కులో 10 ఎకరాల్లో 360 మీటర్ల ఎత్తైన స్కై టవర్‌ను నిర్మించేందుకు కర్ణాటక ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది.ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ పాల్గోన్న పవర్ ప్రజంటేషన్ కార్యక్రమంలో ఈమేరకు ప్రవేట్ సంస్థలు ప్రతిపాదనలు పెట్టాయి.గతంలో యడ్యూరప్ప సర్కారు కాలంలో బెంగళూరులోనే అతి ఎత్తైన నాడదేవత భువనేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించాలని బడ్జెట్‌లో అనౌన్స్‌కూడా జరిగింది. ఆతరువాత ఏమైందో కానీ ఇది ఆచరణకు నోచుకోలేదు.తాజాగా బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన స్కైటవర్‌ను 360మీటర్ల ఎత్తుతో నిర్మించాలని సర్కారుకు ప్రతిపాదనలు వచ్చాయి. బెంగళూరుకు చెందిన బిగ్ బ్యానియన్ గ్రూప్ ఈ టవర్‌ను నిర్మించేందుకు సిఎంకు మనవి చేశాయి.చైనాలోని శాంఘై నగరంలోని శాంఘై టవర్ మాదిరిగా ఇది ఉండాలని సిఎం సలహా ఇచ్చారు.కబ్బన్ పార్కు మరియు యశవంతపుర ఈ రెండు ప్రాంతాల్లో పది ఎకరాల భూమిని కేటాయిస్తే స్కై టవర్‌ను నిర్మిస్తామని వారు చెప్పినట్లు సమాచారం.ఈ ప్రాజెక్టు జారీ అయితే బెంగళూరు నగర ప్రజలు అతిఎత్తైన టవర్ నుంచి నగర అందాలను వీక్షించవచ్చు.ఈ టవర్ దిగువున రెస్టారెంట్లు,షాపింగ్ మాల్స్,రెస్టురూములు,తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రస్తుతం బుర్జుఖలీఫా 828 మీటర్లు, శాంఘైటవర్ 623మీటర్లు, చైనాలోని శాంజెన్‌లోని పింగ్అన్ ఫైనాన్స్ సెంటర్ 599మీటర్లు,చైనా గువాంగ్యు క్యాంటన్ టవర్ 597మీటర్లు, దక్షిణకొరియాలోని లాట్టేవరల్డ్ టవరు555మీటర్లు ఎత్తులో స్కైటవర్లుగా పేరుపొందాయి.కబ్బన్‌పార్కులో ఈ వీక్షణా గోపురం నిర్మాణం అయితే భారతదేశంలో ఇదే అతి ఎత్తైన గోపురంగా రికార్డు కానుంది. తమిళనాడులోని రామేశ్వరం గోపురం 323 మీటర్లు గుజరాత్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం 182 మీటర్ల ఎత్తులో ఉంది.

# అంతరిక్ష పరిశోధనలో భారత్ ముందంజ

## అగ్రరాజ్యాలను సైతం అధిగమించిన ఇస్రో



జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగుతున్న చంద్రయాన్-3



అంతరిక్షంలో సూర్యుని వైపు దూసుకుపోతూ రాకెట్ నుంచి విడిపోయిన ఆదిత్య ఎల్1

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహారికోట**

**రివ్యూ-2023**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు 2023లో చరిత్ర సృష్టించారు. అగ్రరాజ్యాలకు ధీటుగా పరిశోధనలు, ప్రయోగాలు చేపట్టారు. ఒకే ఏడాది సూర్యచంద్రుల పరిశోధనల కోసం రెండు ఉపగ్రహాలను రూపొందించి మన తెలుగు నేల శ్రీహరికోటనుంచి విజయవంతంగా ప్రయోగించారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 దిగిన ఘట్టం ప్రపంచ అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఒకే ఏడాది ఎనిమిది రాకెట్లు షార్ నుంచి ప్రయోగిస్తే అందులో ఐదు విభిన్న రాకెట్లు ఉండటం విశేషం. దేశీయ అవసరాల కోసం సాధారణంగా రూపొందించి ప్రయోగించే ఉపగ్రహాలతో పాటు భవిష్యత్తులో జరిగే మానవ సహిత ప్రయోగానికి ముందస్తు ప్రయోగం ఈ ఏడాదే విజయవంతంగా చేపట్టారు. జాబిల్లిని శోధించడానికి చంద్రయాన్-3, సూర్యుని రహస్యాలను పసిగట్టడానికి ఆదిత్య ఎల్1ను సైతం ఈ ఏడాది అంతరిక్షంలో లక్షల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించాయి. వీటిలో చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించగా, ఆదిత్య ఎల్1 మరో వారంరోజుల్లో ఆ దిశగా పయనిస్తోంది. ఇక 2023లో జరిగిన ఇస్రోకు సంబంధించి వివిధ ప్రయోగాలు, పరిశోధనలను అవలోకనం చేసుకుందాం.

**స్మాల్ శాటిలైట్‌తో మొదలుపెట్టి గగన్‌యాన్ శోధన దాకా..**

2023లో శ్రీహారికోట నుంచి మొట్టమొదటి రాకెట్ ప్రయోగం ఫిబ్రవరి 10న చేపట్టారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది రెండోది. ఎస్ఎస్ఎల్వి డి2 పేరుతో రూపొందించిన ఈ రాకెట్ విజయవంతంగా కక్ష్యకు దూసుకెళ్లింది. అంతకు ముందు ఈ సిరీస్‌లోని మొదటి రాకెట్ గురి తప్పగా, ఈరెండోరాకెట్ విజయవంతమై సిరీస్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ ఛోటా భాయ్ రాకెట్ సక్సెస్‌తో ఇస్రో ఘనంగా మొదలుపెట్టింది.

మార్చి 26న ఎల్‌విఎం3-ఎం3 పేరుతో మన బాహుబలి రాకెట్ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేరింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 36 వన్‌వెబ్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఇస్రోకు డాలర్ల పంట పండించింది. అంతకు ముందు కూడా ఇదే తరహా రాకెట్‌తో ఇంకో 36 వన్‌వెబ్ కంపెనీ ఉపగ్రహాలను శ్రీహారికోట నుంచి ప్రయోగించి ఉన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 22న పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ద్వారా రెండు సింగపూర్ ఉపగ్రహాలను వారి దేశీయ అవసరాల కోసం ప్రయోగించారు. సూపర్ సక్సెస్ సాధించిన ఈ కమర్షియల్ ప్రయోగంతో ఇస్రో మరోసారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అదే సమయాన వరుసగా మూడు ప్రయోగ విజయాలతో హ్యాట్రిక్ కొట్టింది.

మే 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా మన దేశీయ అవసరాల కోసం రూపొందించిన బరువైన నావిక్ ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. దీని వల్ల దిక్సూచి సేవలు మరింత మెరుగై దేశ ప్రజలకు ఉపయోగపడే అవకాశం దొరికింది.

జూలై 12న భారత శాస్త్రవేత్తల కఠోరశ్రమ చంద్రయాన్-3 ప్రయోగంతో సిద్ధించింది. అమెరికా, రష్యా, చైనాల తర్వాత చంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రుని సమీప కక్ష్యకు శాస్త్రవేత్తలు చేర్చగలిగారు. ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా మన షార్ నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 16.6 నిమిషాల వ్యవధిలోనే శాస్త్రవేత్తలు నిర్దేశించిన మొదటి సురక్షిత కక్ష్యకు చేరింది. ఆ తర్వాత ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 క్షేమంగా దిగి భారత జెండాను రెపరెపలాడించింది. ఈ ప్రపంచ రికార్డుతో అగ్ర దేశాలు సైతం భారత్ ఘన విజయాలకు స్వాగతం చెప్పక తప్పలేదు.

ఇదిలావుంటే జూలై 30న పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ద్వారా ఒకేసారి ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చారు. దీని ద్వారా మరోసారి భారత్ కమర్షియల్ లాభాలను ఆర్జించింది. దీనితో ఈ ఏడాది వరుసగా 6వ విజయం దక్కించుకొని డబుల్ హ్యాట్రిక్ సాధించింది. సెప్టెంబర్ 2న మన దేశీనికి సంబంధించి మరో చారిత్రక ఉపగ్రహం ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ప్రయోగించారు. షార్ నుంచి పిఎస్ఎల్వి సి57 రాకెట్ ద్వారా ఈ ఆదిత్య ఎల్1 లాగ్రాంజ్1 పాయింట్ వైపు దూసుకెళుతోంది. బహుశా ఇది జనవరి 6వ తేదీ సిద్ధించవచ్చని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఇప్పటికే ఆదిత్య ఎల్1 తన ప్రయాణంలో అనేక మైలురాళ్లు దాటింది.

అక్టోబర్ 21న శ్రీహారికోట నుంచి ఒక విభిన్న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. మానవ సహిత గగన్‌యాన్‌కి ముందు ఇది ఒక టెస్టింగ్ ప్రయోగం. టెస్ట్ వెహికల్ డి1పేరుతో దీని ద్వారా క్రూమాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టి అక్కడి నుంచి పారాచూట్ల సాయంతో సముద్రంలోకి చేర్చి ఆ తర్వాత ఒడ్డపైకి మళ్లించి మళ్లీ భూమికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో గగన్‌యాన్ ప్రయోగంలో విపత్తు చోటుచేసుకుంటే వ్యోమగాములను రక్షించడానికి ఇటువంటి ముందస్తు ప్రయోగాలు చేపడుతున్నారు.

ఇటువంటివి ఎన్నో..ఎన్నెన్నో పరిశోధనలు. సాధారణంగా రాకెట్ ప్రయోగాలంటే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి అవసరమైతే వాటిని నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య ద్వారా పరిభ్రమిస్తున్న శాటిలైట్ల నుంచి మనకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందుకోవడం. అయితే 2023లో భూకేంద్రాల నుంచి అంతరిక్షంలోనే ఉపగ్రహాలను లక్షల కిలోమీటర్ల దూరం నడిపించి కక్ష్యకు చేర్చారు. ఇది సామాన్యమైన ప్రక్రియ కాదు. చంద్రయాన్-3 ఇప్పటికే ఆ లక్ష్యాన్ని చేరుకోగా, ఆదిత్య ఎల్1 ఇంకా ఎక్కువ లక్షల కిలోమీటర్లు నడుస్తోంది. ఈ కఠోర పరిశోధనలతో పాటు గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను పంపించడానికి ఆ ప్రయోగం అన్ని విధాలా క్షేమంగా జరగడానికి అవసరమైన ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలు చేపట్టారు. మొత్తం మీద ఈ పరిశోధనలతో ఇస్రోకు భవిష్యత్తులో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగానికి కూడా ఈ ఏడాది ఊతమిచ్చింది.

# గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రదర్శనలో రావులపాలెం కళాకారులు

**రావులపాలెం, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :**

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనకై ఈనెల 24వ న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన నృత్య ప్రదర్శనలో రావులపాలెంకు చెందిన 72 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. కూచిపూడి వైభవం పేరుతో జరిగిన ఈ ప్రదర్శనలో 4000 మంది నృత్య కళాకారులు పాల్గొనగా వారిలో రావులపాలెం గ్రామానికి చెందిన శ్రీ విఘ్నేశ వైష్ణవి కూచిపూడి నాట్యాలయ విద్యార్థులు 72 మంది ఉన్నారని నాట్య గురువు శారద తెలిపారు. ఈ ప్రదర్శన గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిందన్నారు. మన సాంప్రదాయ కళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను పలువురు అభినందించారు.



# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన జనసేనాని

## -మధురపూడి విమానాశ్రయంలో స్వాగతం పలికిన బత్తుల

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వారాహి యాత్రలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం మధురపూడి విమానాశ్రయం కి చేరుకున్నారు.ఈ సందర్భంగా రాజానగరం జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ పవన్ కళ్యాణ్ కు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.పవన్ కళ్యాణ్ రాకతో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రాంగణం కిక్కిరిసింది. అనంతరం ర్యాలీగా కాకినాడ బయలుదేరి వెళ్లారు.





# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

## -ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ చిన్నాన కుటుంబీకులు

## -ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వాసులను బలి తీసుకుంది.అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు వీరంతా ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ బంధువులు కావడంతో ఎమ్మెల్యే కుటుంబంతోపాటు నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అమెరికాలోని టెక్సాస్ హైవేలో జరిగిన ఈ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొనడంతో వైసిపి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ చిన్నాన్న కుటుంబం దుర్మరణం పాలైనట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎమ్మెల్యే సతీష్ చిన్నాన్న పొన్నాడ నాగేశ్వరరావు, ఆయన భార్య సీతా మహాలక్ష్మి, కూతురు నవీన గంగ, మనవడు, మనవరాలు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు అల్లుడు లోకేష్ కు తీవ్ర గాయాలైనట్లు రోడ్డు ప్రమాదంలో ఐదుగురు కుటుంబ సభ్యుల మృతితో అమలాపురంలో విషాదఛాయములు అలముకున్నాయి.ఈ ప్రమాద సంఘటన తెలిసిన పలువురు వైసీపీ నేతలు, మంత్రులు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ను ఫోన్ లో పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు.దీంతో అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మాకు సేవచేసే భాగ్యం ప్రజలు కల్పించాలి

## -కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వారి స్టిక్కర్లు అంటించుకుంటుంది

## -ఈ ప్రభుత్వం విధ్వంసం తో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయింది

## -బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రం నిధులు ఇస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆనాడు చంద్రన్న, నేడు జగనన్న పేర్లు తో స్టిక్కర్ లు వేసుకుని రాష్ట్ర ప్రజలను మోసం చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి అన్నారు.రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై పేరు మార్పులు చేయడం పైకేంద్ర ప్రభుత్వం సీరియస్ గా చెప్పదలుచుకున్నదన్నారు.కేంద్ర పథకాలకు పేర్లు మారిస్తే కుదరదని తేల్చి చెప్పడం జరిగిందని,కేంద్రం తనవంతు సాయంగా ప్రతి జిల్లాకు సహాయం అందించిందని దీనిలో భాగంగా రాజమండ్రిలో మెడికల్ కాలేజీ, ఈఎస్ఐ హాస్పిటల్, మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనని తెలిపారు.కేంద్రం జలజీవన్ మిషన్ కింద ఆరువేల లక్షల కుళాయి కనెక్షన్లు ఇచ్చిందని తెలిపారు.టూరిజం పెంపొందించేందుకు రాజమండ్రి నుంచి లంబసింగి హైవే వేస్తున్నామని.కేంద్రం ఇచ్చిన డబ్బులను జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పంచుతున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఘోరాతి ఘోరంగా ఉందని.ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు.ఈ ప్రభుత్వం విధ్వంసంతో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయిందని.ఈ రకమైన ప్రభుత్వం మనకు అవసరమా అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు.మాకు సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పించాలి.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తానని.ఆయా జిల్లాలో ఉన్న రాజకీయ పరిస్థితులు సమీకరణాలను తెలుసుకుంటానని పురంధేశ్వరి అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులన్నీ ఆరోగ్యశ్రీని అనుమతించడం లేదని కేంద్రం పెట్టిన ఆయుష్మాన్ భవ అన్ని ఆసుపత్రులను అమలు అవుతుందని.ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా ప్రతి పేదవాడికి ఐదు లక్షలు ఖర్చు పెడుతుందని.దేశం లో ఎక్కడైనా వైద్యం అందుతుందని తెలిపారు.వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలకు ప్రచారం తో పాటు లబ్ది దారులు ను ఎంపిక కూడా అదే సమయంలో చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రజలు బిజెపి ని ఆశీర్వదించాలని పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు, జిల్లా అధ్యక్షుడు బొమ్మల దత్తు తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర కృషి పట్టుదల కావాలి

## -తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర కృషి పట్టుదల కావాలని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రాజమహేంద్రవరం తిరుమల క్యాంపస్ లో బుధవారం జరిగిన ఇన్ స్పిరిట్ -2023 కార్యక్రమంలో ఛైర్మన్ తిరుమల రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జేఈఈ - 2024 కు 12.3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గత సంవత్సరంతో పోల్చితే ఈసారి 68 వేల మంది విద్యార్థులు అధికంగా దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో దేశవ్యాప్తంగా మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంటే తర్వాత స్థానంలో ఏపీ మూడవ స్థానంలో తెలంగాణ ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో పోటి ఉంటుందన్నారు. విద్యార్థులందరూ ప్రస్తుతం ఉన్న కాంపిటేషన్ ను దృష్టిలో ఉంచుకుని మనం ఇంకా ఎలా చదవాలో ఏ విధంగా చదివితే పలు ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి, బిట్స్ లో సీట్లో సాధించగలమో తెలుసుకుని చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర కృషి పట్టుదల ప్రతీ ఒక్కరిలో ఉండాలని అప్పుడే ఆ లక్ష్యాన్ని చేరతారన్నారు.2023 వ సంవత్సరంలో తిరుమలరాజమండ్రి,విశాఖపట్నం, భీమవరం క్యాంపస్ ల నుండి ప్రతిష్టాత్మక ఐఐటి,ఎన్ఐటి,ట్రిపుల్ ఐటి, బిట్స్ లలో సీట్లు సాధించిన 657 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారన్నారు.ఈ ఇన్ స్పిరిట్-2023 సందర్భంగా రాజమండ్రి క్యాంపస్ నుండి ఎంపికైన 447 మంది విద్యార్థులు ఈ సమావేశానికి హాజరు కావడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. అనంతరం తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు చేతుల మీదుగా విద్యార్థులకు షీల్డ్ లను బహుకరించారు. అకడమిక్ డైరెక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరోజినీ దేవి, ప్రిన్సిపాల్ శ్రీహరి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తిరుమల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వమే వైయస్ఆర్ ప్రభుత్వం : ఎమ్మెల్యే ధనలక్ష్మి.

**రాజవొమ్మంగి,డిసెంబర్ 27, ప్రభాత వార్త.**

ఊరు దాట కుండా ఇంటి వద్దకే నేరుగా పథకాలను అందించే ప్రభుత్వ వైయస్ఆర్ ప్రభుత్వమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పంచాయతీలో గల బొరుగుపల్లి, వయ్యాడ, శాంతినగర్ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. బొరుగుపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేసే హారతులు ఇచ్చి గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛను కోసం తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛను నెలకురూ.3000 లు పెంచి ఇంటి వద్దకే వాలంటీర్లు వ చ్చి అందిస్తున్నారు. గత పాలనలో వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టకుండానే నిధులను డ్రా చేసి కాజేసారన్నారు.కరోనా లాంటి కష్ట కాలంలో కూడా పథకాలను ఆపకుండా ప్రజా సంక్షేమం కోరే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. బొరుగుపల్లి, వయ్యాడ, శాంతినగర్ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇప్పటివరకు అందిన పథకాలు లబ్ధిని వివరిస్తూ సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ , వైస్ యంపిపి చప్పా సత్యచంద్రరాణి,, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ,ఆగూరి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ ఎంపిడిఓ విజయ రంగారావు, ఏ. పి. ఓ సురేష్ కుమార్, ఏ పియం ఆదినారాయణ, సి. డి. పి.ఓ ఎల్ దేవమణి, సూపర్ వైజర్ అరుణలత, ఏ ఇ యాళ్ళ వీరభద్రరావు, విద్యుత్ ఏ ఇ చిన్నబాబు, సీతారాం నాయక్, వైసీపీ నేతలు చప్పా ప్రసాద్, నాగులపల్లి కుశరాజు, జుర్రా జాన్ బాబు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, మంతెన ముసలయ్య, పార్టీ శ్రేణులు, పంచాయితీ కార్యదర్శి మల్లే శ్వరరావు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, జడ్డంగి ఎస్. ఐ టి. రఘునాదరావు ఆధ్వర్యంలో పోలీసులు విధులను నిర్వహించారు.



# కాశీ, అయోధ్య యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

**రావులపాలెం, డిసెంబరు 27 (ప్రభాతవార్త) :**

ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుండి కాశీలోని నూతన కాశీ విశ్వేశ్వర మందిరం, అయోధ్యలోని నూతన రామ మందిరం దర్శనానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కే.డి.ఎం.ఎస్. కుమార్ తెలిపారు. బస్సు జనవరి 21వ తేదీన బయలుదేరి కాశీ, అయోధ్య మీదుగా ఫిబ్రవరి 3వ తేదీకి రావులపాలెం చేరుకుంటుందని తెలిపారు. టికెట్ ధర రూ.13,700 అని, ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకుని సంస్థను ఆదరించాలని డిఎం కోరారు. మరిన్ని వివరాలు, టికెట్ల కోసం సంప్రదించండి అసిస్టెంట్ మేనేజర్ ( సెల్ – 7382911871) ను సంప్రదించాలని సూచించారు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట/గండేపల్లి డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

జగ్గంపేటలోని నెహ్రూ కాలనీలో సతీష్ కుమార్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాయకుడు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా వృద్ధులకు వితంతులకు చీరలు పంపిణీ చేశారు. యావత్ ప్రపంచ దేశాలన్నీ ఎంతో ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్,క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు, తులా శ్రీను, వీరబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట క్యాడరే లీడర్ - ఒమ్మి రఘురామ్

**గండేపల్లి డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని వైఎస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామ చంద్రాపురం పార్టీ పరిశీలకులు,కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు పార్టీ శ్రేణులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఎన్నికల ముందు అవసరార్థం కొంతమంది రావడం పార్టీ నుండి కార్యకర్తల నుండి లబ్దిపొంది పదవులు పొందడం తరువాత విమర్శించి వెళ్ళిపోవడం సర్వసాధారణం అయిపోయిందని అయినా జగ్గంపేట లో వచ్చిన నాయకుల కన్నా క్యాడరే బలమైనదని అన్నారు.2024లో జగ్గంపేటలో విజయం సాధించి జగనన్నకు హ్యాట్రిక్ విజయం బహుమతిగా అందిస్తామని అన్నారు.త్వరలేనే పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశం ఏర్పాటు చేస్తామని అందరూ పాల్గొని జగ్గంపేటలో క్యాడర్ బలం ఏమిటో ప్రతిపక్షాలకు తెలియచెపుదామన్నారు.



# అసత్య ప్రసారాలను నమ్మవద్దు..

## పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉంటాం..

## విలేఖర్ల సమావేశంలో భిన్నాభిప్రాయాలు..

**అంబాజీపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త..**

పి.గన్నవరం ఎమ్మెల్యే సీటు మార్పుపై వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రసారాలను నమ్మవద్దని, పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తూ స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు నిర్ణయానికే కట్టుబడి ఉంటామని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్చార్జి పేరి శ్రీనివాస్,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్ లు పేర్కొనగా, ప్రస్తుత ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకి మరోసారి ఎమ్మెల్యే సీటును కేటాయించకపోతే పార్టీ పదవులకు,సభ్యత్వానికి రాజీనామా చేస్తానని మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు వెల్లడించారు. విలేకరుల సమావేశానికి వచ్చిన సభ్యుల మధ్య సమన్వయం లేకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంబాజీపేట పెద్దవీధిలో ఉన్న ఎవీఆర్,వై ఎస్సార్ కళ్యాణ మండపంలో వైసిపి మండల నాయకులు విలేకరుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడితో పాటు, పార్టీలో కీలక పాత్ర పోషించే నాయకులు పాల్గొనకపోవడం చర్చనీయాంశమయింది. ఒకరు రాజీనామా చేస్తామంటే మరొకరు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పడంతో సభ్యుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనపడింది. ఎమ్మెల్యే సీటు కావలసిన వ్యక్తే మౌనంగా ఉంటే మండల పార్టీ నాయకులకి ఉలికెందుకని ఆ పార్టీకి చెందిన నాయకులే పలువురు విమర్శిస్తున్నారు. వైయస్సార్సీపిని మళ్ళీ అధికారంలోకి తీసుకు రావడమే ధ్యేయంగా తీవ్ర కసరత్తులు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల పాత అభ్యర్థుల స్థానంలో ఇన్చార్జిలను నియమిస్తున్నారని, దానిలో భాగంగానే పి.గన్నవరంలో అభ్యర్థిని మార్పునకు కారణంగా చెబుతున్నారని పార్టీ సీనియర్ నాయకుడు ఉందుర్తి నాగబాబు తెలిపారు. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను వెల్లడించడంతో ఎమ్మెల్యే చిట్టిబాబుపై అభిమానం ఉందో, పార్టీ అధిష్టానం పై గౌరవం ఉందో చెప్పలేని పరిస్థితి అంబాజీపేట మండలంలో నెలకొంది. ఎమ్మెల్యే చిట్టిబాబు దృష్టిలో పడాలని కొందరు, పార్టీ అధిష్టానం దృష్టిలో పడాలని మరికొందరు ఉత్సాహం చూపడంతో రాబోయే రోజుల్లో అంబాజీపేట మండలంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉంటుందో కొంతకాలం వేసి చూడాల్సిందే. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నేతలు నాగరాజు, ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, మైలా ఆనందరావు, బొర్రా రమేష్, వీరిన గోపాలం, నందెపు సూరిబాబు, కుదుపూడి సత్తిబాబు,గాడా గణేష్ లు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఆకస్మిక మృతి..

## గ్రామంలో విషాదఛాయలు..

**అంబాజీపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త..**

మండలంలోని కె.పెదపూడికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కొండా బాలసుబ్రహ్మణ్యం(బాబి) (41) మంగళవారాత్రి గుండె పోటుతో మృతి చెందారు. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాల సుబ్రహ్మణ్యంకు మంగళవారంరాత్రి ఛాతీలో నొప్పి వచ్చిందని 108 వెళ్లే సరికి మృతి చెందినట్లు స్థానికులుతెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించేబాలసుబ్రహ్మణ్యం ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందడంతో గ్రామంలోవిషాదఛాయలు అలుముకున్నాయి. బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల ఎంపీపీ దొమ్మేటివెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీడీఓ కె. సత్యనారాయణమూర్తి,ఫీల్డ్ అసిస్టెంట్లు సంతాపం వ్యక్తం చేశారు.



# ఆధ్యాత్మిక క్విజ్ లో శ్రీనివాస్ కు ప్రథమ బహుమతి

**గండేపల్లి డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో 18సంవత్సరాలకు పైగా సీనియర్ అసిస్టెంట్ గా సేవలందిస్తున్న తొగరు శ్రీనివాస్ "సమరసత సేవా ఫౌండేషన్"రంగంపేట అయోధ్య రామ మందిర నిర్మాణ కమిటీ గత కార్తీక మాసంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఆన్ లైన్ ఆధ్యాత్మిక ప్రశ్నలు పోటీ – 4 లో సుమారు వెయ్యి మంది లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందినట్లు ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. యువతకు భావి తరాలకు ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడుతున్న నేటి రోజులలో ఆధ్యాత్మిక అంశాలపై చక్కటి అవగాహన కలిగి తమ సంస్థసీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయం అని అన్నారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించి ఆధ్యాత్మిక భావాలును యువతలో నింపుటకు కృషి చేస్తున్న "సమరసత సేవా ఫౌండేషన్" నిర్వాహకులు జి.ఎస్.ఎన్.రామారావు,ఎం.వి.వి.ఎస్.ఆర్.గుప్తా లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తొగరు శ్రీనివాస్ కు ఆదిత్య డీన్. వి.సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.వి.బి.ఎస్. శర్మ, క్యాషియర్ పెను మల్లు సత్యనారాయణ,శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, గిడుతూరి వెంకటేష్ తదితర సిబ్బంది అభినందనలు తెలిపారు.



# మంత్రి విశ్వరూప్ ఇల్లు అంగన్వాడీల ముట్టడి

**అమలాపురం,డిసెంబర్27,ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీ లకు ఇచ్చినహామీలు నెరవేర్చాలని,తమసమస్యలనుపరిష్కరించాలని కోరుతూ గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సమ్మెను మరింత ఉధృతం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ ఇప్పటికే నాలుగు సార్లు చర్చల పేరుతో పిలిచి అవమానించారని వారు వాపోయారు.రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు బుధవారం ప్రజాప్రతినిధుల ఇల్లు ముట్టడిలో భాగంగా అమలాపురంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా అమలాపురం డివిజన్ అంగన్వాడీ నాయకులు బేబీ గంగారత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వంతో అంగన్వాడీ నాయకులు జరిపిన చర్చలు విఫలం కావడంతో తమ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.అంగన్వాడి హెల్పర్లు,వర్కర్లు పెద్ద ఎత్తున విశ్వరూప్ ఇంటికి చేరుకుని ఇంటి ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడీలు ఉద్యమ గీతాలు ఆలపిస్తూ పెద్ద ఎత్తున తమ నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఒకానొక సందర్భంలో అంగన్వాడీలు మంత్రి విశ్వరూప్ ఇంటిలోకి చొరబడే ప్రయత్నంని పోలీసులు అడ్డుకున్నారు. విశ్వరూప్ ఇంటి వద్ద డిఎస్పి అంబికా ప్రసాద్,పట్టణ,రూరల్ సీఐలుక్రాంతి కుమార్,వీరబాబు, ఎస్సై పరదేశి తో పాటు పెద్ద ఎత్తున పోలీసులు మోహరించ డంతో ఒకింత ఉత్కంట వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు మాట్లాడుతూ పోరాటాలు తమకు కొత్త కాదని రాష్ట్ర ప్రభుత్వం సమస్యను సున్నితంగా పరిష్కరించాలిగాని తాత్సారం చెయడం సరికాదని అన్నారు.మంత్రి విశ్వరూప్ నివాసంలో అందుబాటులో లేకపోవడంతో అంగన్వాడి నాయకులు వినతి పత్రాన్ని మంత్రి పీఏకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రజరర్ పి అమూల్య, నాయకులు ఎం విజయ రత్నకుమారి, దైవకృప, దనలక్ష్మి, పరిపూర్ణ, మణిమాల సుబ్బలక్ష్మి , సీత సమంతకమణి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన కళ్యాణ మహోత్సవాలు పలువురికి సన్మానం

**శంఖవరం డిసెంబర్ 27 ప్రభాతవార్త**

కత్తిపూడి లో వేంచేసి యున్న స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు నేటితో ముగి సాయి. తొమ్మిది రోజులు పాటు స్వామివారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ఆవరణలో గల సుబ్రహ్మణ్యేశ్వర కళావేదిక వద్ద సన్మాన కార్యక్రమం చేపట్టారు. హిందూ ధర్మాన్ని ముందుకు నడిపించేందుకు తన వంతు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు పూసపాటి శివ చంటి బాబు తో పాటు పలువురిని ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 70 సంవత్సరాల నుండి స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, అనాది నుండి వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ, ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని . కళా వేదికకు ఒక ప్రత్యేకత ఉందని ఈ వేదికపై తమ కలను ప్రారంభించిన పలువురు నేడు టీవీ సీరియల్ లో కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఉత్సవాల్లో సేవలందించిన బాల షణ్ముఖ యువ సైన్యం సభ్యులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జిలకర విష్ణు జిలకర లక్ష్మణరావు పెద్దకాపుజీలకర్ర త్రిమూర్తులు గాబు బాబ్జి కేలింగ్ సతీష్ కోలా దుర్గ మాదేపల్లి మహేష్ గోవిందుగాబు సత్తిబాబు తోట మణికంఠ తదితరులు పాల్గొన్నారు



# జనవరి 3 న సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

## -అధికారులతో కమిషనర్ నరసింహారావు సమీక్ష

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ పింఛన్ కానుక పెంపుదలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు వచ్చేనెల మూడవ తేదీన కాకినాడ విచ్చేస్తున్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ఆర్‌పీలు, ప్రత్యేకాధికారులతోను, నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాధిపతులతో ఈ అంశంపై సమీక్షించారు. సామాజిక పింఛన్ పెంపు కార్యక్రమాన్ని స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో సీఎం ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్‌రింక్‌లను కూడా సీఎం ఆ రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారన్నారు. సీఎం సభకు పింఛన్‌దారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు హాజరయ్యేలా ఆయా డివిజన్ల ప్రత్యేకాధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నగరపాలక సంస్థ తరుపున తీసుకోవలసిన చర్యలను, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఆయా ప్రారంభోత్సవాలకు సంబంధించి పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో నగరపాలకసంస్థ ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డీసీపీ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈలు మాధవీ, వెంకట్రావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఏవో శిరీష్, ఇతర అధికారులు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు.

**మామిడికుదురు.డిసెంబరు27 ప్రభాతవార్త.**

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు బుధవారం పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటిని ముట్టడించారు. పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన అంగన్వాడీలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. డిమాండ్లను పరిష్కరించ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈవిషయాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరం ఎస్.ఐ.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు



# జనసేన ఆర్థిక సాయం

**అమలాపురం,డిసెంబర్27,ప్రభాతవార్త**

ఇటీవల నడిపూడిలో అగ్నికి ఆహుతి అయిన దొండపాటి లోవరాజు ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబాలకు అండగా జనసెన పార్టీ నాయకులు ఆర్థిక సహాయం చేశారు.నాయకులు నల్లా శ్రీధర్,డిఎంఆర్ శేఖర్, నడిపూడి గ్రామ జనసైనికులు మొత్తం 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ పార్లమెంటు ఇంఛార్జి డిఎంఆర్ శేఖర్ సీనియర్ నాయకులు లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు,ఇసుకపట్ల రఘుబాబు,ఆర్ డి ఎస్ ప్రసాద్,మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు, పోలిశెట్టి బాబులు,కరి ముళ్ళా బాబా తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటి వద్ద అంగన్వాడీల నిరసన

**రావులపాలెం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)**

గత 15 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు 16వ రోజు బుధవారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇంటిని ముట్టడించారు.నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాలకు చెందిన వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీగా రావులపాలెం మండలం గోపాలపురంలోని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగృహం వద్దకు చేరుకుని ముట్టడించారు. ఇంటి వద్ద బైఠాయించి తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమ యూనియన్ నాయకులను నాలుగు సార్లు చర్చలకు పిలిచిన రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ల విషయంలో ఒకే మాట మీద ఉండడం వల్లే చర్చలు విఫలం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమ సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేసారు.



**పోలీసులకు, అంగన్వాడీల మధ్య వాగ్వాదం:**

ఈ సమయంలో సిబ్బందితో అక్కడికి చేరుకున్న రావులపాలెం ఎస్సై ఎం.వెంకటరమణ అంగన్వాడీ కార్యకర్తల నాయకులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద కాకుండా ఎదురుగా ఏర్పాటు చేసిన టెంటులో ఆందోళన చేయాలని సూచించారు. అయితే దానికి వారు నిరాకరించారు. ఎండలో ఎమ్మెల్యే ఇంటి వద్దనే ఆందోళన చేస్తామని తమ సమస్యలు, ఉద్యమ తీవ్రత ప్రభుత్వానికి తెలియాలని అన్నారు.

# సమ్మె తాత్కాలిక వాయిదా

## - ఎ ఐ టి యు సి నాయకులు సాకా రామకృష్ణ

**పిఠాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

కార్మికులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని,పనికి తగ్గ జీతాలు ఇవ్వాలనే డిమాండ్ తో చేపట్టిన నిరసన సమ్మె తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఎ ఐ టి యు సి నాయకులు సాకా రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎ ఐ టి యు సి నాయకులు సాకా రామకృష్ణ, కేశవరపు అప్పలరాజు లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న కార్మికులకు పనికి తగ్గట్టుగా వేతనం ఇవ్వాలని లేకుంటే నిరసనకు దిగుతామని ప్రభుత్వానికి సమ్మె నోటీసును పిఠాపురం మున్సిపల్ అధికారులకు ఇచ్చామన్నారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి సమ్మెలు చేయొద్దని, నిరసనలు తెలుపద్దని పది రోజులు సమయం కావాలని కోరుతూ ఏడు పేజీలతో కూడిన నివేదికను ఇచ్చి కార్మికులకు ఉన్న సమస్యలన్నిటిని సానుకూలంగా పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని ప్రభుత్వ పెద్దలు తెలపడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. అదేవిధంగా కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇస్తూ పనికి తగ్గట్టుగా జీతాలు ఇవ్వాలని కోరమన్నారు. కావాలని ప్రభుత్వం కాలయాపన చేసే దిశగా ముందుకు వెళ్తే జనవరి 6 నుండి ప్రభుత్వ కార్యాలయాలు ముందు కార్మికులతో సమ్మె కొనసాగుతుందన్నారు. అంతేకాకుండా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మికుల కష్టాలను గుర్తించి పనికి తగిన జీతాలు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరసనలో చిటికెల దాసు, ముత్యాల చిన్న లోవరాజు , లంకా ప్రసాద్, ముత్యాల అప్పారావు, చెక్క అప్పలకొండ, సగరం నాగేశ్వరరావు, గూడుపు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులను నిలదీసిన కౌన్సిల్

**అమలాపురం,డిసెంబర్27,ప్రభాతవార్త**

అమలాపురం పురపాలక సంఘం అధికారులు తీరును తప్పుపడుతూ అధికార ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిలదీసారు. ప్రతిపక్ష సభ్యులపై అధికార పక్షం ధ్వజమెత్తడం వంటి పరిస్థితుల్లో బుధవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చైర్పర్సన్ రెడ్డి నాగేంద్రమని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ ప్రజలకు అతి ముఖ్యమైన త్రాగునీరు సరఫరాలోను,శానిటేషన్ నిర్వహణ లోనూ పురపాలక సంఘ అధికారులు ,ఉద్యోగులు నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. కనీస అవసరాలు కూడా సకాలంలో తీర్చడంలో ఉదాసీనవైకిరిని అవలంబిస్తు న్నారంటూ సభ్యులు మండిపడ్డారు.త్రాగునీటి సరఫరాకు ఉపయోగించే ఆలం కొనుగోలుపై ప్రారంభమైన చర్చ సమావేశంలో బ్లీచింగ్, ముగ్గు కొనుగోలు చేసి వాటిని గౌరవ సభ్యులకు చూపించకపోవడాన్ని సభ్యులు బొర్రా చిట్టిబాబు ప్రశ్నించారు. కనీసం సమాచారం ఇవ్వకపోవడం అధికారపక్ష నేతలు తప్పుబడుతూ ఈవిషయం చెప్పడంలో ఏమిటి ఇబ్బంది అంతా మీ ఇష్టమేనా అని అదికార పక్ష నేత మట్టపర్తి నాగేంద్ర నిలదీశారు. అలాగే జనరేటర్ రిపేర్లు విషయంపై అధికారుల చిత్తశుద్ధిని కౌన్సిలింగ్ ముక్తకంఠం తో నిలదీసింది.అతి ముఖ్యమైన జనరేటర్ రిపేరు పట్ల నెలలు గావస్తున్న చూస్తూ ఉండడాన్ని సమావేశం ప్రశ్నించింది.కనీసం త్రాగునీరు కూడా ప్రజలకు అందడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో వార్డులో తిరగడం లేదని జనసేన సభ్యురాలు తిక్కా సత్య లక్ష్మీ పై చైర్పర్సన్ రెడ్డి నాగేంద్రమని ప్రజల ఆరోపిస్తున్నారని అనడంతో సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. దీంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ దశలో తమకు ఇచ్చిన సిబ్బందిని పంచాయతీకి,మంత్రి ఇంటి వద్ద పనిచేసేందుకు పంపించివేశారని కౌన్సిలర్ ఆరోపించారు.దీనిపై కమిషనర్ వొమ్మి అయ్యప్ప నాయుడు బదులిచ్చారు.అయితే పనిచేయని వారిని ఎంతమంది ఇచ్చిన ఫలితం ఏమిటని సభ్యులు తిక్కా ఘాటుగా స్పందించారు. అజెండా జరుగుతుందా ఎవరు ఇష్టం వచ్చిన ప్రశ్నలు వారు మాట్లాడుతున్నారు జీరోఅవర్ కాదని సంసాని బుల్లినాని అభ్యంతరం వ్యక్తం చేశారు. కొన్ని వార్డుల్లో ముగ్గు బ్లీచింగ్ కూడా చల్లడం లేదని సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. నిరంతరం పర్యవేక్షణలో ఉంటే సమస్యలువిషయాలు తెలుస్తా యని సంసాని అన్నారు. శానిటేషన్ విషయంలో మేస్త్రీలు మిస్సీలీట్ చేస్తున్నారని సమావేశం ముఖ్యకంఠంతో ఆరోపించింది. డ్రైన్లపై అక్రమ కట్టడాలు పట్ల దొంగ సుధారాణి ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ విఐపి నాయుడు సమీక్షించారు. సమావేశంలో వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు,ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను,అబ్బిరెడ్డి చంటి, నాగారపు వెంకటేశ్వరరావు, పిండి అమరావతి,కొల్లాటి దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ సీఈవో ఆదర్శ్

**యానాం డిసెంబర్ 27,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పుదుచ్చేరి ఎన్నికల శాఖ డిప్యూటీ సీఈవో ఎం ఆదర్శ్ బుధవారం యానాంలో ఓటరుల నమోదు ప్రక్రియను పరిపాలన అధికారి మునిస్వామితో కలిసి పరిశీలించారు. జనవరి 5న ఓటరు తుది జాబితా రానున్నందున దరఖాస్తుల వివరాలు ఏ మేరకు సక్రమంగా ఉన్నాయన్న అంశాన్ని సెక్టార్ అధికారులు, బి ఎల్ వో ల తో కలిసి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్నికలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.



# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ ధర్నా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కన్వీనర్ అయినవెల్లి సత్తిబాబు ఆధ్వర్యం లో కొత్తపేట సబ్ స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ నాలుగు సంవత్సరాల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని, తక్షణం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేసి ఎలక్ట్రికల్ ఏ ఇ కి మెమొరాండం సమర్పించారు. సామాన్యులకు అందుబాటులో లేకుండా ఎంత పెంచుతున్నారో తెలియకుండా విద్యుత్ రేట్లు పెంచుకుంటూ పోవడం చాలా దారుణం అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి విద్యుత్ చార్జీలు తగ్గించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రసాద్ రాజు,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఇళ్ల పల్లంశెట్టి,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుడిపూడి దావీదు, ఈ ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు.



# సర్పవరం గ్రామంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించిన సర్పంచ్

## :యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే

## ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం : వైసీపీ నేత పుల్ల చందు

**కాకినాడ రూరల్,డిసెంబర్ 26(ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు ప్రారంభించారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా , శారీరకంగా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు,వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టారని సర్పవరం వైసిపి నాయకులు పుల్ల చందు పేర్కొన్నారు. మంగళవారం సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి ఆలయ సమీపంలో బీఈడీ కాలేజీ ప్రాంగణంలో వైసిపి నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు, కాకినాడ జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు నాయకులు క్రీడా మైదానంలో సందడి చేసారు. దొరికిన సమయాన్ని వినియోగించుకోవాలనుకుని గ్రౌండ్‌లోకి అడుగు పెట్టి కాసేపు తమకు ఉన్న వయస్సును మరిచిపోయి, 20ఏళ్ళ కుర్రాళ్లులా చలాకీగా వాలీబాల్ ఆడారు. బంతి కొడితే ప్రతిపక్ష టీమ్ ఓడాల్సిందేనంటూ ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, వైకాపా నేత పుల్ల కోటేశ్వరరావులు ఒకరికొకరు సరదాగా, సంబరంగా వాలీబాల్ ఆట అందరినీ అలరించగా, వైకాపా నేత పుల్ల చందు వ్యాఖ్యానం వీనుల విందు చేసింది. గ్రామ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి నిర్వహించిన గ్రామస్థాయి అటల పోటీల్లో . తొలుత పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ రాజబాబు నేతలకు పరిచయం చేసి, పోటీలకు జడ్జిగా వ్యవహరించారు. చందు మీడియాతో మాట్లాడుతూ శరీరానికి తగిన శ్రమను అందిస్తూ, వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు జరుగుతాయని, పోటీలలో విజేతలకు నగదు పురస్కారం అందిస్తారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేయాల్సిన బాధ్యత యువత చేతిలోనే ఉందన్నారు. యువతకు ఏ ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యత వైకాపా ప్రభుత్వం అందించిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కోసం, శారీరక బలోపేతం కోసం ఎంతో దోహదపడతాయన్నారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. వైకాపా నేత పుల్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు యువతరానిదే నన్న ఆలోచనతో అన్ని రంగాల్లో యువతకు అవకాశాలు కల్పించిన సీఎం జగన్ మరోసారి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు గుత్తుల శ్రీనివాసరావు, సారా రాజేష్, వార్డు సభ్యులు ఘంటసాల సతీష్, పుల్ల స్వాములు, పుల్ల చక్రధర్, గుత్తుల రవికుమార్, పంచాయతీ సిబ్బంది, శేషు, శానిటరీ ఇన్స్పెక్టర్ రామరాజు, వైకాపా నేతలు మానేపల్లి సుధీర్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ రాకతో జోష్ లో జనసైనికులు

## -ఉభయ గోదావరి జిల్లాలలో అత్యధిక సీట్లు సాధించేందుకే

## -మూడురోజుల పాటు సమావేశాలు

## -రాజానగరం పార్టీ ఇంచార్జ్ బత్తుల

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటనకు రావడంతో సైనికులలో జోష్ అందుకుంది. జనసేన పార్టీ తెలుగుదేశం రెండు కలయికతో 2024లో ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతాయని ప్రకటించిన అనంతరం మొట్టమొదటిసారిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జిల్లాకు రావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.మూడు రోజులపాటు కాకినాడ జిల్లా పరిధిలోని నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ సంఘాల నేతలతో ఆయన సమావేశమై కార్యాచరణను నిర్వహించేందుకు నియోజకవర్గాల అభ్యర్థులు వారి యొక్క పనితీరు తదితర విషయాలపై చర్చించనున్నట్లు జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజానగరం జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనతో సైనికులలో మంచి జోష్లో ఉన్నారని ఉభయ గోదావరి జిల్లాలలోని అత్యధిక సీట్లు సాధించేందుకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీ సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. తెలుగుదేశం,జనసేన పార్టీలు ఉమ్మడిగా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్న నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు సమావేశం కానున్నారని తెలిపారు.



# వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్ర ప్రభుత్వ క్యాలండర్ ఆవిష్కరణ

**యానం డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం వికసిత్ భారత సంకల్ప యాత్ర బుధవారం దరియాలతిప్పగ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచార వాహనంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పథకాలను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ 2024 సంవత్సరపు క్యాలెండర్ ను పరిపాలన అధికారి మునిస్వామి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మోడీ ప్రభుత్వ హామీ సెల్ఫీ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం,ప్రభుత్వ ఆసుపత్రి డిడి టి రవిశంకర్, ఆది ద్రావిడ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి,ఎండోమెంట్ అధికారి ఖండవల్లి రామకృష్ణ, అగ్రికల్చర్ ఫీల్డ్ అధికారి ఖాన్, పోలిశెట్టి ఆదినారాయణ, రమణ,తిరుకోటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నోడల్ అధికారులు ఎన్నికల విధి విధానాల పై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి

## - కలెక్టర్ డా. మాధవీ లత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని ఎన్నికల ప్రక్రియ కోసం సంసిద్దులు కావాలని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత స్పష్టం చేశారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు చేయాల్సిన విధి విధానాలపై కలెక్టర్ డా. మాధవీలత, ఇంచార్జి జేసీ, మున్సిపల్ కమీషనర్ దినేష్ కుమార్ తో కలసి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ డా. కె .మాధవీలత మాట్లాడుతూ 2024 నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల కోసం నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండాలన్నారు.ఇందుకు సంబంధించిన టీమ్ బృంద సభ్యులకు అవగాహన కల్పించి సిద్ధం చేయాలన్నారు.మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ లో నోడల్ ఆఫీసర్ గా జిల్లా ఆర్థిక శాస్త్రం మరియు గణాంక అధికారి మరియు జిల్లా ట్రెజరీ అధికారిని యమించడం జరిగిందన్నారు. వీరు జిల్లాలో మొత్తం మానవ వనరులను గుర్తించడం, వారి లభ్యత, వారి డేటాను పొందడం, బాధ్యత లపై విశ్లేషణ, నియామకాలు, పోలింగ్ సిబ్బంది యొక్క ర్యాండమైజేషన్, ఏర్పాట్లను అంచనా వేయడానికి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి పూర్తి స్థాయి లో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వహణకు నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే ఆర్ ఆర్ సి మరియు జిల్లా విద్యా అధికారి ఉంటారని వీరు ఎన్నికల సంబంధిత అధికారుక. సిబ్బంది సామర్థ్యం పెంపుదల మరియు శిక్షణ, శిక్షణా వేదిక ఏర్పాట్లు మరియు అన్ని లాజిస్టిక్స్, శిక్షణా సామగ్రి పంపిణీ శిక్షణ నిర్వహణకు సంబంధించిన బాధ్యత వహిస్తారన్నారు. మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ గా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, రాజమహేంద్రవరం వారిని నియమించామన్నారు. వీరు చట్టబద్ధమైన మరియు నాన్-స్టాట్యుటరీ ఫారమ్‌లు, చెరగని ఇంక్‌లు, బ్యాలెట్ పేపర్లు మరియు అన్ని ఇతర పోల్ మెటీరియల్స్ మొదలైనవి అంచనా వేయడానికి మరియు అవసరమైన అన్ని మెటీరియల్ లను సేకరించేందుకు ఏర్పాట్లు చేయడానికి బాధ్యత వహిస్తారన్నారు. రవాణా నిర్వహణ కోసం నోడల్ అధికారూలుగా ఆర్ టి ఓ, ఏ పి ఎస్ ఆర్ టి సి అధికారులు వ్యవహారిస్తారన్నారు. ఎన్నికలు సంబంధించిన అన్ని రకాల రవాణా అవసరాల లభ్యతను చేకూర్చుతారన్నారు. కంప్యూటరై జేషన్, సైబర్ మరియు ఐటీ భద్రత కోసం నోడల్ అధికారిగా జిల్లా




హౌసింగ్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి ఉంటారన్నారు. జిల్లా ఎన్నిక అధికారి యొక్క వెబ్‌సైట్ యొక్క పనితీరు, స్థానిక వార్తలు/నవీకరణలతో సిఈఒ వెబ్‌సైట్‌ను నవీకరించడం మొదలగునవి నిర్వహించా లన్నారు. స్వీప్ (, ఓటు హక్కు నమోదు, వినియోగం) అవగాహన కోసం నోడల్ ఆఫీసర్ గా జిల్లా విద్యా అధికారి, డిడిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, రాజమహేంద్రవరం, కొవ్వూరు నియమించామన్నారు. జిల్లా స్వీప్ ప్లాన్, సర్వే, ఓటర్ల నమోదుకు మరియు వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మార్గాలకు సంబంధించిన విధులు,లా అండ్ ఆర్డర్, ఈవిఎం మరియు సెక్యూరిటీ ప్లాన్ నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తూర్పు గోదావరి, రాజమహేంద్రవరం వారిని నియమించామని, రౌజువారీ లా %c% ఆర్డర్ నివేదికలు,ప్రణాళిక తయారీ మరియు క్లిష్టమైన పోలింగ్ బూత్‌ను గుర్తించడం జిల్లా పోలీసులతో సమన్వయం కొరకు నియామకం, ఈవిఎం నిర్వహణ కోసం నోడల్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి, రాజమహేంద్రవరం వారిని నియమించామన్నారు. నోడల్ అధికారులందరు వారికి కేటాయించిన అంశాలకు సంబంధించి విధి విదానాలను ప్రణాళికతో వారి గ్రూపు సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, కొవ్వూరు డివిజన్ సబ్ కలెక్టర్, ట్రైన్ కలెక్టర్ యశ్వంత కుమార్, డిఆర్ ఓ జి.నరసింహులు, ఆర్ డి ఓ ఏ. చైత్రవర్షిణి, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య లో ఉద్యోగులకు ఇ.ఎస్.ఐ.ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గండేపల్లి డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థ కు చెందిన సిబ్బంది కి ఉద్యోగుల రాష్ట్ర భీమా ఇ.ఎస్.ఐ. చెందిన వైద్య సిబ్బంది చే ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు క్యాంపస్ డైరెక్టర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదిత్య సంస్థలో పనిచేస్తున్న వివిధ వర్గాలకు చెందిన ఇ.ఎస్.ఐ పరిధిలోని సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు డా. ఎం.ఎస్. రెడ్డి తెలిపారు.మొదటి రోజు వైద్య శిబిరంలో డా. సరళ,డా. హాసిని ఆధ్వర్యంలో వారి వైద్య బృందం తో కలిసి సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య బృందానికి ఆదిత్య ఏ.ఓ. శివకృష్ణ,అబ్బిరెడ్డి వెంకటేశ్వరావు తదితరులు సహాయ సహకారాలు అందించారు.




# గ్రామగ్రామాన సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాలు

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పిఠాపురం మండలంలోని చిత్రాడ, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కత్తిపూడి, తొండంగి లోని పెరుమాళ్ళపురం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు వివరించారు. ప్రతిరోజూ పాటించాల్సిన ఆహార నియమాలు, జీవన శైలిలో చేసుకోవాల్సిన మార్పులు, వ్యాయామం, ప్రాణాయామం ప్రాధాన్యాలను ప్రజలకు తెలియజేశారు. తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్లు సమ్మెలో పాల్గొనవద్దు.ఎంపిడీవో, ఎంపిపి

**గోకవరం డిసెంబర్ 27.ప్రభాత వార్త**

గోకవరం మండలంలో సమ్మెలో పాల్గొన్న వాలంటీర్లు తక్షణమే సమ్మెను విరమించాలని గోకవరం ఎంపీడీవో కె పద్మజ్యోతి, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలో వాలంటీర్లు తో ఎంపీడీవో , ఎంపీపీసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు సమ్మె చేస్తే రాష్ట్రవ్యాప్తంగా చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెకు వాలంటీర్లు ఎవరు పిలుపు ఇవ్వకుండానే గోకవరం మండలంలో వాలంటీర్లు సమ్మె చేయడం సరైన చర్య కాదన్నారు. ఒకవేళ సమ్మె చేయదలిస్తే వస్తే 15 రోజులు ముందుగా ఎంపీడీవోకు గ్రామపంచాయతీ కార్యదర్శి సమ్మె నోటీసు ఇవ్వాలన్నారు. అటువంటి నోటీసులు ఇవ్వకుండా హఠాత్తుగా సమ్మె చేయడం సరైన చర్య కాదని కావున వాలంటీర్లు తక్షణమే సమ్మె విరమించి విధులు హాజరుకావాలని ఎంపీడీవో, ఎంపీపీ వాలంటీర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లివీరబాబు, ఈఓపిఆర్డి రాజేశ్వరరావు గోకవరం పంచాయతీ కార్యదర్శి టెంకాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ హుండీల ఆదాయం రు 4.4 లక్షలు.

## - ఆలయ ఈ ఓ కృష్ణ చైతన్య వెల్లడి.

**రావులపాలెం , డిసెంబర్ 27( ప్రభాత వార్త)**

ఆత్రేయపురం మండలంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి మరియు గోపాలస్వామి ఆలయానికి హుండీల ద్వారా మూడు నెలల కు 4 లక్ష 40 వేల 591 రూపాయలు ఆదాయం, అలాగే శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి ( శివాలయం)కు 1 లక్ష 65 వేల 581 రూపాయలు లభించినట్లు కృష్ణ చైతన్య తెలిపారు. కాగా బుధవారం ర్యాలీ గ్రామం ఆలయాల ఆవరణలో రాజమహేంద్రవరం దేవాదాయ శాఖ తనిఖీదారు జి సత్య వరప్రసాద్ పరివేక్షణలో హుండీలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం జడ్పిటిసి సభ్యులు బోసం సాయిబాబు, ఆలయ అర్చకులు వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ గ్రామంలో గల ఈ ప్రసిద్ధ ఆలయాల కు గుర్తించడానికి వీలుగా మార్గ నిర్దేశం బోర్డులు ఏర్పాటు చేసినట్టు, నాలుగు ప్రదేశాలలో పెద్ద ఆర్చి గేట్లు దాతల భక్తుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరిన్ని మార్గ నిర్దేశం బోర్డులు ఏర్పాటుకు భక్తులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.





# భూసేకరణ రీసర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్,డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

జిల్లాలో భూసేకరణ,రీ సర్వే ఇతర రెవిన్యూ అంశాలపై నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనులలో పురోగతి కనపరచాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కాకినాడ, పెద్దాపురం రెవిన్యూ డివిజన్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వివిధ మండలాల తహసీల్దార్లతో జిల్లాలోని వివిధ రెవెన్యూ అంశాలపై ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జాతీయ రహదారులు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల నిమిత్తం చేపట్టిన భూ సేకరణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవిన్యూ, సర్వే అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేసి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులలో పురోగతి కనబరచాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు.సమావేశంలో కాకినాడ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జె సీతారామారావు, ఇరిగేషన్ పెద్దాపురం డివిజన్ డీఈ రాంగోపాల్, ఆయా మండలాల తహసీల్దార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ విగ్రహం మార్చితే ఉద్యమం చేపడతాం

-అభివృద్ధి పేరుతో అంబేద్కర్ ను అవమానిస్తారా

-అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించే అవకాశం లేకుండా చేస్తారా

-దళిత సంఘాలు, ప్రజాసంఘాల అభిప్రాయంయాలు తీసుకుని మార్పులు చేయాలి

-బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**



అభివృద్ధి పేరుతో గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించేలా పనులు చేపడితే సహించేది లేదని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు, గౌరవాధ్యక్షుడు కె.కె.సంజీవరావు,వైస్ చైర్మన్ ఎల్.వి.ప్రసాద్ నక్కా వెంకటరత్నం,కోన లాజర్ మాట్లాడారు. దళిత సంఘాలు ప్రజాసంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.30 ఏళ్ల క్రితం ఏపీ ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకులు తమ జీతాల నుంచి డబ్బు ఖర్చుపెట్టి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఎల్.వి.ప్రసాద్ చెప్పారు.ఇప్పుడు అభివృద్ధి పేరుతో విగ్రహాన్ని మార్చినా,ప్రజలు నివాళులర్పించడానికి అవకాశం లేకుండా చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.అక్కడ పాత పార్లమెంటు భవనం నమూనాలో నిర్మాణం చేసి అంబేద్కర్ విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు.అలా చేస్తే అంబేద్కర్ జయంతి, వర్ధంతి,ఇతర సందర్భాల్లో క్రేన్ తో పూల మాలలు వేయాలా అని నిలదీశారు.అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని,కానీ చేసే పనిలో స్పష్టత లేకపోవడమే తమకు నచ్చడం లేదన్నారు.కె.కె.సంజీవరావు మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు ముందుకు రావాలని,అక్కడ ఏం చేస్తున్నారో తమకు వివరించి అప్పుడు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.సానబోయిన రామారావు మాట్లాడుతూ అవగాహన లేని నాయకులు, అధికారులు రాజమండ్రిలో ఉండడం వల్ల ఇలాంటి సమస్యలు ఏర్పడుతున్నాయని విమర్శించారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వసతి గృహాలు ఉన్న ప్రాంతంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయడం, ఇప్పుడు ఎవరిఅభిప్రాయాలు, సూచనలు తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహం వద్ద మార్పులు చేయడం వారి అవగాహన లోపాన్ని తేట తెల్లం చేస్తున్నాయని మండిపడ్డారు.తమ అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద మార్పులు చేయాలని సానబోయిన రామారావు డిమాండ్ చేశారు.నక్కా వెంకటరత్నం,కోనలాజరు,నరేంద్ర నాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ జోలికి వచ్చి గతంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ క్షమాపణ చెప్పారని, ఇప్పుడు కమిషనర్ చేత క్షమాపణ చెప్పిస్తామని హెచ్చరించారు

# మల్లేపల్లిలో గడ్డి వాము దగ్ధం

**గండేపల్లి డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మల్లేపల్లి మండలంలోని బుధవారం రాత్రి పోతూరు విర్రా వెంకట అప్పలరాజుకు చెందిన గడ్డివాము దగ్ధం కావడంతో జగ్గంపేట ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు రెండు ఎకరాలకు చెందిన వరిగడ్డి కి నిప్పంటుకుని మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడంతో సకాలంలో వచ్చి మంటలను అదుపు చేశారు.సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం పశు గ్రాసం దొరకని సమయంలో ఈ విధంగా నిప్పంటుకుని ఉన్న గడ్డి కాస్త నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రదర్శనలో రావులపాలెం కళాకారులు



**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనకై ఈనెల 24వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన నృత్య ప్రదర్శనలో రావులపాలెంకు చెందిన 72 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. కూచిపూచి వైభవం పేరుతో జరిగిన ఈ ప్రదర్శనలో 4వేల మంది నృత్య కళాకారులు పాల్గొనగా వారిలో రావులపాలెం గ్రామానికి చెందిన శ్రీ విఘ్నేశ వైష్ణవి కూచిపూడి నాట్యాలయ విద్యార్థులు 72 మంది ఉన్నారని నాట్య గురువు శారద తెలిపారు. ఈ ప్రదర్శన గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిందన్నారు. మన సాంప్రదాయ కళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను పలువురు అభినందించారు.

# ఎన్నికల తర్వాత.. నా పాత జీవితంలోకి వెళ్తా..

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి ప్రజలకు జెసి కుటుంబ బానిసత్వం నుంచి స్వేచ్ఛను అందించేందుకై తాను ఫ్యాక్షన్ వీడి ప్రశాంత జీవితానికి అలవాటు పడ్డానని, అయితే తన వ్యక్తిత్వాన్ని హరించేలా కొందరు వ్యవహరిస్తున్నారని వారందరికీ ఎన్నికల తర్వాత నాలుగు నెలలపాటు తానేంటో చూపిస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దాదాపు 30 ఏళ్లపాటు ఫ్యాక్షన్‌కొనసాగానని మార్పు కోసం చేసిన ప్రయత్నంలో భాగంగా ఫ్యాక్షన్‌ని వీడాల్సి వచ్చిందని తన సహనాన్ని పరీక్షించాల్సి వస్తే తానేంటో చూపిస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం నగరంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రిలో తన ఆస్తులపైన, తన బంధువుల ఆస్తులను చూపించి తాను అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లుకరపత్రాలు వేశారన్నారు. ఎదుటి వారు దిగజారినప్పుడు ఉనికి కోల్పోయినప్పుడు తన చుట్టూ ఎవరూ లేనప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో కరపత్రాలు వేసే పరిస్థితికి దిగజారుతారన్నారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కరపత్రాలను వేసి నీచమైన సంస్కృతికి పాల్పడుతున్నానన్నారు. తాను తన కుమారులు వ్యాపారాలు చేసి సంపాదించిన వాటితో ఆస్తులు కొంటున్నామని స్పష్టం చేశారు. 1985లోనే తాము కమాండర్ జీపులోనే తిరిగామన్నారు. అప్పట్లో బైకులో జెసి ప్రభాకర్‌రెడ్డి తిరిగేవాడన్నారు. అప్పట్లోనే జెసి దివాకర్‌రెడ్డి ఎన్నికల కోసం తన అన్న జీపును కొనించి ఇచ్చి రూ.10వేలు ఎన్నికల ఖర్చుల కోసం అందించి అతని గెలుపుకోసం పని చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత తరం వారికి కాకుండా తనవయస్సు ఉన్నవారందరికీ వారి చరిత్ర ఏమిటో, నా చరిత్ర ఏమిటో తాడిపత్రిలో అందరికీ తెలుసన్నారు. తాడిపత్రిలో సుందరీకరణ పేరిట అనుమతులు పొందిన జెండాలను తొలగించే ప్రయత్నం చేసి వివాదాన్ని జెసి ప్రభాకర్‌రెడ్డి సృష్టిస్తున్నారని, అడ్డుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులను బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. జెండాలను తొలగించడం వల్ల తమ వర్గీయులు అడ్డుకుని ఏదైనా గొడవ చేస్తే దానిని చూపి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జెసి దివాకర్‌రెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్‌లో 23 గదులను బినామీల పేరిట నామమాత్రపు ధరకు పొంది వాటిని అధిక ధరలకు లీజుకు ఇచ్చి ఆ డబ్బుతో తన కుటుంబ జీవితాన్ని గడపుతున్నారని విమర్శించారు. వేల కోట్ల ఆస్తులు ఉన్నా ఇంతటి నీచ స్థాయిలో జీవనం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో మున్సిపల్ కాంప్లెక్స్ లో బకాయిలను కూడా రద్దు చేయించారని విమర్శించారు. తనపైన తన కుటుంబంపైన కొందరి చేత రెచ్చగొట్టేలా వీడియోలు సోషియల్ మీడియా ద్వారా యూటూబ్‌ల ద్వారా చేయిస్తున్నారని అలాంటి వారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేస్తున్న వారు మూల్యం చెల్లిస్తామని తమ ఓపికను పరీక్షిస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడు సానుభూతి తెచ్చే పరిస్థితులు రాకూడదని తాడిపత్రి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు గొడవలకు దూరంగా ఉంటున్నామన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డి శాసిస్తే.. భయపడే పరిస్థితుల్లో తాడిపత్రి ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. బానిసత్వం నుంచి స్వేచ్ఛను అందించాలన్న ప్రయత్నంలో భాగంగానే తాను ప్రశాంతత కోసం పని చేస్తున్నానన్నారు. తనపై ఇష్టాను సారంగా నోటి దూల చూపిస్తున్న వారికి 1985 నుంచి 2003 వరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎలా ఉండేవాడో అలాంటి రూపాన్ని ఎన్నికల తర్వాత చూపిస్తానని హెచ్చరించారు. పాత జీవితంలోకి వెళ్లకూడదనే తాను ఇంత కాలం శాంతంగా ఉన్నానని, ఎన్నికల తర్వాత కొంత కాలం పాటు పాత పెద్దారెడ్డి రూపం చూపిస్తానని వైసీపీ ప్రభుత్వం కాదు ఏ ప్రభుత్వం వచ్చినా తాను ఏంటో జెసి కుటుంబంతోపాటు వారి చుట్టూ ఉంటూ తమపై ఇష్టాను సారంగా మాట్లాడుతున్న వారికి చూపిస్తానని స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీకి కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

## బాల్యవివాహాలపై గళం విప్పనున్న అధికారిణి

**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కలెక్టర్ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దేశంలో వేళ్లూనుకుపోయిన సున్నితమైన సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకురానున్నారు. తరాలుగా తిష్ట వేసిన బాలికల, మహిళల సమస్యలు-పరిష్కారాలపై గురువారం పీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలలో వివరించనున్నారు. ఇలాంటి సమస్యలపై కలెక్టర్‌గా ఆమె చేస్తున్న పోరాటం.. వచ్చిన సత్ఫలితాలను ఆమె వివరించనున్నారు. ఇలాంటి సమస్యలు కర్నూలు జిల్లాకు మాత్రమే పరిమితం కాదని దేశవ్యాప్తంగా ఉన్నాయని... అలాంటి సమస్యల పరిష్కారంపై నీతి అయోగ్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు నడవాలని కర్నూలు కలెక్టర్ డా.గుమ్మళ్ల.సృజన వివరించమన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలకు ఆమె హాజరయ్యారు. వందల మంది కలెక్టర్‌లతో కలిసి ఆమె కార్యక్రమానికి హాజరు కాలేదు. రాష్ట్రం నుంచి ఒకరుగా... అంతకుమించి దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల నుంచి కేవలం ఐదు మంది కలెక్టర్లు సమావేశాలకు హాజరుకాగా అందులో జిల్లా కలెక్టర్‌గా హాజరు కావడం విశేషం, గర్వకారణం. ఎందరో అధికారులు బాల్య వివాహాలు మొదలు మహిళల పోషకాహారం, విద్యాభివృద్ధి సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. అయితే స్పష్టమైన లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికతో కర్నూలు కలెక్టర్ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ విషయాలపై నీతి అయోగ్ సమావేశంలో కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించనున్నారు. దేశంలోనికి చాలా అంశాలపై నీతి అయోగ్ సమావేశాల్లో చర్చించేందుకు ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఢిల్లీలో నీతి అయోగ్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. ఈ సమావేశాలలో కీలక అంశాలపై మాట్లాడేందుకు కేవలం ఐదు రాష్ట్రాల నుండి ఐదు మంది కలెక్టర్లు మాత్రమే ఎంపిక అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి ఐదుగురు కలెక్టర్లు సమావేశాలకు హాజరయ్యారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టం డాక్టర్.జి.సృజన సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలలో గురువారం రోజు డాక్టర్ సృజన ప్రధానమంత్రి ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల సహకారంతో బాల్యవివాహాల నియంత్రణకు జరుగుతున్న కృషి, బడి బయట పిల్లలు బడిలో చేర్పించడం, 10 నుండి 19 సంవత్సరాల బాలికలకు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు పాఠశాలల్లో విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం, అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషకాహారం అందించడం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మోడీకి వివరించనున్నారు, జిల్లాలో కలెక్టర్ చేపట్టిన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను తెలుసుకోవాలి

## వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

**తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలుసుకోవాలని వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌంద రాజన్ పేర్కొన్నారు. బుధవారం సికింద్రాబాద్ లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంభందించి సమగ్ర సమా చారం అందించే వీడియో వ్యాన్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళి సై సౌందరాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గృహిణులకు ఇబ్బంది పడకుండా ఉజ్వల యోజన ద్వార వంట గ్యాస్‌ను, ఆయుష్మాన్ భారత్ ద్వార ఉచితంగా వైద్య సదుపాయం కల్పించారని వెల్లడించారు. ఎలాంటి గ్యారెంటీ లేకుండా ముద్రలోన్, ఇన్సూరెన్స్ స్కీమ్‌లను తీసుకొచ్చారని వాటన్నింటిని అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని లబ్దిపొందాలని సూచిం చారు. 2025 సంత్సరంలోగా టీబీ ముక్త్ భారత్ కోసం ప్రధాని సంకల్పించారని గుర్తు చేశారు. పీఎం ఆవాస్ యోజన, ఆటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ, వడ్డిలేని రుణాలు, వ్యవ సాయ సంబందిత పథకాలపై ఆడియో విజువల్ వ్యాన్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ యాత్ర రాష్ట్రంలో జనవరి 25 వరకు కొనసాగుతుందన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు వందశాతం అందిజేయడమే సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటీరియల్‌ను ఆవిష్కరించి ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లను గవర్నర్ తమిళిసై సౌందరాజన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మేకల సారంగపాణి, నాయకులు బండ శివారెడ్డి,సుక్క గణేష్ ముది రాజ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళి సై సౌందరాజన్

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగులు

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉద్యోగులతో సౌమ్యంగా స్నేహంగా ఉంటుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కాలుష్యనియంత్రణ మండలి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలందరికి ఆరు గ్యారెంటీలు అందించి తీరుతాం అన్నారు. మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు నాలాల్లో చెత్త పడేయకుం డా ప్రజలలో చైతన్యం అవసరం అన్నారు.

# రాజకీయ పార్టీలో అలకలు,అసంతృప్తులు సాధారణ విషయం - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీలో అలకలు సాధారణ విషయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏ పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమన్నారు.తమ పార్టీలో ఒక్కరిద్దరు నాయకులు పార్టీ నిర్ణయాలపై తాత్కాలికంగా ఇబ్బంది పడినా అర్థం చేసుకుంటారన్నారు.ఎంఎల్‌సీ వంశీకృష్ణ జనసేనలో చేరడం ఆయన సంస్కారానికి,వివక్షకు సంబంధించిన వ్యవహారం అన్నారు.సీఎం జగన్‌గాని,పార్టీగాని ఎటువంటి అన్యాయం చేయలేదన్నారు.ఎవ్వరో ఎదో చెబుతారు,ప్రలోభపెడతారు,వాటిని నమ్మి బయటకు వెళ్తారు.అటువంటి నాయకుల గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే. పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారు. అని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించబోతున్నాం అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమని అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారు అని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించబోతున్నాం. అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. ఈ విగ్రహం విజయవాడకు విశ్వనగరంగా గుర్తింపును తీసుకుని వస్తోందన్నారు.



# వీఆర్ఓ గ్రేడ్2 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**సిసిఎల్ఏ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరి జి సాయిప్రసాద్, అడిషనల్ జాయింట్ సెక్రటరి ఇంతియాజ్‌లకు వినతి**

**విజయవాడ, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** విఆర్ఓ గ్రేడ్ 2 ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు కోరారు. బుధవారం ఆయన మంగళగిరిలోని సిసిఎల్ఏ అండ్ స్పెషల్ ఛీఫ్ సె క్రటరి జి సాయిప్రసాద్, అడిషనల్ జాయింట్ సెక్రటరి ఇంతియాజ్‌ను సంఘనేతలతోపాటు కలిసి ఈ మధ్యకాలంలో సర్వేసప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్ లో సుమారు 650 మంది పాస్ అయ్యారని, ఇంకా సర్వే ఎగ్జాంస్ పాస్‌కాని వారు, సర్వే ట్రైనింగ్‌కి వివిధ కారణాలతో హాజరు కానివారిని, అలాగే సిపిటి పరీక్ష పాస్ కాని వారికి, ప్రస్తుత ఎలక్షన్ షెడ్యూల్ వచ్చే అవకాశముండడంతో ఆ ఎగ్జాంస్ నిర్వహించే అవకాశం లేనందున మిగిలిన గ్రేడ్ 2 విఆర్ఓలందరికి ముందుగా ప్రొబిషన్ డిక్లేర్ చేసేలా ఆదేశాలివ్వాలని ఈ మేరకు వినతి చేశారు. 13 జివో ప్రకారం సిపిటి, సర్వే పరీక్ష తప్పకుండా పాసవ్వాలని ఉన్న నిబంధన మేరకు పాస్‌కావడానికి ఒక సంవత్సరం గడువివ్వాలని కోరారు. దీనిపై ఆ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.



# ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటి వద్ద అంగన్వాడీల నిరసన

**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గత 15 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు 16వ రోజు బుధవారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇంటిని పరామర్శించారు. నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాలకు చెందిన వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీగా రావులపాలెం మండలం గోపాలపురంలోని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగృహం వద్దకు చేరుకుని ముట్టడించారు.ఇంటి వద్ద బైఠాయించి తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమ యూనియన్ నాయకులను నాలుగు సార్లు చర్చలకు పిలిచిన రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ల విషయంలో ఒకే మాట మీద ఉండటం వల్లే చర్చలు విఫలం అవుతున్నాయన్నారు. ఇప ్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తమ సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

పోలీసులకు, అంగన్వాడీల మధ్య వాగ్వాదం...

ఈ సమయంలో సిబ్బందితో అక్కడికి చేరుకున్న రావులపాలెం ఎస్సై ఎం.వెంకటరమణ అంగన్వాడీ కార్యకర్తల నాయకులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద కాకుండా ఎదురుగా ఏర్పాటు చేసిన టెంటులో ఆందోళన చేయాలని సూచించారు. అయితే దానికి వారు నిరాకరించారు. ఎండలో ఎమ్మెల్యే ఇంటి వద్దనే ఆందోళన చేస్తామని తమ సమస్యలు, ఉద్యమ తీవ్రత ప్రభుత్వానికి తెలియాలని అన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను - గిద్దలూరు వైఎస్సార్సీ ఎమ్మెల్యే

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** మూడు దశాబ్దాల కాలంగా ప్రకాశం జిల్లాకు మాగుంట కుటుంబం చేసిందేమి లేదని, ఓట్లు దండుకోవడం తప్ప ప్రజలకు వనకూరిందేమి లేదని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని, 24 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ అభ్యర్థిని బరిలో దించిన శాయశక్తుల విజయానికి కృషి చేస్తానన్నారు. అనారోగ్య కారణాల వలన ఎన్నికకు దూరం కావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి గిద్దలూరు ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందన్నారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడంతో తామంతా ఆనాడు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగామని అన్నారు. రాష్ట్ర విభజన పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైసీపీ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్చుకుని వారికి మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకించి ఆనాటి పరిస్థితుల్లో టీడీపీని వీడాల్సి వచ్చిందన్నారు. 2018 డిసెంబర్‌లో వైఎస్సార్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో 2019లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తరువాత 81500మెజార్టీతో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నానని అన్నారు. తాను గత దశాబ్దన్నర కాలం రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. కొంత మంది కావాలనే ఉద్దేశంతో ఒక సామాజిక వర్గానికి తాను వ్యతిరేకం అని, ఆ విధంగా ముద్ర వేసే ప్రయత్నం చేసి వ్యక్తిగతంగా నన్ను, నా కుటుంబాన్ని మానసిక వేదింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరి దగ్గర నుండి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఒక పైసా కూడా తీసుకోకుండా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించానని అన్నారు. నియోజకవర్గంలో తనపై జరుగుతున్న దుష్ప్రచారం గురించి జిల్లాలోని పార్టీ పెద్దలకు అనేక పర్యాయాలు తెలియజేసినప్పటికి స్పందన కరువైందన్నారు. తాను ఎన్నికల్లో పోటీ చేయనప్పటికి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నడుస్తానని, ఆ పార్టీలోనే కొనసాగి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బరిలో దించే అభ్యర్థి విజయానికి ఒక కార్యకర్తలా పనిచేస్తానని స్పష్టం చేశారు.



దేవదాయశాఖమంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు,

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో ప్రముఖులు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్27,ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను బుదువారం ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖమంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు,దేవదాయశాఖ మీసనర్ ఎస్.సత్యనారయణ ఇరువురు ప్రముఖులు వారు శ్రీశైల మల్లన్న దర ్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఈఓ పెద్దిరాజు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో ఇరువురు ప్రముఖులకు వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి మంత్రి కొట్టు సత్యనారయణ దంపతులకు,కమీషనర్ సత్యనారయణకు వారికి శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఓ భహుకరించారు.

# రాష్ట్రంలోని మూడు వాటర్‌వేస్ ద్వారా 8మిలియన్ టన్నుల ఎగుమతులు : దిలీప్‌కుమార్

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో ఉన్న మూడు జాతీయ జలరవాణా మార్గాల ద్వారా ఏటా 8మిలియన్ టన్నుల సరుకు ఎగుమతి అవుతుందని ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీబోర్డు ఛైర్మన్ దిలీప్‌కుమార్ దంతలూరి తెలిపారు. రాష్ట్రంలో జలరవాణా, కార్గోరవాణాకు సంబందించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్(ఎస్‌ఓపి) తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తుందని ఇందుకోసం స్టేక్‌హోల్డర్స్ అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో జలరవాణా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై స్టేక్‌హోల్డర్స్‌తో బుధవారం ఉదయం విజయవాడలోని ఓహోటల్ ఆయన సవేశమయ్యారు. అనంతరం దిలీప్‌కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ మన దేశంలో ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మన రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో జలరవాణా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశానికి 150మంది స్టేక్‌హోల్డర్స్ హాజరయ్యారని వీరంతా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధిలో బాగస్వాములు కావాలని కోరారు. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ సిఈఓ ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌కు సంబందించి సర్వే చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వం వెజర్‌యాక్ట్‌ను సవరణ చేసిందని వివరించారు. వెజర్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఛానల్‌సర్వే అన్నింటినీ కలిపి ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నుండి హరిశ్చంద్రపురం లింగాయపాలెం మార్గాల్లో కార్గోరవాణా సంబందించిన సర్వే జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గోదావరినదిలో సీతానగరం నుండి తాటిపూడి వరకు మరో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముక్త్యాల నుండి మచిలీపట్నం వరకు, ముక్త్యాల నుండి కాకినాడపోర్టుకు జలరవాణా అనుసంధానంపై సర్వే జరుగుతుందన్నారు. పెన్నా నదిలో గండికోట నుండి కృష్ణపట్నం పోర్టుకు క్రూజ్‌వెజర్ రవాణాకు సర్వేజరుగుతుందన్నారు. కృష్ణాజిల్లాలోని 8ప్రముఖ ఆలయాల టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## 2024 వివిధంశాలపై దరఖాస్తుల నమోదుకు తుది గడువు జనవరి12

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా సమగ్రసవరణ -2024 కార్యక్రమంలోఓ భాగంగా వచ్చిన ఫిర్యాదులు, నమోదులు, అభ్యంతరాల దరఖాస్తుల పరిష్కారం గడువును కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) పొడిగించింది.తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిన్నటితో ముగిసింది. ఓటు నమోదు తొలిగింపులు,సవరణల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడంతోను,వాటి పరిష్కారానికి సమయం చాలకపోవడంతో వివిధ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు(సీఈవో) విజ్ఞప్తి మేరకు ఈసీఐ తుది గడువును జనవరి12 వరకు పొడిగించింది. ఆంధ్రప్రదేశ్, బిహార్,హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, కేరళ,మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, ఉత్తరాఖండ, ఉత్తరాఖండ్ ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీలకు ఇది వర్తి ంచనుంది.దాంతో జనవరి5 ప్రచురించాల్సిన తుది జాబితాను 22న విడుదల చేస్తామని పేర్కొంది.ఈ మేరకు ఆయా రాష్ట్రాల సీఈవోలకు లేఖలు పంపించింది.ఇదే క్రమంలో రాష్ట్రంలో ఓటర్ల చేర్పులు,మార్పుల అంశాల్లో అవకతవకలపై ఎన్నికల కమిషన్ విచారణను నిర్వహించింది. ఓటర్ల జాబితాలకు సంబంధించిన అవినీతిపై అధికార వైకాంగ్రెస్ తెలుగుదేశం జనసేనలు కమిషన్‌కు ఫిర్యాదు చేసాయి.

# సాధించాలన్న తపనతో పోరాడితే ..

2023 స్త్రీ శక్తి

వైఫల్యం వేదనకు గురిచేస్తుంది. నిస్సహాయత.. కుంగుబాటును కలిగిస్తుంది. అలాగని వాటికి తలొంచితే.. అక్కడే ఆగిపోతాం. అదే కసితో, సాధించాలన్న తపనతో పోరాడితే వీళ్లలా విజేతలవుతారు. అలా తమ తలరాతను మార్చుకొని ఈ ఏడాది స్ఫూర్తిగా నిలిచిన వారిలో కొందరు వీళ్లు !

**రాయలేకపోయినా.. ర్యాంకు ...**

గతం మర్చిపోయింది. తనెవరో, తనవాళ్లెవరో తెలియదు. అలాంటి షెరిన్ సహానా.. ఈ ఏడాది కష్టమైన పరీక్షల్లో


షెరిన్

ఒకటిగా భావించే సివిల్స్‌లో ర్యాంకు సాధించింది. కేరళలోని వాయనాడ్ షెరిన్‌ది. ఆనందంగా సాగిపోతున్న తన జీవితంలోకి తండ్రి మరణంతో విషాదం మొదలైంది. దాన్ని జీర్ణించుకోలేక కుంగిపోయింది. అలాంటి తనను ఓ ప్రమాదం చావు అంచుల వరకూ తీసుకెళ్లింది. ఎలాగోలా బతికినా మంచానికే పరిమితం అయ్యింది. అప్పుడే అక్షరాలతో సహా అన్నీ మర్చిపోయింది. చికిత్స తర్వాత కోలుకున్నా నడుము కింది భాగం, చేతులు పనిచేయలేదు. అయినా తిరిగి చదువు మొదలుపెట్టింది. సివిల్స్ కలను నెరవేర్చుకోవాలి అనుకుంటే నీకది అసాధ్యం అన్నారంతా. తను మాత్రం సంకల్పం ఉంటే చాలనుకుంది. పేపరు మీద పెన్ను పెట్టడానికీ వేళ్లు సహకరించవు. అందుకని స్క్రైబ్ సాయం తీసుకుని పరీక్షలు రాసింది. అలా చదివే. 'నెట్‌'కి అర్హత సాధించి జూనియర్ రిసెర్చ్ ఫెలో సాధించింది. పొలికల్ సైన్స్‌లో పిహెచ్‌డినీ చేస్తోంది. అమ్మకు భారమవొద్దనుకున్న తను సివిల్స్‌కి ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తీసుకొంది. పట్టుదలగా చదవి 913వ ర్యాంకు సాధించింది. 'ప్రాణం ఉంది, అంతకుమించి ఆత్మవిశ్వాసముంది. చాలు.. ఏదైనా సాధించొ'చ్చంటుందీమె.

**గురిచూసి కొట్టింది! ....**'నువ్వే మాకు ఆదర్శం'.. ప్రధాని మోదీ, ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సహా ఎంతోమంది ప్రముఖుల నుంచి ఈ కితాబు అందుకుంది శీతల్ దేవి. ఎంతో ఏకాగ్రత, తీక్షణత అవసరమైన అర్చరీలో సత్తా చాటింది తను. అదీ రెండు చేతుల్లేకుండా! జమ్ముకశ్మీర్‌కు చెందిన శీతల్‌కి ఓ అనారోగ్య సమస్య కారణంగా చేతుల్లేవు. పేద కుటుంబం. అయితేనేం లేనివాటి గురించి ఆలోచించి బాధపడలేదామె. కాళ్లతోనే పనులు చేయడం నేర్చుకుంది. వేగంగా కొండలెక్కుతూ కాళ్లని బలంగా బాధపడలేదామె. కాళ్లతోనే పనులు చేయడం నేర్చుకుంది. వేగంగా కొండలెక్కుతూ కాళ్లని బలంగా మలుచుకుంది. ఓ క్రీడా ఈవెంట్‌లో ఆ చురుకుదనం చూసే


శీతల్ దేవి.

భారతసేన్యం ఆమెను ఆటలవైపు ప్రోత్సహించింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న శీతల్ రోజు 20 కి.మీలు ప్రయాణించి మరీ ఆర్చరీలో రాటుదేరింది. కాలితో బాణం పట్టుకొని నోటితో నారిని లాగి లక్ష్యానికి గురిపెట్టడంపై పట్టుసాధించింది. పారా ఆర్చరీ చాంఫియన్ షిప్‌లో రజతంతో రెండు చేతులూ లేని తొలి ఆర్చర్‌గా రికార్డుకెక్కింది. పారా ఆసియన్ క్రీడల్లో రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించి తన పేరును ప్రపంచానికి పరియం చేసింది.

**అయితేనేం.. సాధించింది..** బాగా చదువుకుంటేనే జీవితంలో స్థిరపడతావు అన్న


రాధిక

తల్లిదండ్రుల మాటలు విని తరగతిలో ఎప్పుడూ టాప్‌లో నిలిచేది రాధికా గుప్తా. వీళ్లది ఉత్తర్‌ప్రదేశ్. ఏదో సమస్య కారణంగా ఆమె మెడ, కళ్లు వంకరగా ఉంటాయి. తన రూపుని చూసి ఎవరూ దగ్గరికే రానిచ్చేవారు కాదు. నాన్న ఉద్యోగరిత్యావివిధ దేశాల్లో తిరగాల్సొచ్చింది. దీంతో స్నేహితులూ ఉండేవారు కాదు. పైగా తరగతిలో తన రూపునీ, యాసనీ చూసి మీ అమ్మ అందంగా ఉంది. నువ్వెందుకిలా ఉన్నావంటూ వెక్కిరించేవారు. ఇవన్నీ భరించినా తన వైకల్యాన్ని చూసి ఉద్యోగానికీ తిరస్కరించారు. అది సహించలేకపోయింది. ఏడు తిరస్కరణ లొచ్చేసరికి తట్టుకోలేక ఆత్మహత్యకు ప్రయత్నించింది. కౌన్సెలింగ్‌తర్వాత తిరిగి కోలుకున్న తను ఉద్యోగం సాధించి రాణించడమే కాదు. ఓ సంస్థనీ ప్రారంభించింది. తర్వాత ఎడెల్‌వైస్ మ్యూచువల్ ఫండ్స్‌కి సిఇఓ అయ్యే స్థాయికి ఎదిగింది. పిన్న వయస్సు సిఇఓగా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు. తన వంకర మెడనే చూపిస్తూ ఇతరుల్లో ఆత్మవిశ్వాసం నింపుతోన్న రాధిక షార్క్‌ట్యాంక్‌లోకి అడుగుపెటి ంది. పెట్టుబడులు పెడుతూ చిన్ని స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోంది.

**మురికి వాడల నుంచి ...** ఫ్యాషన్ మేగజీన్ కవర్ల మీద మెరవడం అంత తేలికేం కాదు. ప్రతిభతోపాటు కెమెరా ముందు నిలిచే ధైర్యం కూడా కావాలి. వాటిని ప్రదర్శించి వోగ్, కాస్మొపాలిటన్ వంటి ప్రముఖ ఫ్యాషన్ మేగజీన్ల దృష్టిని ఆకర్షించింది మలీషా కర్వా. ముంబయిలోని అతిపెద్ద మురికివాడలో ఆమె నివాసం. నాన్నది అంతంత మాత్రం సంపాదన. ఇంట్లో అరకొర వసంతులు. రెండేళ్ల క్రితం ఓ మ్యూజిక్ ఆల్బమ్ కోసం దేశానికి వచ్చిన ఓ విదేశీయుడి కంట పడిందీమె. తన చలాకీతనం నచ్చిన అతను ఆమెపై తీసిన వీడియో వైరల్ అయ్యింది. అలా పార్ట్‌టైమ్ మోడల్‌గా మారిన మలీషా ఓ వైపు చదువుతూనే కుటుంబానికి ఆసరాగా మారింది. స్లమ్ ప్రిన్సెస్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనవల్లే వాళ్లింటికి కరెంటు, నీటి సరఫరా వంటివి వచ్చాయి.


మలీషా

మురికివాడల నుంచి వచ్చావు అన్నా బాధపడదు తను. పైగా ఇది నా ఇల్లు దీనిలో నామోషీ ఏముందంటూ ఇన్‌ఫ్లుయెన్సర్‌గానూ మారి 3.5 లక్షల మంది ఫాలోయర్లను సంపాదించుకుంది. సూపర్ మోడల్ అవ్వడం తన కల. ❑

# 12వ పాశురం



కనైత్తిళం కత్తెరుమై కన్ఱుక్కిరంగి
నినైత్తు ములైవళియే నిన్ఱుపాల్ శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నచ్చెల్వన్ తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవయ్
తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ ఈదెన్న పేరుఱక్కమ్

## తిరుప్పావై

అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్॥

12వపాట

పాలపొంగులకన్న జ్ఞానసంపద ఉన్న
అన్నాచెల్లెలివమ్మ అరుదెంచవమ్మ
పదితలల రాక్షసుని పరిమార్చినట్టి
పరమపురుషుని కథలు పాడుచున్నాము
గోపికల గుంపొచ్చి నీగుమ్మమున నిల్చి
పిలుచుచున్నారు మంచులో తలలు తడిసి
అన్ని ఇండ్లవారు, అడ్డగించినవారు
వచ్చి చేరిరి మన వ్రతము తెలిసి
మాటలాడవు ఇదియేమి మాయనిద్ర.

**భావం:** గేదెలు పాలు పితుకువాడు లేకపోవుటచేత లేగదూడలను తల చుకొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకుని, పొదుగుల నుండి పాలు కార్చుట చేత , ఇల్లంతా బురద అయినది. అటువంటి గేదెలు సంపద యున్న ఓ గోపకుడిని చెల్లెలు ఈరోజు గోపిక. "పై నుంచి మంచుకురుస్తున్నది. మీ ఇంటి ద్వారము పట్టుకొని నిలబడియున్నాము. దక్షణమునన్ను లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడగు శ్రీరాముని గానము చేయుచున్నాము. ఇకనైనా మాట్లాడవా? ఏమి ఈ గాఢనిద్ర? ఇకనైనా లేవవా? ఇదంతా ఊరువారు చూస్తున్నారు"అనుచు వెలుపలి గోపికలు లోపల ఉన్న ఈ గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** అష్టాక్షరీ మంత్రము చదివిన ఫలితం లభిస్తుంది.

# బ్యాగులో బ్యాక్టీరియా చేరకూడదంటే !

ఇంటి నుంచి బయటకు అడుగు పెడితే చాలు.. వెంట హ్యాండ్ బ్యాగ్ ఉండాల్సిందే. అత్యవసర మందుల నుంచి మేకప్ కిట్ వరకూ అన్నీ ఇందులోనే! ఎప్పటికప్పుడు దీన్ని శుభ్రం చేయకపోతే బ్యాక్టీరియాకు ఆవాసంగా మారిపోతుంది. అలాకాకూడదంటే ఈ ఇంటి చిట్కాలు పాటించి చూడండి.



- నిత్యం మన వెంట తీసుకెళ్లే బ్యాగు దుమ్మూధూళీ, కాలుష్యం ప్రభావానికి గురవుతుంది. వాటి మూలంగా ఇది పాడవకుండా ఉండాలంటే.. గోరువెచ్చని నీళ్లల్లో కాస్త వెనిగర్ కలపండి. ఆ మిశ్రమంలో మైక్రోఫైబర్ వస్త్రాన్ని ముంచి బ్యాగుని తుడవాలి. తర్వాత కాసేపు గాలికి ఆరనిస్తే సరి.
- బ్యాగు లోపల వస్త్రంపై మురికి చేరిందా? గోరువెచ్చని నీళ్లల్లో రెండు చుక్కలు గాఢత తక్కువ ఉండే సుబ్బుద్రవాన్ని కలిపి స్పాంజితో తుడవండి. ఇలా రెండు మూడు సార్లు చేస్తుంటే క్రమంగా మురికి వదులుతుంది. ఆపై తడిలేకుండా ఆరనిచ్చి వాడుకోండి.
- కొన్నిసార్లు లంచ్‌బాక్స్‌లోని పదార్థాలు పడి మరకలు అవుతుంటాయి. ఇలాంటి వాటిని టాల్కమ్ ఫౌడర్‌తో వదిలించొచ్చు. ఆపై బేకింగ్ సోడా చల్లి క్రిములు చేరకుండా అడ్డుకోవచ్చు.
- ఖరీదైన లెదర్ బ్యాగులను శుభ్రం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తాం. అయితే, అది పాడవకుండా నిమ్మరసంలో కాస్త టార్టార్ క్రీంని కలిపి మరకలు పడిన చోట సున్నితంగా రుద్ది ఓ ఇరవై నిమిషాలు అలానే వదిలేయాలి. ఆపై మెత్తని పొడివస్త్రంతో తుడిస్తే చాలు శుభ్రపడుతుంది. ❑

# స్వీట్‌గార్న్, తోటకూర గారెలు



కావల్సినవి : ... లేత స్వీట్ కార్న్ గింజలు, లేత తోటకూర ఆకులు– రెండున్నర కప్పుల చొప్పున (శుభ్రం చేసి పెట్టుకోవాలి) అల్లం– కొద్దిగా, వెల్లుల్లి రెమ్మలు– 7, ఉప్పు– తగినంత, జీలకర్ర– ఒక టీ స్పూన్, సోంపు – అర టీస్పూన్ , ఉల్లిపాయ ముక్కలు – అరకప్పు (చిన్నగా కత్తిరించుకోవాలి), బియ్యప్పిండి–పావు కప్పు, పచ్చిమిర్చి–4 (చిన్నగా తరగాలి), నూనె–సరిపడా.

**తయారీ విధానమిలా :** ముందుగా మిక్సీలో స్వీట్ కార్న్, వెల్లుల్లి రెమ్మలు, అల్లం, తోటకూర ఆకులు ఒక బౌల్లోకి తీసుకుని.. జీలకర్ర, సోంపు, బియ్యంప్పిండి, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర ఇచ ముక్కలు, ఉప్పు వేసుకుని బాగా కలుపుకోవాలి. మిశ్రమం మరీ జారుగా అరితే బియ్యప్పిండి పెంచుకోవచ్చు. వీటిని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# చికిత్సతో ఉద్వేగాలు తగ్గుతాయి

వ్యధ


డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయిని ఒక వివాహితుడు వశంచేసుకున్నాడు. మందు పెట్టాడో లేక మాయచేశాడో తెలియడంలేదు. అతను ఏది చెపితే అది, ఎలా చెపితే అలా చేస్తున్నది. భార్యా, బిడ్డ ఉన్న అతని మాయలో పడి మానసిక రోగిగా మారింది. అతను తన భార్యకంటే తననే ఎక్కువ ప్రేమిస్తున్నాడన్న భ్రమలో ఉంది. త్వరలో భార్యకు విడాకులు ఇచ్చి తనను పెళ్ళి చేసుకుంటాడని నమ్ముతున్నది. అతని సాంగత్యం కోసం పరితపిస్తున్నది. దిగులు, వ్యధ, ఆత్మహత్య భావాలతో బాధపడుతోంది. డిప్రెషన్ తగ్గడానికి డాక్టరు ఇచ్చిన మందులు కూడా మానేసింది. సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ తీసుకుందామంటే రానంటోంది. మందులు వాడితే అతన్ని మరచిపోతానని, సైకాలజిస్టు మనసు మార్చేస్తారని వితండవాదం చేస్తోంది. రోజు అతనే లోకంగా ఫోన్‌లో మాట్లాడుతూ, ఛాటింగ్ చేస్తూ గడిపేస్తోంది. ఆమెను మార్చలేక, ఆమెతో వేగలేక నేను డిప్రెషన్‌కు గురవుతున్నాను. ఆత్మహత్య చేసుకోవాలని అనిపిస్తోంది. అయితే తండ్రికూడ లేని నా బిడ్డ ఏమైపోతుందో అన్న భయం నన్ను బ్రతికిస్తోంది. నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. పదవతరగతివరకు చదువుకున్నాను. మా తల్లితండ్రులకు నేను, మా అక్క ఇద్దరం కూతుర్లం. మా నాన్న ఉన్నంతలో మా అక్కకు మంచి సంబంధం చూసి పెళ్ళి చేశారు. నాకు పెళ్ళి చేయడానికి ఇబ్బందులు పడటం చూసి నేనే ఒక వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అతను మా కులం కాకపోయినా, పరిస్థితుల వల్ల మా తల్లిదండ్రులు సమ్మతించారు. అయితే నేను పెళ్ళి చేసుకున్న వ్యక్తికి అప్పటికే మరొక వివాహితతో సంబంధం ఉంది. నాకు ఏడాది తరువాత పాపపుట్టింది. తరువాత కొన్నాళ్ళకు ఆయన వ్యవహారం తెలిసింది. నన్ను ఎందుకు మోసం చేశావని నిలదీశాను. తప్పుయిపోయిందని, క్షమించమని ప్రాధేయపడ్డారు. ఆమెను మరచిపోయే ప్రయత్నం చేశారు. అయితే ఆమె కూడ వెంటబడి వేధించడంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. అప్పటినుంచి నేను అక్కడ ఇక్కడ పని చేసి ఉన్న ఒక్క కూతురిని అపురూపంగా పెంచాను. శక్తికి మించి మంచి స్కూళ్ళు, పేరున్న కాలేజీలో చదివించాను. బిటెక్ చదివిన నా కూతురిని చూసి గర్వంగా ఫీలయ్యాను. అయితే ఆమె ఉద్యోగ ప్రయత్నం చేస్తూ, వివాహితుని వలలో పడటం చూసి తలొంచుకుంటున్నాను. పెళ్లయిన వ్యక్తి పైగా ఒక బిడ్డకు తండ్రి కూడా అయిన మగాడిపై మోజు ఎందుకంటే వినడంలేదు. పైగా తమది పవిత్రమైన ప్రేమ అంటోంది. నెలక్రితం బ్లేడుతో చేతి మణికట్టు వద్దకోసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసింది. దీనితో సైకియాట్రిస్టువద్దకు తీసుకెళ్ళను. ఆయన డిప్రెషన్, ఉద్వేగ లోపాలు తగ్గడానికి మందులు ఇచ్చారు. వారం రోజులు మందులు వాడిన తరువాత నిలిపివేసింది. మందులు వాడితే మనసు మారిపోతుందని ఆమె ప్రియుడు చెప్పడం వల్ల మానేసింది. నాకు విసుగువచ్చి అయితే అతని ఇంటికి వెళ్ళి పొమ్మన్నాను. ఇప్పుడే వెళితే అతని భార్య కేసుపెట్టే ప్రమాదం ఉందని, నెమ్మదిగా ఆమెను వదిలించుకున్న తరువాత వెళతానంటోంది. ఈ నేపథ్యంలో ఆమె మనసు మార్చే మార్గం ఉంటే చెప్పండి.

**- ఒక సోదరి, నెల్లూరు.**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిది ప్రేమకాదు. ఆమె వ్యామోహానికి ప్రేమ ముసుగు కప్పింది. ఇంకొక అడుగు ముందుకువేసి చెప్పాలంటే ఆమెలో శృంగార తపన స్పష్టంగా కనిపిస్తున్నది. మనుషుల్లో కోర్కెలు లేకపోతే సృష్టి ఉండదు. ప్రతి వ్యక్తిలోను కోర్కె, ఆకర్షణ, ఆశ ఉంటాయి. అయితే వాటిని నియంత్రణలో ఉంచుకుని జీవితాన్ని సానుకూలం చేసుకుంటారు. కొందరిలో కోర్కెలు లేదా ఉద్వేగాలు చాలా అధికంగా ఉంటాయి. దీనితో వారు వివేకం కోల్పోయి ప్రవర్తిస్తుంటారు. విపరీత ధోరణి ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి లోపాలను రుగ్మతలు (డిజార్డర్) గా భావించవలసి వుంటుంది. మీ అమ్మాయి ప్రవర్తన, వ్యవహారం, మాటతీరు చూస్తే ఆమెలో శృంగార పరమైన రుగ్మత ఉండే అవకాశం ఉంది. ఒక్కోసారి కాండక్ట్ డిజార్డర్, ప్రవర్తనా లోపాల వల్ల ఇలాంటి విపరీత ధోరణి ప్రదర్శిస్తుంటారు. కాబట్టి మీ అమ్మాయికి బలవంతంగా అయినా సైకియాట్రిస్టు చికిత్స కొనసాగించండి. కొద్ది రోజులు మందులు వాడిన తరువాత ఉద్వేగాలు తగ్గి ఆలోచనల్లో మార్పు వస్తుంది. ఆ దశలో కౌన్సెలింగ్ చేయించడం మంచిది. చికిత్స కౌన్సెలింగ్ చేయించడంవల్ల ఆమెలో వివేకం పెరిగి ప్రవర్తనలో మార్పు వస్తుంది. వీలైతే మధ్యవర్తుల ద్వారా మీ అమ్మాయి ప్రియుడు, అతని భార్య, ఇద్దరి తల్లితండ్రులకు కూడా విషయం తెలపండి. దీనితో అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరిగితే అతని దృక్పధంలో కూడ మార్పు వస్తుంది. అతను భార్యా బిడ్డను వదులుకునే సాహసం చేయడు. భార్యకాదంటే కేసులు పెడితే అతను చాల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. దీంతో అతనిలో కూడా మార్పు వస్తుంది. మీ అమ్మాయికి ప్రేరణ కల్పించడం మానేస్తారు. ❑

# దాల్చిన చెక్కతో అందంగా..

సౌందర్య సంరక్షణలో భాగంగా ఇంట్లో లభించే వివిధ రకాల పదార్థాల్ని మనం వాడుతుంటాం. అయితే వంటింటి మసాలా దినుసుల్లో ఎక్కువగా ఉపయోగించే దాల్చిన చెక్క కూడా అందాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్, ఫైబర్, క్యాల్షియం, రిబో ఫ్లవ్రిన్, ఫాస్ఫరస్, ఐరన్, సోడియం, పొటాషియం, 'సి', 'ఎ' వంటి విటమిన్లు, సౌందర్యపరంగా చక్కని ప్రయోజనాలను అందిస్తాయి. ఈ క్రమంలో దాల్చినచెక్క ఉపయోగించి ఇంట్లోనే చేసుకోదగిన కొన్ని ఫేస్‌ప్యాక్స్ గురించి తెలుసుకుందాం...



**మొటిమలు తగ్గడానికి...** ముందుగా దాల్చినచెక్కని మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. ఇప్పుడు కొద్ది దాల్చినచెక్కపొడిని తీసుకుని అందులోసరిపడా నిమ్మరసం వేసి పేస్ట్‌లా కలుపుకోవాలి. మొటిమలు, నల్లమచ్చలు ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసుకోవాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మొటిమలు, నల్లమచ్చలు తగ్గుముఖం పడతాయి.

**తేనెతోనూ...** నిమ్మరసం ఉపయోగించడం ఇబ్బంది అనుకుంటే దానికి బదులు తేనెను కూడా ఉపయోగించచ్చు. చెంచా దాల్చినచెక్క పొడికి, మూడు చెంచాల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని పడుకునే ముందు మొటిమలు, మచ్చలు ఉన్న చోట అప్లై చేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచి ఉదయం లేవగానే శుభ్రం చేసుకోవాలి. లేదంటే రాత్రే అరగంట తర్వాత కడిగేసుకోవచ్చు. ఇలా వారానికిఓసారి చేయడం వల్ల మొటిమల సమస్య తగ్గుముఖం పడుతుంది.

**పొడి చర్మానికి....** దాల్చినచెక్కపొడి చర్మానికి మంచి స్క్రబ్‌లా పనిచేస్తుంది. పొడిచర్మంతో బాదపడే వారు దాల్చినచెక్క పొడికి బరకగా దంచిన గల్లుప్పు, బాదం నూనె, ఆలివ్ ఆయిల్, తేనె జత చేసి మెత్తని మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే పొడి చర్మం సమస్య తగ్గుముఖం పడుతుంది. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. ❑

# ముత్యాల ముగ్గు



21 చుక్కలు1 వచ్చేవరకు సరిచుక్క


జె. శివాని
హైద్రాబాద్




ఎం.వారతి
కలూరిపల్లి,

15 చుక్కలు 1 వరకు సరి చుక్కలు

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# సెంచూరియన్ హీరో రాహుల్!




**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలిటెస్ట్‌లో టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇన్నింగ్స్‌ను వెటరన్ ఆటగాళ్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌కూడాఈ ఇన్నింగ్స్‌కు ఫిదా అయ్యాడు. బౌలర్లకు పూర్తి అనుకూలంగా ఉన్న పిచ్‌పై రాహుల్ మంచి షాట్లతో అలరించాడని అన్నాడు. ఎక్స్‌వేదికగా ట్వీట్‌చేస్తూ లాఫ్టెడ్ డ్రైవ్‌లు, దూకుడైన ఫుల్‌షాట్లు, గోడకట్టినట్లున్న డిఫెన్స్ అద్భుతమైన స్థిరత్వం ఇలా రాహుల్ ఇన్నింగ్స్‌లో అన్నీ ఉన్నాయి. జట్టుకు అవసరమైన సమయంలో అసాధారణ ఆటతీరును చూపించాడని అన్నాడు. ఓపెనర్‌గా రాహుల్‌కు ఉన్న అనుభవం అమూల్యమైనదని టీమిండియా మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్ అన్నాడు. తొమ్మిదేళ్ల టెస్ట్ కెరీర్‌లో రెండోసారి మాత్రమే రాహుల్ తొలిమూడుస్థానాలుకాకుండా కింది పొజిషన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. ఈ అంశాన్ని బంగర్‌ప్రస్తావిస్తూ కొత్త బంతిని ఎదుర్కొనడంలో ఆతడికి ఆతడే సాటి అని అన్నాడు. ఆ అనుభవం అత్యంత అమూల్యమైనది 1-6 స్థానాల్లో ఎక్కడైనా రాహుల్ బానయటింగ్‌చేయగలడని అదే ఆతడిని వెల్‌రౌండెడ్ ఆటగాడిగా మార్చిందన్నాడు. తొలిటెస్ట్ రెండోరోజు ఆటలో భారత్ 245 పరుగులకు తొలి ఇన్నింగ్స్ ముగించింది. 92 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయినపుడు రాహుల్ బ్యాటింగ్‌కు దిగాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆతడు 137 బంతుల్లో 101 పరుగులుచేసాడు. వీటిలో 14ఫోర్లు, నాలుగు సిక్స్‌లున్నాయి. పదో వికెట్‌గా ఆతడు వెనుదిరిగాడు.

# సొంతగడ్డపై సెంచరీచేసిన డీన్ ఎల్గార్

## ఇన్నింగ్స్‌లో భారత్‌పై నాలుగు పరుగుల ఆధిక్యం



**సెంచూరియన్:** టీమిండియాతో తొలిటెస్టులో దక్షిణాఫ్రికా బ్యాటర్ డీన్ ఎల్గార్ సెంచరీతో చెలరేగాడు. కఠినమైన పిచ్‌పై వికెట్‌పడకుండా జాగ్రత్తపడుతూనే మంచి ఇన్నింగ్స్‌తో భారత బౌలర్లకు కొరకరానికొయ్యగా మారాడు. ఫేర్‌వెల్ సిరీస్‌లో 140 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుని తన కెరీర్‌లో మూడో అతి వేగవంతమైన సెంచరీ నమోదుచేసాడు. టీమిండియా ఇన్నింగ్స్ 245 పరుగులతో ముగిసిన తర్వాత బరిలోకి దిగిన సౌతాఫ్రికాను భారతపేసర్ మహ్మద్ సిరాజ్ ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్‌ను ఐదు పరుగులకే పెవిలియన్‌కు పంపించాడు. అయితే ఎల్గర్ ఆ సంతోషాన్ని మరీ ఎక్కువ సేపు నిలవనీయలేదు. యువప్లేయర్ టోనీ డీజోర్జితో కలిసి నిలకడగా ఆడుతూస్కోరు బోర్డును ముందుకు నడిపాడు. కానీ జస్‌ప్రీత్‌బుమ్రా దెబ్బకు టోనీ 28, కీగాన్ పీటర్సన్ రెండు పరుగులకు ఔటైట్ అయ్యారు. సౌతాఫ్రికా మరో రెండు వికెట్లు నష్టపోయింది. ఈనరకమంలోనే యువ బానయటర్ డేవిడ్ బెడింగ్హామ్‌తోచక్కగా ఆడాడు. స్కోరు పెంచుకుంటూ 42.1 ఓవర్‌వద్ద భారత పేసర్ శార్దూల్‌ఠాకూర్ బౌలింగ్‌లో ఫోర్‌బాది శతకం పూర్తిచేసాడు. టెస్టుల్లో ఎల్గార్‌కు ఇది 14వ శతకం. టీమిండియాతో సిరీస్ తర్వాత రిటైర్ అవుతున్న క్రమంలోసెంచరీ బాదడంతో ఈవెటరన్ ఓపెనర్ సంతోషానికి అవధుల్లేకుండాపోయాయి. ఎల్గర్ సెంచరీ సెలబ్రేషన్స్ చేసుకుంటున్న సమయంలో స్లిప్స్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న స్టార్ విరాట్‌కోహ్లీచప్పట్లతో ఆతడిని అభినందించాడు. తదనంతరం దక్షిణాఫ్రికా 61.3 ఓవర్లలో 249/4 స్కోరుతో నిలకడగా ఆడుతోంది. భారత్‌పై ప్రొటీస్‌జట్టు నాలుగుపరుగుల ఆధిక్యంలో నిలిచింది. పరుగులు మాత్రమే.



# చిన్నారి అభిమాని కోరికతీర్చిన కోహ్లీ

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడుతున్న మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ ఒకచిన్నారి అభిమాని కోరిక తీర్చాడు. ఆ బాలుడు విరాట్‌కోహ్లీ సంతకం కోసం స్టేడియంలోకి వచ్చాడు. అదికూడా ఆర్సీబీ జెర్సీ చేతపట్టుకుని వచ్చాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మార్క్ నికొలస్ ఆ కుర్రాడిని కోహ్లీ వద్దకు తీసుకొచ్చాడు. ఇది గమనించిన కోహ్లీ ఆకుర్రాడితో మాట్లాడాడు. ఆతడు తీసుకువచ్చిన ఆర్సీబీ జెర్సీపై సంతకం చేసి ఇచ్చాడు. తర్వాతయువఫ్యాన్‌మార్క్ నికొలస్‌తో కలిసి ఫోటోకు ఫోజిచ్చాడు. మ్యాచ్ సందర్భంగా కోహ్లీతోకలిసి బ్రిటన్ క్రికెటర్ నికొలస్‌కూడా ఎంజాయ్‌చేసాడు. మొత్తంగా 63.4 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి సౌతాఫ్రికా 253 పరుగులుచేసి భారత్‌పై ఎనిమిది పరుగులు ఆధిక్యంతో ఉంది.



# కివీస్‌పై చెలరేగుతున్న బంగ్లా టీమ్!

**మెల్‌బోర్న్:** బంగ్లాదేశ్ వరుస సంచలనాలతో దూసుకుపోతోంది. ఇటీవలే తొలి వన్డేవిక్టరీ సాధించిన జట్టు ఈరోజు తొలి టి20 గెలుపు సాధించింది. మెక్లిన్‌పార్క్ వేదికగాజరిగిన తొలి టి20లో ఐదు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. మూడు టి20ల సిరీస్‌ను 1-0తో ఘనంగా బోణీ కొట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 134 పరుగులుచేసింది. బంగ్లాబౌలర్ల ధాటికి ఒక్కపరుగుకే కివీస్ మూడు వికెట్లునష్టపోయింది. సీఫర్ట్, ఫిన్ అలెన్,గ్లెన్‌ఫిలిప్స్ వరుసగా పెవిలియన్‌కు చేరారు. ఆకాసేపటికే డారెల్ మిచెల్ 14 పరుగులుచేసి ఔట్ అయితే చాప్‌మన్ 19 పరుగులకే ఔట్ కావడంతో 50 పరుగులకే కివీస్ సగం వికెట్లు నష్టపోయింది. శాంట్నర్ 23, మిల్నే 16 పరుగులతో నీషమ్ 48 పరుగులతో స్కోరునడిపించాడు. బంగ్లా బౌలర్లలో షోరిఫుల్‌మూడు వికెట్లు మెహది హసన్ ముస్తాఫిజుర్‌లు చెరో రరెండు వికెట్లు తీసారు. తంజిమ్ హసన్, హోస్సేన్ చెరొక వికెట్‌తీసారు.బంగ్లాదేశ్ ఐదు వికెట్లు నష్టపోయి 18.4 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. ఓపెనర్ లిట్టన్‌దాస్ 42, చివరివరకూ క్రీజులో నిలిచి జట్టుకు విజయం తెచ్చాడు. కివీస్ బౌలర్లు వరుసగా వికెట్లుసాధిస్తూ ఒత్తిడి తెచ్చినా లిట్టన్ స్కోరు బోర్డుముందుకునడిపించాడు. బంగ్లా బ్యాటర్లలో సౌమ్య సర్కార్ 22, హ్రిదోయ్ 19, నజ్ముల్ 19 మెహదీహసన్ 19 రోనీ పదిపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో సౌథీ,మిల్నే,నీషమ్, బెన్, శాంట్నర్‌లు తలో వికెట్‌తీసారు.



# భర్త మంచి అబ్బాయి కావాలనుకుంటున్నా: స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** భారత మహిళా జట్టు స్టార్‌ప్లేయర్ స్మృతి మంధానక్రికెట్ లవర్స్‌కు చిరపరిచితమే. ఆటతోపాటు తన అందంతోనూ స్మృతి అభిమానులను సంపాదించుకుంది. స్టైలిష్ షాట్లతో పరుగుల వరద పారిస్తూ గత కొన్నేళ్లుగా టీమిండియా విజయాల్లో కీలకంగా నిలిచింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలపై టీమిండియా మహిళా జట్టు విజయాల్లోనూ మంధానపాత్ర కీలకం. అయితేకౌన్‌బనేగా కరోడ్‌పతికి స్మృతి తాజాగా వెళ్లింది. తాను క్రికెటర్‌గా రావడానికి కారణాలువివరిస్తూ తన కాబోయే భర్తకు ఉండాల్సిన క్వాలిటీస్,రైట్ హ్యాండర్ అయిన తాను లెఫ్ట్‌హ్యాండర్‌గా ఎలా మారిందన్న అంశాలను వివరించింది. వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌కూడా స్మృతితో కలిసి పాల్గొన్నాడు. తనభర్త మంచి అబ్బాయి కావాలని, కేరింగ్‌గా ఉండాలని,క్రికెట్ ఆసకినత ఉండాలని, ఈ రెండూ క్వాలిటీస్ పక్కాగా ఉండాలని చెప్పింది. నాపరిస్థితిని ఆటను అర్థంచేసుకునేవాడే నాకాబోయే భర్త అని వివరించింది. ముందు కాసేపు సిగ్గుపడటంతో పక్కనే ఉన్న ఇషాన్‌కిషన్ నవ్వు ఆపుకోలేకపోయాడు. అయినా తడబడకుండా స్మృతి సమాధానాలిచ్చింది. మానాన్న, సోదరుడు ఇద్దరూ క్రికెటర్లేనని, తన పిల్లలను క్రికెటర్లనుచేయాలని నాన్న ప్రోత్సాహంతోనే క్రికెటర్‌గా మారానని, అన్నతో కలిసి ప్రాక్టీస్‌కువెళ్లేదానినని, నెట్స్‌లో వెనుక నిలుచుని చూస్తూ బ్యాటింగ్ నేర్చుకున్నట్లు తెలిపింది.



# ఆపిల్‌కు షాకిచ్చిన జో బైడెన్

**వాషింగ్టన్, డిసెంబరు 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఈ కంపెనీకి చెందిన రెండు స్మార్ట్ వాచ్‌లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసేందుకు బైడెన్ సర్కారు నిరాకరించింది. దీంతో అమెరికా కాల మానం ప్రకారం మంగళవారం నుంచి ఆ వాచ్‌ల విక్రయాలపై నిషేధం అమల్లోకి వచ్చింది. అమెరికాలో 'న్యూఇయర్ హాలిడే' ఈ నిషేధం పడడంతో ఆపిల్ భారీగా నష్టపోయే అవకాశముం ది. ఆపిల్ ఇటీవల విడుదల చేసిన సిరీస్9, అల్ట్రా 2 వాచ్‌ల కు పేటెంట్‌సమస్య ఎదురైంది. వీటిల్లోని బ్లడ్‌ఆక్సిజన్ స్థాయి లను కొలిచే ఫీచర్ విషయంలో తమ పేటెంట్‌ను ఆపిల్ ఉల్లం ఘించిందంటూ 'మాసిమో కార్పొరేషన్', మరో కంపెనీ దావా వేశాయి. దీంతో ఈ రెండు మోడళ్లపై ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటిసి) అక్టోబరులో నిషేధం విధించింది. అయితే దీనిని పునఃసమీక్షించేందుకు 60 రోజుల గడువు విధించింది. ఈ నిషేధాన్ని తొలగించేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు వీటో అధికారం ఉంది. కానీ ఆపిల్ విషయంలో జోక్యం చేసుకునేందుకు వైట్ హౌస్ తాజాగా నిరాకరిం చింది. మరోవైపు ఈ వాచ్ మోడళ్లపై నిషేధం విధిస్తూ ఐటిసి తీసుకున్న నిర్ణయంలో యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కేథిరన్ తాయ్ ఎలాంటి మార్పులు చేయలేదని అధికారులు వెల్లడిం చారు. దీంతో వీటి విక్రయాల పై డిసెంబరు 26 నుంచి నిషేధ్నాలు అధికారికంగా అమ ల్లోకి వచ్చినట్లయింది.కాగా ఐటిసి ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికేఅమెరికాలో ఈ రెండు రకాల వాచ్‌ల విక్రయాలను ఆపిల్ నిలిపివేసింది. డిసెంబరు 21న ఆన్‌లైన్ స్టోర్, డిసెంబరు 24 నుంచి రిటైల్ స్టోర్లలో వీటిని తొలగించింది. క్రిస్మస్, న్యూఇయర్ హాలిడే సీజన్ కావడంతో ఈ నిషేధం ఆపిల్‌పై ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపనుంది. ఈ సీజన్‌లో కంపెనీ విక్రయాలు 300-400 మిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ నిషేధంపై యాపిల్ స్థానిక కోర్టులో ఎమర్జెన్సీ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పేటెంట్ వివాదంపై తాముచేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వచ్చేదాకా ఈ రెండు మోడళ్లను విక్రయిం చేందుకు అనుమతించాలని దానిలో కోరింది. నిషేధంపై స్టే ఇవ్వక పోతే తమకు భారీ నష్టం వాటిల్లు తుందని తెలిపింది. అయితే దీని పై కోర్టు ఇంకా ఎలాంటి ఆదే శాలివ్వలేదు. ఈ పరిణా మాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఆపిల్ షేర్లు స్వల్పంగా కుంగా యి.

# విప్రో ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్..




**ముంబై, డిసెంబరు 27:** యేడాది చివరికి వచ్చిన వేళ మళ్లీ ప్రపం చంపై తన పంజా విసిరింది. కొత్త వేరియంట్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న వేళ కేసుల పెరుగుదలతో పాటు మరణాలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రోజురోజుకూ కరోనా విజృంభణతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. అలాగే వ్యాపార సంస్థలు కూడా తమ ఉద్యోగుల భద్రత, ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టిసారిస్తున్నాయి. ఈ క్రమంలో దేశంలోని టాప్ ఐటి కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన ఉద్యోగులు వైరస్ బారిన పడకుండా చూసేం దుకు చర్యలు చేపడుతోంది. తాజాగా విప్రో తన ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధా నాన్ని అవలంభిస్తున్నట్లు స్పష్టం చేసింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా టెక్కీల భద్రత, ప్రతిభావంతుల వృత్తిపరమైన వృద్ధికి భరోసా ఇస్తూనే తన ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన కార్యా లయ విధానాన్ని అవలంభించాలని నిర్ణయిం చింది. దీనికి ముందు నవంబర్ నుంచి పూర్తిగా వ్యాక్సినేషన్ చేసుకున్న ఉద్యోగులను వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు రావాల్సిం దిగా కంపెనీ ఆదేశించిన విషయం విదితమే. అలాగే కంపెనీ స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియం జెఎన్1 కేసు లు విపరీతంగా పెరుగుతున్నాయి. డిసెంబరు 23న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం దేశంలో 752 కరోనా వైరస్ కేసులు ఒకే రోజు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితులను పరిశీలిస్తే డిసెంబరు 26న రెండు కరోనా మరణాలు హైదరాబాద్‌లో నమోదయ్యా యని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థి తుల్లో ఎలా ముందుకు వెళ్లాలనే మార్గదర్శకా లను ఇతర టెక్ దిగ్గజాలు వెల్లడించలేదు.

# అదానీ చేతికి మరో కంపెనీ

**ముంబై, డిసెంబరు 27:** అదానీ గ్రూప్ పవర్ రంగంలో వేగం గా విస్తరణను కొనసాగిస్తోం ది. ఈ క్రమంలోనే గౌతమ్ అదానీ మరో కంపెనీని విజయవంతంగా దక్కిం చుకున్నారు. వివరాల్లోకి వెళితే, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ తాజాగా హల్వాద్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 100శాతం వాటాను కొనుగోలు చేసేందుకు మార్గం సుగమంఅయ్యింది. ఈ రెండు సంస్థ ల మధ్య కొనుగోలు ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యా యి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ కంపెనీని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేస్తోంది. ఈ వార్తలు బయటకు రావడంతో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు దాదాపు 3శాతం పెరిగి రూ.1082.40కి చేరుకున్నాయి. హల్వాద్ టాన్స్‌మిషన్ లిమిటెడ్ ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి). దీనిని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ రూపొందించింది. ఫేజ్ 3 పార్ట్ ఎ ప్యాకేజీ కింద ఖవ్రా రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ నుంచి 7 జిడబ్ల్యూ పునరు త్పాదక శక్తిని రవాణా చేయడం దీని లక్ష్యం. టారిఫ్ బేస్డ్ కాంపిటేటివ్ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అదానీ గ్రూప్ కంపెనీ ఈ ప్రాజెక్టును గెలుచుకుంది. రాబోయే 24 నెలల్లో కంపెనీ ఈ ప్రాజెక్టును ప్రారంభించనుందని అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ సుమారు 301 కిలోమీటర్ల మేర ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు ను నిర్మించడానికి, స్వంతం చేసుకోవడానికి, నిర్వహించ డానికి 3000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుంది.


గమనిక పన్ను చెల్లింపుదారులకు

మీరు ఈ తేదీ మరిచి పోవద్దు!

2023-24 A.Y.కు ITR ఫైల్ చేయడానికి చివరి తేదీ




త్వరపడండి!

ఆలస్యం చేయవద్దు. ఈ రోజే దాన్ని పూర్తిచేయండి!

సవరించబడిన రిటర్న్‌లు

2023-24 AYకు ఆదాయపు పన్ను చట్టం 1961 యొక్క 139(5) సెక్షన్ క్రింద సవరించబడిన IT రిటర్న్‌లు, లేట్ ఫీజు లేకుండా 31వ డిసెంబర్ 2023 నాటికి ఇ-ఫైల్ చేయవచ్చును. గడువు తేదీన లేదా ముందు ఫైల్ చేసిన ITR ఒరిజినల్‌లో తప్పుడు స్టేట్‌మెంట్ లేదా ఏవైనా ఒమిషన్ ఉన్నట్లుయితే

చాలా ఆలస్యమైన రిటర్న్‌లు

A.Y. 2023-24 కొరకు ఆదాయపు పన్ను చట్టం 1961 యొక్క 139(4) సెక్షన్ క్రింద చాలా ఆలస్యమైన ఆదాయపు పన్ను రిటర్న్‌లు లేట్ ఫీజులతో సహా 31వ డిసెంబర్ 2023 నాటికి ఇ-ఫైల్డ్ చేయవచ్చును.

మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను అత్యంత సులువుగా మరియు భద్రంగా ఫైల్ చేయడానికి www.incometax.gov.in వద్ద ఇ-ఫైలింగ్ పోర్టల్‌కు లాగ్‌ఆన్ అవ్వండి

cbc 15401/13/0021/2324

ఇ-బ్రోచర్స్ కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

మరింత ఎక్కువ సమాచారానికి దయచేసి www.incometax.gov.in దర్శించండి

మరింత ఎక్కువ సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

@incometaxindiaofficial | @incometaxindia.official | @IncomeTaxIndia | @Income Tax India | @IncomeTaxIndia.Official


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.